Pubilshed from Vijayawada
PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విజయవాడ Vijayawada | సంపుటి : 14 Vol.No : 14 | సంచిక : 157 Issue No.157 | గురువారం Thursday | అక్టోబరు 30, 2025 30 October 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## ప్రభుత్వం అన్ని విధాలా
# అండగా ఉంటుంది

**మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటన**

- కోనసీమ జిల్లా ఓడలరేవులో బాధితులను పరామర్శించిన ముఖ్యమంత్రి
- ప్రభుత్వ సాయం అందిందని సీఎంకు వివరించిన నిర్వాసితులు
- నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి రైతులకు ధైర్యం
- పంట నష్టంపై త్వరగా అంచనా వేసి ఆదుకుంటామని హామీ
- బాపట్ల, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే
- తుపాను బాధితులకు సీఎం చంద్రబాబు పరామర్శ

2 పేజీలో..

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి : మొంథా తుపాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. క్షేత్రస్థాయిలో బాధితులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే నిర్వహించి నష్టాన్ని అంచనా వేశారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడొద్దని ఆయన భరోసా ఇచ్చారు.పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ముందుగా అల్లవరం మండలం ఓడలరేవులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు.అక్కడ ఆశ్రయం పొందుతున్న తుపాను బాధితులతో నేరుగా మాట్లాడి వారి యోగక్షేమాలను విచారించారు.



# ఈ అధికారి మా కొద్దు !



**డ్వామా సిబ్బంది ఆవేదన**

## డ్వామా పిడి సివి.శ్రీనివాస ప్రసాద్‌పై తీవ్ర ఆరోపణలు

ప్రజాభూమి ప్రత్యేకప్రతినిధి - తిరుపతి :

తిరుపతి జిల్లాలోని డ్వామా ప్రాజెక్టు కార్యాలయంలో సిబ్బంది తీవ్ర ఆవేదనలో మునిగిపోయారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ సివి. శ్రీనివాస ప్రసాద్ ప్రవర్తనపై సిబ్బంది తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ ఈ అధికారి మాకొద్దు మహా ప్రభో! అంటూ సిబ్బంది వాపోతున్నారు. సిబ్బంది చెబుతున్న వివరాల ప్రకారం.., గతంలో ఇంత అహంకార స్వభావం, సిబ్బంది అంటే లెక్కలేని తనం, సిబ్బందిని చీడపురుగుల చేసే అధికారిని ఎప్పుడూ చూడలేదని, ఆయన వ్యవహారశైలి, అధికార ధోరణి వల్ల ఉద్యోగులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు.

కొందరు సిబ్బంది మానసిక ఒత్తిడిని తట్టుకోలేక దురదృష్టకరంగా ప్రాణాలు కూడా కోల్పోవడం జరిగిందని వారు ఆరోపిస్తున్నారు.ప్రాజెక్ట్ డైరెక్టర్ తన పదవిని దుర్వినియోగం చేస్తూ, కార్యాలయ సిబ్బందిని వ్యక్తిగత పనుల కోసం వినియోగిస్తున్నారని తెలిపారు. డ్యూటీకి హాజరుకాని కొంతమంది సిబ్బందికి పూర్తి వేతనాలు మంజూరు చేయడమే కాక, అదనంగా డీఏలు మంజూరుచేయడం జరుగుతోందని, ఆ వ్యక్తులను ఇంటిపని కొరకు, ఇంటి ఆవరణంలో మొక్కలకు నీళ్లు పట్టేందుకు, ఆయన లావాదేవీలను చూసుకునేందుకు, ఇలా అనేక రకాల పనులకు చాలామంది సిబ్బందిని వాడుకుంటూ తానుకిష్టమైన వారిని మాత్రమే ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



2 లో

హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సుభేందు సామంత
## బాధ్యతలు స్వీకరణ

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి : అక్టోబరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సుభేందు సామంత బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు బుధవారం నేలపాడులోని రాష్ట్ర హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ జస్టిస్ సుబేందుతో న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేయించారు.



2 పేజీలో..

## రాఫేల్ యుద్ధ విమానంలో ప్రయాణించిన రాష్ట్రపతి

ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం రాఫేల్ యుద్ధవిమానంలో ప్రయాణించారు. హర్యానాలోని అంబాలా వైమానిక స్థావరం నుండి ఆమె రాఫెల్‌లో విహరించారు. వాయుసేన చీఫ్ మార్షల్ ఎ.పి.సింగ్ ప్రత్యక్షంగా వీక్షించారు.



2 పేజీలో..

## అమరావతిపై అసత్య
# ప్రచారం వద్దు..

- రైతులకు రిటర్నబుల్ ప్లాట్ ల కేటాయింపు,రిజిస్ట్రేషన్ల ప్రక్రియ దాదాపు తుది దశకు చేరుకొంది
- రిటర్నబుల్ ప్లాట్ లలో ఇంకా 2501 మందికి 8441 ప్లాట్ లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంది
- ప్రతి రోజూ 60 నుంచి 90 ప్లాట్‌ల రిజిస్ట్రేషన్ జరుగుతుంది
- రాబోయే నాలుగు నెలల్లో ప్లాట్‌ల కేటాయింపు,రిజిస్ట్రేషన్ లు మొత్తం పూర్తి చేస్తాం
- మంత్రి నారాయణ.

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

రాజధాని రైతులకు ప్లాట్ ల కేటాయింపు, రిజిస్ట్రేషన్ల పై కొంతమంది సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ అన్నారు... రైతులను,ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ గందరగోళానికి గురిచేస్తున్నారని ఆరోపించారు...రాబోయే నాలుగు నెలల్లో రైతులకు కేటాయించాల్సిన ప్లాట్ లతో పాటు రిజిస్ట్రేషన్లను కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేసారు మంత్రి. సచివాలయంలో మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు...అమరావతి విషయంలో పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నామని అన్నారు.

2 పేజీలో..






ముఖ్యమంత్రి తీరు
## అద్భుతం

- ఆయన ముందస్తు చర్యల వల్లే ముప్పు నివారించగలిగాం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు
- తుపాను సహాయక చర్యలపై ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జి మంత్రి సత్య కుమార్ యాదవ్

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుపానును ఎదుర్కోవడానికి యంత్రాం గాన్ని అద్భుతంగా సమాయత్తం చేశారని ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి - రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.

గ్రామాల్లో సూపర్ క్లోరినేషన్, సూపర్ శానిటేషన్
# కార్యక్రమం చేపట్టాలి

- పకడ్బందీగా పారిశుద్ధ్య పనుల కోసం మొబైల్ బృందాలు
- రోడ్ల పునరుద్ధరణకు తక్షణ చర్యలు
- తాగు నీరు సరఫరాకు ఇబ్బంది ఏర్పడిన చోట్ల ప్రత్యామ్నాయ చర్యలు
- మొంథా తుపాను అనంతర కార్యచరణపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూఎస్. ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

'మొంథా తుపానును సమర్థంగా ఎదుర్కొన్నాం. ఇప్పుడు తుపాను అనంతర చర్యలు అత్యంత కీలకమైనవి. ఈ సమయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖలు యుద్ధ ప్రాతిపదికన పని చేయాలి. పటిష్టమైన ప్రణాళికతో, సమన్వయంతో పనిచేయాలి.

తుపాను, భారీ వర్షాలు తగ్గాక గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య, తాగునీటి సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. ఎక్కడా ఇబ్బందులు లేకుండా దీనిని సమర్థవంతంగా పరిష్కరించాల్సిన బాధ్యత మనపై ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు సూచించారు. తుపాను ప్రభావం తీవ్రంగా ఉన్న గ్రామాల్లో సూపర్ క్లోరినేషన్, సూపర్ శానిటేషన్ కార్యక్రమా లను మొదలుపెట్టాలన్నారు.

2 పేజీలో..



51 మంది నక్సలైట్లు
# లొంగుబాటు

- బీజాపూర్‌లో లొంగిపోయిన నక్సలైట్లపై మొత్తం రూ. 66 లక్షల రివార్డు ప్రకటించారు.
- లొంగిపోయిన వారిలో 9 మంది మహిళలు, 42 మంది పురుష నక్సలైట్లు ఉన్నారు.

ప్రజాభూమి ప్రతినిధి, బీజాపూర్ : మంగళవారం కాంకేర్‌లో 21 మంది నక్సలైట్లకు రెడ్ కార్పెట్ స్వాగతం పలికిన తర్వాత, బీజాపూర్‌లో పెద్ద నక్సలైట్ లొంగుబాటు జరిగింది. హింసా మార్గాన్ని వదిలి బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ ముందు 51 మంది నక్సలైట్లు లొంగిపోయారు.

2 పేజీలో..

తెలంగాణ కేబినెట్‌లోకి
# అజారుద్దీన్..

ప్రజాభూమి ప్రతినిధి,హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణ చేపట్టనుంది. మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ నాయకత్వం ఆమోదించిందని, శుక్రవారం ఉదయం 11.00గంటలకు మంత్రివర్గ విస్తరణ జరగవచ్చని విశ్వసనీయ వర్గాలు బుధవారం పేర్కొన్నాయి.



- మిగతా 2లో..

## సంపాదకీయం

### ఓటర్ల జాబితా సవరణలు అవసరమే !




ఓటరు నమోదు ప్రక్రియలో లోపా లను సరిచేయడంలో కేంద్ర ఎన్ని కల సంఘం ఇప్పటికీ పక్కా ప్రణా ళిక లు చేపట్టడం లేదు. ఆధార్ తరహాలో పర్మినెంట్ నంబర్ వచ్చేలా, మార్పులు చేర్పులు చేసు కునేలా వ్యవస్థను పటిష్టం చేయ డం లేదు. సాంకేతికంగా ఇంతగా అభివృద్ది చెందిన దశలో ఇసి సాంకేతికతను అందిపుచ్చుకోవడం లేదు. బీహార్‌లో చేపట్టిన ఓటర్ల సవరణ సర్ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. అయితే అందు లో విపక్ష కాంగ్రెస్ పార్టీ కుట్రకోణం కూడా ఉంది. ఓట్లను తొలగిస్తే ప్ర జలు తిరుగుబాటు చేయాలి. తమ ఓట్లు గల్లంతు అయ్యాయని చెప్పా లి. కానీ ఎక్కడా ఇలాంటి ఆరోపణ లు రాలేదు. ఒకవేళ ఒకటిరెండు చోట్ల వచ్చినా, స్థానిక అధికారులను కలిసి వారు తమ ఓటును పునరుద్దరించుకున్నారు. పెద్ద మొత్తంలో ఓట్లు గల్లంతు అయి నట్లుగా ..ఓట్ చోరీ గురించి ఆరోప ణలు చేసి, అభాసుపాలయిన రాహుల్ గాంధీ ఎక్కడా ఓట్ల గల్లంతుపై ఒక్కటంటే ఒక్క అఫిడవిట్ దాఖలు చేయలేకపో యారు. సుప్రీం కూడా ఇదే సూచించింది. ఓట్లు గల్లంతయిన వివరాలను సమర్పించాలని కోరితే రాహుల్ ఇప్పటికీ ముందుకు రాలేకపోయారు. అంటే ఇందులో ప్రచారయావ తప్ప నిజాలు లేవని తెలుస్తోంది. ఈ క్రమంలో దేశం లోని మరికొన్ని రాష్ట్రాల్లో సర్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టనున్నట్లు భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. దేశంలో చనిపోయిన వారి ఓట్లతో పాటు అక్రమంగా చొరబాటు ద్వారా వచ్చిన వారి ఓట్లను గుర్తించి తొలగిచాల్సిందే. ఇందులో ఎలాంటి రాజీపడాల్సిన అవసరం లేదు. మన ఓటర్ల జాబితాలో దేశ విద్రోహశక్తులు చేరి, మన ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసే చర్యలు వ్యతిరేకించాల్సిందే. రోహింగ్యాలు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చి తిష్టవేసిన వారి ఓట్లను నిర్దాక్షిణ్యంగా తొలగించాల్సిందే. ఎన్నికల ప్రక్రియకు రెండు నెలల ముందు బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌పై విమర్శలు వెల్లువెత్తడంతో అత్యున్నత న్యాయస్థానంలో పలు కేసులు దాఖలయ్యాయి. విచారణ చేపట్టారు. ఓట్ల తొలగింపు ఆధారాలు చూపుతూ అఫిడవిట్ దాఖలు చేయాలని విపక్షనేత రాహుల్‌కు సుప్రీం సూచించింది. అయితే దీనిపై ఆయన ఒక్క అఫిడవిట్ కూడా దాఖలు చేయలేదు. ప్రస్తుత దశలో వివిధ రాష్ట్రాల్లో 51 కోట్ల మందిపైగా ఓటర్ల వివరాలు నిగ్గుతేల్చే ఎస్ఐఆర్‌ను చేపట్టడం ప్రజాస్వామ్యం పట్ల నిబద్దతను చాటుకోవడంగానే చూడాలి. ఈ వ్యవహారంలో రాజకీయ పార్టీలు తప్పదోవ పట్టించే ప్రకటనలు మానాలి. స్థానిక సంస్థలకు, రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఎస్ఐఆర్ చేపట్టవద్దని కేరళ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించడం రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదే. ఇది ఓ రకంగా ఓఎన్నికల సంఘం విధుల్లో తలదూర్చడమే అవుతుంది. ఎవరు ఓటరో కాదో తేల్చుకునే బాధ్యత ఎన్నికల సంఘానిదే. ప్రసాజ్వామ్య వ్యవస్థలో ఓటర్ల జాబితాను ఎప్పటికప్పడు సరిచేయడం అత్యవసరం. ప్రజలు తమ ఉపాధి, విద్య, ఉద్యోగం తదితర అవసరాల కోసం అనేక ప్రాంతాలకు వెళు తుంటారు. కొంతమంది చనిపోవడం, 18 ఏళ్లు నిండినవారు కొత్తగా నమోదు కావడం కూడా జరుగుతుంది. ఈ క్రమంలో ఓటర్ల జాబితా ఆధునీకరణ పక్రియ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంగా, రాజకీయ పక్షపాత రహితంగా, అనుమానాలకు తావివ్వని విధంగా చేపట్టాల్సిందే. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతమైన ఎన్నికలు భారత రాజ్యాంగ మౌలిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిది. వాటిని నిర్వహించే ఎన్నికల కమిషన్ ఈ వ్యవస్థను బలోపేతం చేస్తూ పోవాల్సిందే. అయితే శేషన్ లాంటి వారు ఎన్నికల కమిషనర్‌గా ఉన్న సమయంలో పారదర్శక ఎన్నికలకు అవకాశం ఏర్పడింది. ఆ తరవాత ఎన్నికల కమిషనర్లుగా వచ్చిన వారెవ్వరూ శేషన్ అడుగుజాడల్లో నడవలేదు. ప్రధాని, ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ ఎన్నికల కమిషనర్ల నియామకాలను చేపట్టే విధానాన్ని మోడీ ప్రభుత్వం మార్పు చేసింది. సిజెఐని తొలగించి, ఆ స్థానంలో సీనియర్ కేబినెట్ మంత్రిని సభ్యుడిగా చేర్చింది. ఈ విధానం సరికాదని, ఎన్నికల కమిషనర్ల నియామకంలో అధికార పార్టీకి అనుచితమైన అధికారం ఉండకూడదని ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును పక్కనపెడుతూ పార్లమెంటులో చట్టం చేసింది. బీహార్ ఎస్ఐఆర్ పక్రియపై సుప్రీంకోర్టు తుది తీర్పు ఇవ్వనే లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో తాజాగా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ చేపట్టడం వల్ల కొందరికి అనుమానాలు రావచ్చు. కానీ ఓటర్ల జాబితాలను నవీకరించుకోవాలన్న సంకల్పాన్ని నిలదీయలేం. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ఏవైనా అభ్యంతరాలను పక్కన పెడితే నిలదీయాలి. అర్హులైన వారి ఓట్లు గల్లంతయితే అడగాలి. అంతేగానీ ప్రక్రియను చేపట్టడాన్ని నిలదీయడం లేదా బహిష్కరించడం ఫెడరలిజానికి గొడ్డలిపెట్టు. ప్రజాస్వామ్యానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. సర్ ప్రక్రియ సక్రమంగా సాగడానికి, పారదర్శకంగా జరగడానికి ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు తోడ్పాటును అందించాలి.

## ఈ అధికారి మాకొద్దు!

అంతేకాకుండా ప్రాజెక్ట్ డైరెక్టర్ తనపైన వచ్చిన ఫిర్యాదులకు ఆయన గొప్ప వ్యక్తి అని, దేవుడని, ఇలాంటి అధికారి జిల్లాలో లేడని వారి ద్వారా జేఏసీ సంఘంలో కొంతమంది వ్యక్తులను వాడుకొని ఉన్నత అధికారులకు అర్జీల రూపంలో గొప్ప వ్యక్తిపై ఆరోపణలు వెలుగోడుతున్నాయి అన్నట్లు ఆయనే అర్జీలు ఇప్పించడం లాంటి వ్యవహారాలకు పాల్పడుతున్నారని, ఆయనపై ఉన్నతాధికారులకు ఆయన గొప్ప వ్యక్తిగా, మంచి అధికారి అని అర్జీలు ఇవ్వకపోతే ఆ సిబ్బందిని వేదించటం మానసిక ఒత్తిడికి గురి చేయటం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఏవో అంత తానై వ్యవహరిస్తూ సిబ్బందిని బండ బూతులు తిడుతున్నారని, ఆయనకు పిడి, ఒక రాజకీయ శక్తి అండ ఉందని ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ సిబ్బందిని వేధిస్తున్నారని ఆరోపించారు. మరొక అంశం మరింత సంచలనంగా మారింది, ఒక ఉద్యోగి కలెక్టరేట్ లో విధులు నిర్వహిస్తు ఆయన భార్య డ్వామా ప్రాజెక్టు కార్యాలయంలో పనిచేస్తున్నారని, ఆమె కార్యాలయానికి వచ్చి సెల్ ఫోన్ చూసుకుంటూ కాలక్షేపణం చేస్తున్నారని ఆమె పనిచేయటం సిబ్బందికి వింతగా ఉంటుందని, వారికి ప్రాజెక్ట్ డైరెక్టర్ పరోక్షంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజకీయ పరిచయాలను, ఉన్నతాధికారులతో సన్నిహిత సంబంధాలను వాడుకుని, తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఆయనపై ఎవరు ఫిర్యాదు చేసినా, ఆ ఉద్యోగి భవిష్యత్తును నాశనం చేయడానికి కూడా వెనుకాడరని వాపోతున్నారు. జిల్లా జేఏసీ నాయకులు, రాజకీయ, తదితర వర్గాలను మేనేజ్ చేయడంలో నైపుణ్యం కలిగిన వ్యక్తి ప్రాజెక్ట్ డైరెక్టర్ అని తెలిపారు. సాధారణ ఉద్యోగులు అణచివేతకు గురవుతున్నారని, వారికి న్యాయం జరిగే పరిస్థితి లేకపోయిందని బాధపడుతున్నారు. మేము నిత్యం భయభ్రాంతులకు గురవుతున్నాం. మా ఉద్యోగ భవిష్యత్తు చీకటిలో మునిగిపోయింది. ఇలాంటి అధికారి మాకు వద్దు! అంటూ సరైన అధికారి ద్వారా విచారణ చేపట్టినట్లయితే నిజానిజాలు బయటపడతాయని డ్వామా సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అమరావతిపై అసత్య ప్రచారం వద్దు..

మొదటి పేజీ తరువాయి



అమరావతిలో ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ,2014-19 మధ్య కాలంలో,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్లాట్ ల కేటాయింపు,రిజిస్ట్రేషన్ల ప్రక్రియ గురించి లెక్కలతో సహా మీడియా ముందు వివరించారు మంత్రి నారాయణ.
అమరావతి కోసం భూసమీకరణ కింద మొత్తం 30,635 మంది రైతుల నుంచి 34,911.23 ఎకరాలను సీఆర్డీఏ ద్వారా తీసుకోవాలని నిర్ణయించామన్నారు..వీటిలో ఇప్పటివరకూ 29,644 మంది రైతులకు సంబంధించిన 34,192.19 ఎకరాలకు ప్లాట్ ల కేటాయింపు పూర్తయిందన్నారు...గత టీడీపీ ప్రభుత్వంలోనే 26,197 మంది రైతులకు సంబంధించిన 31,003.38 ఎకరాలకు ప్లాట్ల కేటాయింపు పూర్తి కాగా...కూటమి ప్రభుత్వం వచ్చిన ఇప్పటివరకూ 2727 మంది రైతులకు సంబంధించిన 3188.81 ఎకరాలకు ప్లాట్ల కేటాయింపు పూర్తయిందన్నారు...ఇంకా 991 మంది రైతులకు సంబంధించిన 719.04 ఎకరాలకు ప్లాట్ల కేటాయింపు చేయాల్సి ఉందన్నారు..వీటిలో ఉండవల్లిలో లేఅవుట్ ఫైనల్ కాకపోవడం,లంక భూములు,కోర్టు కేసులు,పీఓటీ కేసులు,12 సెంట్ల లోపు ఉన్న భూములు ఉన్నాయన్నారు.
ఇక రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ కూడా వేగంగా జరుగుతుందని మంత్రి తెలిపారు...మొత్తం 29,233 మంది రైతులకు 69,421 ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా....ఇప్పటివరకూ 26,732 మంది రైతులకు 60,980 ప్లాట్ లు రిజిస్ట్రేషన్ పూర్తయిందని మంత్రి నారాయణ తెలిపారు..ఇంకా 2501 మంది రైతులకు 8441 ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందన్నారు...వీటిలో కోర్టు కేసులున్నవి 70 మంది రైతులకు చెందిన 312 ప్లాట్లు,ల్యాండ్ ఎక్విజిషన్ పెండింగ్ ప్రాంతంలో 254 మంది రైతులకు చెందిన 1170 ప్లాట్లు,వివాదాల్లో 450 మందికి చెందిన 1889 ప్లాట్లు,పీఓటీ కుసుల్లో 78 మంది రైతులకు చెందిన 208 మంది ప్లాట్లు,దేవదాయ శాఖ వివాదంలో 32 మంది రైతులకు చెందిన 69 ప్లాట్లు,లంక అసైన్డ్ భూములు 170 మంది రైతులకు చెందిన 337 ప్లాట్లు,ఎన్ ఆర్ ఐలు 210 మందికి చెందిన 444 ప్లాట్లు ఉన్నాయి...ఆయా పెండింగ్ ప్లాట్ల కు సంబంధించిన రిజిస్ట్రేషన్ ల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసేలా ముందుకెళ్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు...ప్రస్తుతం రోజుకు 60 నుంచి 90 ప్లాట్ల వరకూ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయన్నారు.అలాగే రైతులకు చెల్లించే కౌలు నగదుపైనా మంత్రి స్పష్టత ఇచ్చారు...ఈ ఆర్ధిక సంవత్సరానికి సంబంధించి 231.03 కోట్ల నగదు చెల్లించగా మరో 484 మంది రైతులకు 3.15 కోట్లు వివిధ సాంకేతిక కారణాలతో పెండింగ్ లో ఉన్నట్లు మంత్రి నారాయణ తెలిపారు..అలాగే గత రెండు ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి 319 మంది రైతులకు 1.03 కోట్లు పెండింగ్ లో ఉన్నట్లు చెప్పారు...కోర్టు కేసులతో పాటు చనిపోయిన వారికి సంబంధించిన వివాదాలతో పెండింగ్ ఉన్నట్లు మంత్రి నారాయణ స్పష్టం చేసారు.

## గ్రామాల్లో సూపర్ క్లోరినేషన్, సూపర్ శానిటేషన్ కార్యక్రమం చేపట్టాలి



తుపాను ప్రభావం వల్ల పాడైన రోడ్లను ప్రాధాన్య ప్రకారం బాగు చేయాలన్నారు. మొంథా తుపాను అనంతరం తీసుకోవాల్సిన చర్యలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తీసుకోవాల్సిన చర్యలను తక్షణమే మొదలుపెట్టాలని సూచించారు. 1583 గ్రామాలు తీవ్రంగా ప్రభావితమైనట్లు అధికారులు ఉప ముఖ్యమంత్రివర్యులకు తెలియచేశారు. శానిటేషన్ సిబ్బందిని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకున్నామని చెప్పారు. 38 చోట్ల రోడ్లు తీవ్రంగా దెబ్బ తిన్నాయనీ, మరో 125 చోట్ల రహదారులకు గుంతలు ఏర్పడ్డాయని వివరించారు. రక్షిత తాగు నీటి పథకాల ట్యాంకులు దగ్గర క్లోరినేషన్ ప్రక్రియ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "తాగు నీటిని అందించే పథకాలకు, నీటి సరఫరాకు ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రత్యామ్నాయం చూడాలి. ఈ చర్యలు తక్షణమే తీసుకోవాలి. గ్రామాల్లో మొబైల్ శానిటేషన్ బృందాలను సిద్ధంగా ఉంచాలి. 21,055 మంది పారిశుద్ధ్య సిబ్బందిని బృందాలుగా ఏర్పాటు చేసి పారిశుద్ధ్య మెరుగుదలకు వెంటనే చర్యలు చేపట్టండి. వాన నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో నీటిని బయటకు పంపించే చర్యలు తీసుకోవాలి. నీరు ఎక్కడ కలుషితం కాకుండా, వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ తరుణంలో దోమల వల్ల వచ్చే వ్యాధులు పెరుగుతాయి. వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకొని గ్రామాల్లో వ్యాధులు రాకుండా అరికట్టాల్సిన బాధ్యత తీసుకోండి. మూడు, నాలుగు రోజుల పాటు పారిశుద్ధ్య నిర్వహణపై పూర్తిగా దీనిపై దృష్టి సారించండి. మళ్ళీ సాధారణ పరిస్థితి వచ్చే వరకు గ్రామాల్లో నిరంతరం పారిశుద్ధ్య మెరుగుదలకు చర్యలు తీసుకోవాలి. దీనిలో ఎక్కడ లోటుపాట్లకు తావు ఉండకూడదు. దెబ్బ తిన్న రహదారుల పునరుద్ధరణకు యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలుపెట్టాలి" అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**శాఖల వారీగా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి :** తుపాను అనంతరం తన శాఖల వారీగా జరిగిన నష్టం, తీసుకోవాల్సిన చర్యలను ఉన్నతాధికారులు పవన్ కళ్యాణ్ కి వివరించగా దీనిపై తగిన సూచనలను ఉప ముఖ్యమంత్రి చేశారు.




## ముఖ్యమంత్రి తీరు అద్భుతం

బుధవారం కలెక్టరేట్లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో తుపాను సహాయక చర్యలను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తో కలసి ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి యంత్రాంగానికి దిశా నిర్దేశం చేసి, అన్ని విధాలుగా సంసిద్ధుల్ని చేశారని చెప్పారు. ఆ సన్నద్ధత కారణంగానే తుపానును సమర్థవంతంగా ఎదుర్కొని, ఆస్తి ప్రాణ నష్టాలను నివారించ గలిగామని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని, లోతట్టు ప్రాంతాలు, తుపాను ముప్పు ఉన్న ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారని చెప్పారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుచేసి ఏ సమస్య వచ్చినా సత్వరం పరిష్కరించగలిగేలా చూశారని చెప్పారు. బుడమేరు, ప్రకాశం బ్యారేజీలలో ఇన్ ఫ్లో తక్కువగానే ఉందని చెప్పారు. వ్యాధులు ప్రబలకుండా అన్ని చర్యలు చేపట్టామన్నారు. పాము కాటు మందు సహా, అన్ని రకాల ఔషధాలను అందుబాటులో ఉంచామన్నారు. ఈ సమావేశంలో వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్.ఎం, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 51 మంది నక్సలైట్లు లొంగుబాటు







మొదటి పేజీ తరువాయి

లొంగిపోయిన వారిలో 9 మంది మహిళలు, 42 మంది పురుష నక్సలైట్లు ఉన్నారు. బీజాపూర్‌లో లొంగిపోయిన నక్సలైట్లపై మొత్తం రూ. 66 లక్షల రివార్డు ప్రకటించారు. నక్సలైట్లందరూ కంపెనీ నంబర్ 1, 2 మరియు 5 సభ్యులని చెబుతున్నారు. దీనితో పాటు, ఏరియా కమిటీ పార్టీ, ప్లాటూన్ మరియు ఆర్ పి సి జనతా సర్కార్‌తో సంబంధం ఉన్న అధికారులు కూడా ఉన్నారు. ఈరోజు కాంకేర్‌లో, 21 మంది మావోయిస్టులను ఐజీ బస్తర్ పి సుందర్‌రాజ్ మరియు కాంకేర్ ఎస్పీ ఐ కళ్యాణ్ ఎల్లిసెల ఇతర పోలీసు అధికారులు రెడ్ కార్పెట్‌పై స్వాగతించారు. మరియు దీని తర్వాత, మరొక ఓదార్పు వార్త వెలుగులోకి వచ్చింది, 2025లో ఇప్పటి వరకు 461 మంది మావోయిస్టులు లొంగిపోయారని, 138 మంది నక్సలైట్లను ఎన్‌కౌంటర్ చేశారని, 485 మంది మావోయిస్టులను కూడా అరెస్టు చేశారని, బస్తర్ డివిజన్ పోలీసులు మార్చి 2026 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీర్మానం వైపు నిరంతరం కదులుతున్నట్లు కనిపిస్తోంది.



## ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది..

ప్రభుత్వం ప్రకటించిన రూ.3 వేల తక్షణ ఆర్థిక సాయంతో పాటు, 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు తమకు అందాయని బాధితులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వారికి ధైర్యం చెప్పారు. ఈ పర్యటన సందర్భంగా చంద్రబాబు తన కాన్వాయ్ వాహనం నుంచి దిగి ఓ ఇన్నోవా కారులో బాధితులకు వద్దకు వెళ్లారు. నిరాశ్రయులుగా మారిన వారి వద్దకు వెళ్లేందుకు ఆయన ప్రోటోకాల్ ను కూడా పక్కనపెట్టారు.
ఈ పర్యటన అనంతరం... అరగట్లపాలెం, బెండమూరులంక గ్రామాలకు వెళ్లి నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. పొలాల్లోకి దిగి దెబ్బతిన్న వరి పంటను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. తుపాను కారణంగా జరిగిన నష్టం వివరాలను రైతులు ఆయనకు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, వీలైనంత త్వరగా పంట నష్టం అంచనాలను పూర్తి చేసి, బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయి పర్యటన అనంతరం సీఎం చంద్రబాబు హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే చేపట్టారు. కోనసీమతో పాటు బాపట్ల, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో తుపాను వల్ల జరిగిన పంట నష్టం తీవ్రతను గగనతలం నుంచి పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.

## హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సుభేందు సామంత బాధ్యతలు స్వీకరణ

కలకత్తా హైకోర్టు నుండి జస్టిస్ సుభేందు ఎపి హైకోర్టుకు న్యాయమూర్తిగా బదిలీపై వచ్చారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు,అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్,అడిషనల్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనంజయ, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం,ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్.ద్వారకానాథ్ రెడ్డి అదనపు అడ్వకేట్ జనరల్ ఇ.సాంబశివ ప్రతాప్, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పొన్నారావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారధి,పలువురు ఇతర రిజిస్ట్రార్లు,సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్,బార్ కౌన్సిల్ సభ్యులు మరియు హైకోర్టు ఉద్యోగులు,ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాఫేల్ యుద్ధ విమానంలో ప్రయాణించిన రాష్ట్రపతి

ఏప్రిల్ 22 పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో రాఫెల్ జెట్‌లను వినియోగించారు. ఫ్రాన్స్ ఏరోస్పేస్ మేజర్ దసాల్ట్ ఏవియేషన్ తయారు చేసిన రాఫెల్ యుద్ధ విమానాలను 2020 సెప్టెంబర్‌లో అంబాలాలోని వైమానిక దళ స్టేషన్‌లో అధికారికంగా భారతవైమానికదళంలోకి ప్రవేశపెట్టారు. మాజీ రాష్ట్రపతులు ఎపిజె.అబ్దుల్ కలాం మరియు ప్రతిభా పాటిల్‌లు సుఖోయ్ -30 యుద్ధ విమానంలో ప్రయాణించారు. 2023 ఏప్రిల్ 8న భారత సాయుధ దళాల కమాండర్ ముర్ము అస్సాంలోని తేజ్‌పూర్ వైమానిక దళ స్టేషన్‌లో సుఖోయ్ -30 ఎంకెఐ యుద్ధ విమానంలో ప్రయాణించారు. సుఖోయ్-30 యుద్ధ విమానంలో ప్రయాణించిన మూడవ రాష్ట్రపతి మరియు రెండవ మహిళగా ముర్ము నిలిచారు. "భారత రాష్ట్రపతి ముర్ము బుధవారం హర్యానాలోని అంబాలాను సందర్శిస్తారు. అక్కడ ఆమె రాఫెల్‌లో ప్రయాణించనున్నారు" అని రాష్ట్రపతి భవన్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్న సంగతి తెలిసిందే.

## తెలంగాణ కేబినెట్‌లోకి అజారుద్దీన్..

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్ తెలంగాణ మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. అజారుద్దీన్‌కు మంత్రి పదవిని కేటాయించే ముందు ఆయనను శాసనమండలి సభ్యుడిగా (ఎమ్మెల్సీ) నామినేట్ చేయాలని కాంగ్రెస్ నాయకత్వం యోచిస్తున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మైనారిటీ ఓట్లను ఏకీకృతం చేయడం ఈ నిర్ణయం లక్ష్యమని పేర్కొన్నాయి. ఈ నియోజకవర్గంలో మైనారిటీ ఓటర్లు అధికంగా ఉన్నారు.

## యజ్ఞం లా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

### వైద్యకళాశాల ప్రైవేటీకరణను ఆపి తీరుతాం
### తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ సుంకర పుష్పావతి

ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డు గుంత బజారులో కౌన్సిలర్ సుంకర పద్మా వతి, రవి కుమార్ ఆధ్వర్యంలో ఒక యజ్ఞం లా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని బుధవా రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిప ల్ వైకాపా ఇన్చార్జ్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్లపల్లె కిషోర్, మాజీ చైర్మన్ చిన్నప్ప లు హాజరై వైద్య కళాశాలలో ప్రైవేటీక రణ చేస్తే జరగబోయే నష్టాల గురించి ప్రజలకు వివరించి చెప్పి వారిని సంతకాలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలు కోటి సంతకాల సేకరణలో పాల్గొని స్వచ్ఛందంగా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి



మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయాలని చూస్తుందన్నారు. దీంతో పేద విద్యార్థులు చాలా ఇబ్బందులు పడతారన్నారు. రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలో మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి నిర్మించడం జరిగింద న్నారు. అందులో ఐదు పూర్తయ్యాయని వాటిని మనుగడలోకి తేకుండా ప్రైవేటీకరణ చేయడం చాలా బాధాకరమన్నారు. వచ్చిన 50 మెడికల్ షీట్లను దేనికి పంపించిన ఘనత కూటమి ప్రభుత్వము దే అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎలాంటి ప్రాణనష్టం జరక్కుండా ఉండేందుకే
## విద్యుత్ సరఫరా నిలిపివేశాం..

### మరమ్మతులు పూర్తిచేసి విద్యుత్ పునరుద్ధరిస్తాం.. మంత్రులు గొట్టిపాటి రవి, కొల్లు రవీంద్ర..

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
మొంథా తుపాను వల్ల ఒక్క ప్రాణ నష్టం కూడా జరక్కుండా ఉండాలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టిం దని రాష్ట్ర మంత్రులు గొట్టిపా టి రవి, కొల్లు రవీంద్ర పేర్కొ న్నారు.బుధవారం ఉదయం విద్యుత్ శాఖ మంత్రి గొట్టి పాటి రవి, రాష్ట్ర గనులు భూగ ర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి మచిలీపట్నం నగ రం లో పర్యటించారు. జడ్పీ సెంటర్ సమీపంలోని చిలకల పూడి సర్కిల్ కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన తుపాను ప్రభావంతో చెట్లు విరిగి



కూలిన విద్యుత్ ట్రాన్స్ ఫారంను పరిశీలిం చారు. యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులను చేపట్టాలని వారు సంబంధిత అధికారు లను ఆదేశించారు.అంతకముందు విద్యుత్ శాఖ మంత్రి నగరంలోని రహదారులు భవనాల అతిథి గృహంలో మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి మీడియాతో మాట్లాడారు.మంత్రి గొట్టిపాటి రవి మాట్లాడుతూ మొంథా తుపాను ప్రభావం వల్ల జిల్లాలో విద్యుత్ కు అంతరాయం కలిగిందని, నగరంలో ఊహించిన దానికంటే పెద్ద మొత్తంలో గాలులు వీయడం వల్ల, ఆ సమయంలో ఎలాంటి ప్రమాదాలకు అవకాశం ఉండకూడ దనే ఉద్దేశంతో విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు మంత్రి వివరించారు. ఇంకా 25 వేల గృహాలకు విద్యుత్తును పునరుద్ధరించాల్సి ఉందని, అందుకు తక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు పరిధిలో 52 సబ్ స్టేషన్ ఉండగా, వాటిలో 22 సరి చేశామ ని, ఇంకో 19 సబ్ స్టేషన్ లకు తక్షణ మర మ్మతు లు చేపట్టి విద్యుత్ సరఫ రా చేస్తామన్నారు. అదేవి ధంగా ఉన్న మొత్తం 471 లెవెన్ కేవీ ఫీడర్లు లైన్లకు మరమ్మతులు చేపట్టా మని, ఇంకా 23కు మర మ్మతులు చేపట్టాల్సి ఉందని, వాటిని కూడా తక్షణం పూర్తి చేస్తామన్నారు. ఈదురు గాలులతో కూడిన వర్షాలు రావడంతో విద్యుత్కు అంతరాయం కలిగిందని, రాత్రి సమయంలో వాతావరణం అనుకూలించకపోవడంతో మర మ్మతులు పూర్తి చేయలేకపోయామన్నారు. మచిలీపట్నం నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా తుఫాను ప్రభావిత జిల్లాలలో విద్యుత్ తక్షణ పునరుద్ధరణకు వేగవంత చర్యలు చేపట్టామ న్నారు.మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో తుఫాను ప్రమాదాన్ని సమర్థవం తంగా ఎదుర్కొందన్నారు. అమరావతి నుంచి రియల్ టైం గవర్నెన్స్ సొసైటీ (ఆర్టిజీఎస్) వ్యవస్థ ద్వారా తుఫాను ప్రభావిత జిల్లాలలో పరిస్థితు లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులను అప్రమత్తం చేసిందన్నారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంచిందని, అదేవిధంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహాయక చర్యలు చేపట్టేందుకు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి పరిస్థితులను చక్కదిద్దా రని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఆయన ఈ సందర్భంగా అ భిన ందించారు. సాధారణంగా తుఫానుల సమయంలో విద్యుత్ వ్యవస్థ దెబ్బతిని సరఫరాకు అంతరాయం కలుగుతుందని వివరిస్తూ, ఆ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ముందుగానే విద్యుత్ స్తంభాలు, కండక్టర్లు, ట్రాన్స్ఫార్మర్లు తదితర విద్యుత్ పరికరాలు, సిబ్బందని సిద్ధంగా ఉంచుకొని తక్షణ మరమ్మతులు చేపట్టి విద్యుత్తును పునరుద్ధరించే విధంగా ఆ శాఖ మంత్రి ముందస్తు చర్యలు తీసుకోవటం అభినం దనీయం అన్నారు. తుఫాను ప్రభావంతో వీచిన గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగా యని, ఆ సమయంలో ముందుగానే విద్యుత్ సరఫరా నిలిపివేయడం వల్ల ఎటువంటి ప్రాణహాని కలగలేదన్నారు. వాటన్నిటికీ తక్షణ మరమ్మతులు చేపట్టి పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకున్నామ న్నారు. అదేవిధంగా దెబ్బతిన్న పంటలు, ఇళ్లకు ఎన్యుమరేషన్ మొదలుపెట్టామని, వారందరిని తగిన విధంగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయ ణరావు మాట్లాడుతూ తుఫాను కారణంగా రాష్ట్రంలో ఒక్క మరణం కూడా సంభవించకూడ దనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టిందన్నారు. లోతట్టు ప్రాంతా లలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిం చేందుకు ఆర్టీసీ బస్సులను వినియోగించి సురక్షితంగా చేర్చామని తెలిపారు. విద్యుత్ శాఖ డైరెక్టర్ మురళీకృష్ణ, ఏపీసీపీడీసీఎల్ ఎస్ఈ సత్యానంద్, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీఎంఎస్) చైర్మన్ బండి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ తదితర కూటమి నాయకులు మంత్రుల వెంట ఉన్నారు.

## ఆపదలో బాసట... కానరాని అలసట..

### - తుపాను సహాయక చర్యల్లో ముమ్మరంగా జిల్లా యంత్రాంగం
### - తుపాను ప్రభావిత ప్రాంతాల్లో జేసీ, ఆర్డీవోల విస్తృత పర్యటనలు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
తుపాను సహాయక చర్యలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఆర్డీవోలు కె.చైతన్య, కె.మాధురి, కె.బాలకృష్ణ



క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిం చారు. పునరావాస కేంద్రాలకు, తుఫాను ప్రభావిత ప్రాంతాలకు వెళ్లి ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు.జేసీ ఇలక్కియ.. నీరు నిలిచిన హెచ్. బి. కాలనీ, స్వాతి థియేటర్ రోడ్డును, భవానిపురం, లేబర్ కాలని పునరావాస కేంద్రాలను పరిశీలించారు. విజయవాడ ఆర్డీవో చైతన్యతో కలిసి నున్న గ్రామంలోని చెరువును, జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న వారికి స్వయంగా భోజనం వడ్డించారు. కే.తాడేపల్లి గ్రామంలోని పునరావాస కేంద్రంలో భోజనం, ఇతర ఏర్పాట్లు పరిశీలించారు.

**తిరువూరు ఆర్డీవో కే.మాధురి..**
తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, అక్కడ



ఆశ్రయం పొందుతున్న ప్రజలతో కలిసి అల్పాహారం స్వీకరించారు. చింతలపాడు గ్రామం వద్ద పొంగిపొర్లుతున్న గుర్రపు వాగును పరిశీలించి, రాకపోకలు సాగించరాదని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. చౌటుపల్లి గ్రామం వద్ద పొంగిపొర్లుతున్న వేగుళ్ళ వాగును, ఏ.కొండూరు మండలం లోని రేపూడివాగును పరిశీలించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ.కొండూరు మండలం పాత కొండూరు గ్రామ ఎస్సీ కాలనీలో నీరు నిలిచిన ఇళ్లను పరిశీలించి, జెసిబి తో డ్రెయిన్ లోని పూడికను తొలగింప చేసి సమస్యను పరిష్కరించారు. రెడ్డిగూడెం మండలంలో పంట దెబ్బతిన్న రైతులతో మాట్లాడారు. ఏ.కొండూరు మండలం పాత కొండూరు గ్రామంలోని పెద్ద చెరువు అలుగును, కోడూరు గ్రామంలోని ఊర చెరువును, గొల్లమండల గ్రామంలోని ఊట వాగులను పరిశీలించారు.

**విజయవాడ ఆర్డీవో కె. చైతన్య ...**
మాచవరం రెవెన్యూ కాలనీలో కొండ ప్రాంతాలను పరిశీలించారు. ఫ్రేజర్ పేటలో కూలిన చెట్లను, విద్యుత్ స్తంభాన్ని పరిశీలించి, తొలగింప చేశారు. విజయ రాకేష్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు.

**నందిగామ ఆర్డీవో కే. బాలకృష్ణ...**
ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తో కలసి డివిఆర్ కాలనీ లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. పాత బస్టాండ్ వద్ద డ్రైనేజీ అడ్డంకులు తొలగింపజేసారు. చెన్నాపురం రోడ్డులో పొంగిపొర్లుతున్న నల్ల వాగును పరిశీలించి, హెచ్చరిక బోర్డు ఏర్పాటుచేసి, వాహనాల రాకపోకలు నిలిపివేశారు. కంచికచ ర్లలో పొంగిపొర్లుతున్న ఏనుగు గడ్డ వాగు వద్ద నిరోధకాలు (స్టాపర్స్) ఏర్పాటు చేశారు. వీర్లుపాడు మండలం పెద్దవరం గ్రామం వద్ద అల్లూరు ఛానల్ ను పరిశీలించారు.

## వరద ముంపు ప్రాంతాలలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పర్యటన

### చైర్మన్ రాఘవేంద్ర తో కలిసి యాపల వాగు, ఆర్టీసీ కాలనీ ప్రాంతాల పరిశీలన

ప్రజాభూమిప్రతినిధి,జగ్గయ్యపేట



స్మొంథా తుఫాన్ తో జగ్గయ్యపేట పట్టణంలో పలు ప్రాంతాలలో వరద నీరు చేరటంతో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ జోరున వానను సైతం లెక్కచేయకుండా మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర తో కలిసి పట్టణాల్లోని పలు ప్రాంతాలలో పర్యటించారు. అధికారులను అప్రమత్తం చేసి వరద నీరు ఆగకుండా పారేలా చర్యలను పర్యవేక్షిం చారు.బంగాళాఖాతంలో ఏర్పడిన మొంతా తుఫాన్ ప్రభావంతో జగ్గయ్యపేట పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాలకు తోడు, ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాల కారణంగా పట్టణంలోని ఆర్టీసీ కాలనీ, వేపల వాగు పరిసర ప్రాంతాలన్నీ వరద నీరు చేరి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ ప్రాంతాలను బుధవారంశాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మరియు మున్సిపల్ చైర్మన్ శ్రీరంగాపురం రాఘవేంద్ర పరిశీలించారు.పరిస్థితిని స్వయంగా అంచనా వేసిన అనంతరం, ఆ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ, "వరద ముంపునకు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కావాల్సిన సదుపాయాలను తక్షణమే అందజేయా లని" ఆదేశించారు. ప్రజలకు భరోసా ఇస్తూ, మున్సిపాలిటీ అన్ని విధాలా సహాయం చేస్తుందని, ప్రజలు ధైర్యంగా ఉండాలని కోరారు.మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండడమే మా మొదటి ప్రాధాన్యత. ఇందుకోసం మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ, పోలీస్ మరియు ఇతర శాఖల అధికారులు సంయుక్తంగా పనిచేస్తున్నారు. తాత్కాలిక పునరావాస కేంద్రాలను సిద్ధం చేశాము. ప్రతి ఒక్కరూ అధికారుల సూచనలను తప్పకుండా పాటించాలి" అని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్, చైర్మన్ రాఘవేంద్ర లు ప్రజలకు పలు జాగ్రత్త లు సూచించారుసురక్షిత ప్రాంతాలకు తరలింపు: వరద ముంపు ఎక్కువగా ఉండే ఆర్టీసీ



కాలనీ, వేపల వాగు సమీప ప్రజలు మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన సురక్షిత ప్రాంతాలకు (పునరావాస కేంద్రాలకు) తక్షణమే తరలి వెళ్లాలని కోరారు.విద్యుత్ జాగ్రత్తలు: విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలి. అత్యవసరమైతే తప్ప విద్యుత్ సరఫరాను ఆపివేయడం మంచిది.నీటి జాగ్రత్తలు: తాగునీటిని కాచి చల్లార్చి తాగాలి. కలుషిత నీటిని ముట్టుకోవడం లేదా వాడటం మానుకోవాలి.ప్రయాణ జాగ్రత్తలు: అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయవద్దు. వరద నీరు పారుతున్న రోడ్లు, కల్వర్టులు దాటే ప్రయత్నం చేయవద్దు.పిల్లలు, పెంపుడు జంతువుల పట్ల అప్రమత్తత: పిల్లలు, పెంపుడు జంతువులను సురక్షిత ప్రాంతాలలో ఉంచాలి, నీటిలోకి వెళ్లకుండా జాగ్రత్త పడాలి.అత్యవసర సమాచారం: నిరంతరం వార్తలు, వాతావరణ శాఖా హెచ్చరికలను గమనిస్తూ ఉండాలి.జగ్గయ్యపేట మున్సిపాలిటీ మీకు అన్ని విధాలుగా సహాయం అందజేస్తుంది. ఎటువంటి ఇబ్బంది అయినా, సహాయం కావాలన్నా, తక్షణమే మాకు లేదా మీ సచివాలయ సిబ్బందికి సమాచారం అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణారావు, అధికారులు,కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట పంచాయతీలో నీటి ట్యాంకుల పరిశీలన

### ఎంపీడీవో సుజాతమ్మ, సెక్రటరీ సుధాకర్ నేతృత్వంలో శుభ్రత చర్యలు

ప్రజాభూమి ఒంటిమిట్ట;
ఒంటిమిట్ట మేజర్ పంచాయతీ పరిధిలోని వాటర్ ట్యాంకులను బుధవారం ఎంపీడీవో సుజాతమ్మ పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు పంచాయతీ సెక్రటరీ సుధాకర్, సచివాలయ వైద్య సిబ్బంది, రెవెన్యూ విభాగాధికారులు పాల్గొన్నారు పరిశీలనలో భాగంగా,





ట్యాంకుల్లో నింపిన తాగునీటి శుభ్రతపై డిపిడి కిట్ల సాయంతో నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించారని ఎంపీడీవో తెలిపారు. టెస్టుల్లో నీరు తాగడానికి అనుకూ లంగా ఉన్నప్పటికీ, ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా నీటిలో బ్లీచింగ్ పొడి చల్లడం జరి గింది ఇటీవలి ముంతా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాల వలన తాగునీరు అపరి శుభ్రం కావచ్చని ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ కార్య క్రమం చేప ట్టినట్లు ఎంపీడీవో వివరించారు పంచాయతీ పరిధిలోని ప్రతి గ్రామంలో ఉన్న నీటి ట్యాంకుల చుట్టు పక్కల ఉన్న కంపచెట్లు, పిచ్చిమొక్కలను తొలగించి, శుభ్రతను కాపాడాలని సంబంధిత సిబ్బందిని ఆమె ఆదేశించారు ఈ కార్యక్రమంలో వి.ఈ.ఓ లావణ్య, ఏ.ఎన్.ఎం నాగమణి, రెవెన్యూ సిబ్బంది పాల్గొని సహకరించారు. ఎంపీడీవో సుజాతమ్మ మాట్లాడుతూ, “ప్రతి ఇంటికి పరిశుభ్రమైన తాగునీరు అందించడమే మా లక్ష్యం. ప్రజలు కూడా తమ పరిసరాల శుభ్రతకు సహక రించాలని” కోరారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించండి

### - జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి

ప్రజాభూమి, వేంపల్లె:ఇడుపులపాయ గ్రామానికి పక్కనే పాపాఘ్ని నది ప్రవహిస్తున్నప్పటికి తమ గ్రామానికి తాగునీటి సమస్య మాత్రం తప్పడం లేదని ఇడుపులపాయ మాజీ సర్పంచ్, జనసేన పార్టీ



నాయకులు పోతిరెడ్డి చలపతి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఎంపీడీవో కార్యాలయం నందు యండీవో కుళాయమ్మ కు వినతిపత్రం అందజేశారు. ఇడుపులపాయ గ్రామానికి సమీపంలో పాపాఘ్ని నది ప్రవహిస్తున్నప్పటికి తమ గ్రామానికి తాగు నీటి సమస్య మా త్రం తీరడం లేదని అన్నారు. గత రెండు రోజులుగా గ్రామానికి తాగునీరు సరఫరా లేకపోవ డంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతేకాకుండా మారుతీ నగర్ లో పైపులైను లీకేజీలు ఉన్నాయని, వాటికి వెంటనే మరమ్మత్తులు చేయాలని తెలిపారు. తమ గ్రామ పంచాయతీలో వీధిలైట్లు కూడా వెలగడం లేదని, వాటిని వెంటనే పునరుద్ధరించాలని కోరారు. గ్రామ సర్పంచ్ కు, పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి ప్రజలు ఇబ్బంది పడకుండా సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని యండీవో కుళాయమ్మ ను పోతిరెడ్డి చలపతి కోరారు. ఈ కార్యక్రమంలో ఇడుపులపాయ గ్రామస్తులు మారుతి, సూర్య నారాయణ పాల్గొన్నారు.

## వరి పంటపై వ్యాధుల నియంత్రణ చర్యలు చేపట్టాలి



### కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు శాస్త్రవేత్తలు ఒంటిమిట్ట మండలంలోని నరసన్నగారిపల్లెలో పంట పరిశీలన

ప్రజాభూమి ఒంటిమిట్ట:
కడప జిల్లా ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) సమన్వయ కర్త కె. అంకయ్య కుమార్ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు డాక్టర్ కె. సునీల్ కుమార్, డాక్టర్ వి. మాధురిలు ఒంటిమిట్ట మండలంలోని నరసన్నగారిపల్లె గ్రామంలో రైతులు సాగుచేస్తున్న వరి పంటలను పరిశీలించారు ఈ ప్రాంతంలో రైతులు ప్రధానంగా బి పి టి 5204 రకం వరి పంటను సాగు చేస్తున్నారని శాస్త్రవేత్తలు తెలిపారు. పరిశీ లనలో భాగంగా నిలువగా ఉన్న పైరుపై వంకాయ పండు గింజలు మొలకెత్తడం గమనించినట్లు పేర్కొన్నారు. అలాగే వర్షాల ప్రభావంతో కొంత వరి పడిపోవడంతో, పడిపోయిన పైరుపై గింజలు మొలకెత్తే అవకాశం ఉందని వివరించారు దీని నివారణకు గల్లా ఉప్పు 50 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. అలాగే నల్లగింజ, పొట్ట కుళ్ళు, మాని పండు తెగులు, దోమ పోటు వంటి వ్యాధుల నివారణకు ప్రోపికెనా జోల్ 400 మి.లీ., పైమెట్రోజిన్ 120 గ్రాములు ప్రతి ఎకరాకు పిచికారి చేయాలని శాస్త్రవేత్తలు సూచించారు భూమిలో తేమ ఎక్కువగా ఉండడంతో, రైతులు దోనెల సాయంతో మందులు పిచికారి చేసి పంటను రక్షించుకోవాలని సూచించారు. పంట దశను బట్టి తగిన వ్యాధి నియంత్రణ చర్యలు తీసుకుంటే దిగుబడులు మెరుగ్గా వస్తాయని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి మంజుల రాణి, వ్యవసాయ విస్తరణ అధికారి కుమారి జయలక్ష్మి, అలాగే అనేకమంది రైతు సోదరులు పాల్గొన్నారు.



## ప్రజలకోసం నాయకులు అండగా ఉండాలి

### - చమర్తి జగన్ మోహన్ రాజు

### సుండుపల్లి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు

ప్రజాభూమి ఒంటిమిట్ట:
రాజంపేట సుండుపల్లి మండల అభివృద్ధి, కార్యకర్తల సంక్షే మం కోసం తాను కట్టుబడి ఉన్నానని రాజంపేట టిడిపి ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలిపారు. సుండుపల్లెలో టిడిపి నాయకులు, కార్యక ర్తలతో సమావేశం సం ద ర్భంగా ఆయన మాట్లాడుతూ, “ప్రజలకు అండగా నాయ కులు ఉండాలి... నాయకులకు అండగా నేనుంటా” అని పేర్కొన్నారుపార్టీ ప్రతిష్ట దెబ్బ తినేలా ఎవరైనా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. “తప్పు ఎవరు చేసినా ఊరుకోం. పార్టీ సుప్రీమ్ — వ్యక్తిగత ప్రయోజ నాల కోసం పార్టీని బలి పెట్ట డం అస్సలు కుదరదు” అని స్పష్టం చేశారు సుండుపల్లి మండలంలో టిడిపికి మంచి ఆదరణ ఉందని, ఆ ప్రజాదర ణను నాయకులు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. “రాజకీయాలలో సేవే ముఖ్యం, నాటకాలతో ముం దుకు సాగలేం,” అని అన్నారు సుండుపల్లి మండలం తనకు అత్తారిల్లు కావడంతో ఆ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతానని ఆయన తెలి పారు. సుండుపల్లి టిడిపి కార్యాలయం ఎదు ట ఆటోలో వేచి ఉన్న విక లాంగులు షేక్ ఈనయ్ తుల్లా, షేక్ ముజుఫర్ సమ స్యలను విని, అధికారు లతో మాట్లాడి తగిన చర్య లు తీసుకునేలా సూ చిం చారు. అలాగే వారికి మూ డు చక్రాల సైకిళ్లు అందిం చాల ని అధికా రులను ఆదేశిం చారు ఈ కార్య క్రమంలో మండల టిడిపి అధ్య క్షుడు కళ్లే రెడ్డప్ప, మాజీ ఎంపి టిసి మో హన్ బాబు నాయుడు, ప్రధాన కార్య దర్శి ప్రసాద్ రాజు, మాజీ అధ్యక్షుడు శివకు మార్ నా యుడు, నాయకులు బెల్లాల రమణయ్య, రామ్నాథ్ రెడ్డి, చంద్రమౌళి, సురేష్, చిన్న సిద్దయ్య, సుబ్బరామయ్య, మేకల మాభాష, కిరణ్ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

జనరల్ 4

గురువారం 30, అక్టోబర్ 2025

# ప్రభుత్వం ప్రజలతో ఉందన్న బలమైన భరోసాకు శ్రీకారం

- క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్
- పునరావాస కేంద్రాలలో బాధితులతో భోజనం చేసి నాణ్యత తనిఖీ



ప్రజా భూమి ప్రతినిధి - నరసాపురం / మొగల్తూరు

మొంథా తుఫాన్ తీరం దాటిన నేపథ్యంలో పశ్చిమగోదావరి జిల్లా యంత్రాంగం వేగంగా సహాయక చర్యలకు ఉపక్రమించింది. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల్లో నమ్మకం, ధైర్యం నింపారు. బాధితులతో భోజనం పంచుకుని నాణ్యతను తనిఖీ చేయటమే కాకుండా, వారి సమస్యలను దగ్గరగా తెలుసుకుంటూ ఒక మాతృసహజానుభూతితో వ్యవహరించారు. "మీకు పెట్టే భోజనమే నేను తింటాం మీరు తినే పదార్థాలనే నేను భుజిస్తా. ప్రభుత్వం మీతోనే ఉంది" అని కలెక్టర్ చెప్పిన మాటలు పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందిన ప్రజలకు పూర్తి స్థాయి భరోసా కల్పించాయి. మొత్తం మీద కలెక్టర్ చదలవాడ నాగరాణి పర్యటన బాధితులకు ఆలంబనగా నిలిచింది. పరిపాలనలో సేవాతత్పరతకు నిదర్శనంగా నిలిచాయి. తొలుత నరసాపురం మండలంలోని డిజిటల్ భవన్ పునరావాస కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ నాగరాణి, ఆశ్రయం పొందిన వారిని ఆప్యాయంగా పలకరించి, ఏర్పాట్లను పరిశీలించారు. భోజన నాణ్యత, త్రాగునీటి సౌకర్యాలు, వైద్య సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులతో కలిసి భోజనం చేస్తూ వారికి ధైర్యం చెప్పారు. "ప్రజలు - ప్రభుత్వం అనే తేడా లేదు. ప్రతి ఒక్కరి భద్రతే మాకు ముఖ్యం. ఏ సమస్యైనా వెంటనే తెలియజేయండి, పరిష్కారం తప్పక ఉంటుంది" అంటూ ప్రజలకు భరోసా ఇచ్చారు. తదుపరి వేములదీవి మత్స్యకార బాలుర బీసీ వెల్ఫేర్ స్కూల్, మొగల్తూరు కేపీ పాలెం తుఫాన్ రక్షిత భవనం పునరావాస కేంద్రాలను కూడా ఆమె పరిశీలించారు. వైద్య



సిబ్బందిని అడిగి పాముకాట్లు లేదా వైరల్ కేసులు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. "ఇంటి వద్దకు వెళ్లిన తర్వాత కాచిన నీరు తాగండి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి" అని సూచించారు.

**సముద్రపు కోత అడ్డుకట్ట పనులపై సమీక్ష**

పెద్దమైనవాని లంక వద్ద నిర్మాణంలో ఉన్న సముద్రపు కోత అడ్డుకట్ట పనులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అధికారులతో మాట్లాడి పనుల పురోగతిని తెలుసుకుని, డిసెంబర్ నాటికి నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. "ఇది కేవలం ఒక ఇంజినీరింగ్ ప్రాజెక్టు కాదు, ప్రజల భద్రతకు గోడలాంటిది" అని కలెక్టర్ వ్యాఖ్యానించారు.

**క్షేత్రస్థాయిలో పర్యటించిన కలెక్టర్**

తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిన చిన్నమైనవాని లంక, వేములదీవి కుక్కిలేరు, బియ్యపు తిప్ప గ్రామం ప్రాంతాల్లో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. రోడ్డు కోతకు గురైన ప్రదేశాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. సుమారు 1200 ఎకరాల ఆక్వా చెరువులు నీటమునిగాయని బాధితులు వివరించగా, కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. కరువానగర్ కాలనీలోకి నీరు చొచ్చుకువచ్చిన ప్రాంతాలను కూడా పరిశీలించిన కలెక్టర్, అక్కడి ప్రజలను పునరావాస కేంద్రాలకు ఎందుకు వెళ్లలేదని "ముందు జాగ్రత్తే ప్రాణరక్ష" అని ఆమె స్పష్టం చేశారు.

**జిల్లా యంత్రాంగానికి ప్రశంసలు**

పర్యటనలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కలుసుకున్న కలెక్టర్, వారి సేవలను ప్రశంసించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని అభినందించారు. నరసాపురం ఆర్డీవో దాసిరాజు, తహసీల్దార్లు ఐతం సత్యనారాయణ, రాజ్‌కిషోర్, అనితకుమారి, అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, మత్స్యశాఖ ఎడీఎల్.ఎన్.రాజు, రెవెన్యూ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఏలూరు జంగారెడ్డిగూడెం రోడ్డు ఆక్రమణ

- పొలాలలోని నీరు గ్రామాలపై పడింది
- అప్రమత్తమైన అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి - కామవరపుకోట



ఏలూరు జంగారెడ్డిగూడెం రోడ్డులో కామవరపుకోట మండలం ఉప్పలపాడు శివాలయం సమీ పంలో రోడ్డుపైకి వరద నీరు భారీగా చేరుకుంది. రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. రోడ్డుకు ఇరువైపులా ఆక్రమించటంతో పాటు డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతోనే వరద నీరు ఇలా రోడ్డుపైకి వస్తుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళామన్నారు.రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించి వరద నీరు పోయేలా చర్యలు చేపట్టాలని బాధితులు మొర పెట్టుకున్నారు. మండల స్థాయి అధికారులకు విషయాన్ని వారి దృష్టికి తీసుకుని వెళ్ళగానే స్థానిక పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. హుటా హుటిన పంచాయతీ సిబ్బంది జెసిబి తో రోడ్డు లంకల్లో ఉన్న మట్టిని తొలగింపజేసి నీరును దారి మళ్ళించారు. దీంతో ప్రమాదమే తప్పినట్లు అయింది. గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాములకు భిక్షా కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి - దెందులూరు



మండలంలోని పోతునూరు గ్రామంలోని శ్రీ గౌరీ శంకర కమిటీ హాల్లో బుధవారం అయ్యప్ప మాలదారులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. అందరూ సుఖశాంతులతో ఉండేలా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా బుధవారం దాత డి వి ఆర్కె చౌదరి దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు ,భక్తులకు భక్తిశ్రద్ధలతో భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. దాతలు స్వయంగా భిక్ష వడ్డించి స్వాముల ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు గంగరాజు ,కొండ గురుస్వామి ,ప్రసాద్ గురుస్వామి, బిల్లా వీర్రాజు, బుద్ద సాంబశివరావు, నున్న రాంబాబు, నున్న వెంకటేశ్వరరావు స్వాములు తదితరులు ఉన్నారు.

## పునరావాస కేంద్రంలోని ప్రజలకు ఆహారం అందజేత

ప్రజా భూమి ప్రతినిధి - ఆకివీడు



ఆకివీడు నగర పంచాయతీ పరిధిలోని తొమ్మిదో వార్డు చిన్న పల్లివీధిలో నీట మునిగిన ఇళ్లను ఆకివీడు ఏఎంసీ చైర్మన్ బొల్లా వెంకట్రావు మరియు కూటమి నాయకులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మొంథా తుఫాన్ నేపథ్యంలో ఆకివీడు బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కడ ఉండే ప్రజలకు ప్రభుత్వంతోపాటు అనేక స్వచ్ఛంద సంస్థల వ్యక్తులు ఆహార పదార్థాలు అందజేస్తున్నారని ఈరోజు కొల్లా కిషోర్ సహకారంతో భోజనాలు ఏర్పాటు చేశామని ముంపుకు గురై ఇబ్బంది పడుతున్న ప్రజలకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎవరు అధైర్యపడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, మున్సిపాల్టీ సిబ్బంది మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసిన సర్పంచ్



ప్రజా భూమి ప్రతినిధి - పోలవరం

తుఫాన్ ప్రభావంతో వీచిన ఈదురు గాలులు వర్షం కారణంగా పోలవరం మండలం కొత్త పట్టిసీమ పంచాయతీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.దాంతో కొత్తపట్టిసం గ్రామ పంచాయితీ ప్రజలకు నీటి కొరత ఏర్పడింది. నీరు కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన సర్పంచ్ మైగాపుల విజయదుర్గ బుధవారం వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేశారు. ఒక పక్క తుఫాను,మరోపక్క కరెంటు లేక నీరు కోసం ఇబ్బంది పడుతున్న సమయంలో సకాలంలో స్పందించి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసిన సర్పంచ్ మైగాపుల విజయదుర్గ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ సీజనల్ వ్యాధులు బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ మైగాపుల విజయదుర్గ ప్రజలకు సూచించారు.

## తుఫాన్ తగ్గిన తర్వాత పంట నష్టాలను అంచనా వేస్తాం!

- పొలాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి!
- వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు

ప్రజాభూమి ప్రతినిధి - కామవరపుకోట



కామవరపుకోట మండలం పరిధిలో ఖరీఫ్ 2025 సీజన్ లో వరి పంట 3300 ఎకరాలు సాగు చేయడం జరిగిందని, ప్రస్తుతం పొట్ట దశ నుండి గింజ గట్టిపడే దశ వరకు ఉందని వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు తెలిపారు. ప్రస్తుతం రెండు రోజుల నుండి మొంథా తుఫాను వలన మండలంలో రావికంపాడు, గుంటుపల్లి, ఉప్పలపాడు, కె ఎస్ రామవరం, అంకాలంపాడు, కామవరపుకోట తదితర గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి బుధవారం నాడు వరి పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, వరి పంట సుమారు 113 ఎకరాలు, 67 మంది రైతులు సంబంధించిన పంట తుఫాను వలన గాలులకు పడిపోవడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఇంకా అన్ని పంటలకు సంబంధించి ప్రాథమిక నష్టం అంచనా వేయడం జరుగుతుందని, రైతులు తమ తమ పంట పొలాలను అందుబాటులో ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకులకు చూపించాలని తెలిపారు. రైతులు వర్షం అనంతరం వీలైనంత వరకు పొలంలో నిలిచిన నీటిని అంతర్గత కాలువల ద్వారా తొలగించాలి, ఈ వాతావరణం వర్షం వలన గింజలు రంగు మారడం మాగుడు తెగులు, మాని పండు తెగులు వ్యాప్తి చెందుతుందని దీని నివారణకు ఒక ఎకరానికి 200 మిల్లీలీటర్లు ప్రోపి కొనజోలు మందు పిచికారి చేయాలి. నిలిచి ఉన్న లేదా పడిపోయిన వరి కంకిపై గింజ మొలకెత్తకుండా ఉండడానికి ఐదు శాతం ఉప్పు ద్రావణం ( అనగా 50 గ్రాములు కల్లుప్పు ఒక లీటర్ నీటికి ) కలిపి పిచికారి చేయాలి. ఈ విధమైన జాగ్రత్తలు ప్రతి ఒక్క వరి పండించే రైతు తప్పనిసరిగా తీసుకోవలసినదిగా మండల వ్యవసాయ అధికారిమండల వ్యవసాయ అధికారి సూచించారు . మరిన్ని వ్యవసాయ సలహాలు సూచనలు కొరకు గ్రామ వ్యవసాయ సహాయకులను లేదా మండల వ్యవసాయ అధికారిని(8331056709) సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

## నేలకొరిగిన మహావృక్షాలు

- విరిగిపోయిన విద్యుత్ స్తంభాలు
- ఆగమేఘాల మీద పునరుద్ధరణ



ప్రజాభూమి ప్రతినిధి - జీలుగుమిల్లి

తుఫాన్ తీరం దాటే క్రమంలో వీచిన ఈదురు గాలులకు మండలంలోని లక్ష్మీపురంలో మహా వృక్షాలు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలపై పడి నేలకొరిగిన భారీ వృక్షం నేలకొరిగిన మూడు విద్యుత్ స్తంభాలు తునా తునకలు అయ్యాయి. మండలం లోని లక్ష్మీపురం వద్ద ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాల పై పడిన భారీ వృక్షాన్ని సిబ్బందితో ఆగమేఘాల మీద తొలగిస్తున్న ఎంపిడిఓ నిఖిల్ మధు శరత్, తహసీల్దార్ ఉదయ్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, విద్యుత్ శాఖ సిబ్బంది. ఒకపక్కన జోరున వర్షం ఈదురు గాలను సైతం లెక్కచేయకుండా విద్యుత్తును పునరుద్ధరించారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నష్టపోయిన కౌలు రైతులకు పంటల బీమా పరిహారం చెల్లించాలి

- భూపేంద్ర సింగ్ హుడా కమిటీ సిఫార్సులు అమలు చేయాలి
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు డిమాండ్



ప్రజా భూమి ప్రతినిధి - దెందులూరు

మొంథా తుఫాన్ వలన నష్టపోయిన కౌలు రైతులకు పంటలు బీమా పరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం దెందులూరు మండలంలోని సత్యనారాయణపురం, ఉండ్రాజవరం గ్రామాలలో పర్యటించి తుఫాను ప్రభావిత పంటలను పరిశీలించారు. నేల వాలిన వరి పంటను పరిశీలించి నష్టం వివరాలను రైతులను, కౌలు రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కట్టా భాస్కరరావు, కె. శ్రీనివాస్ మాట్లాడుతూ తుఫాను వలన పంటలు నష్టం జరిగి కౌలు రైతులు,పేద రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు వరికి రూ.30 వేలకు పైగా రైతులు పెట్టుబడి పెట్టారని, పాలు పోసుకుని గింజ తయారయ్యే దశలో తీవ్ర నష్టం జరిగిందని చెప్పారు. పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదన్నారు. పంట నష్టాల నమోదులో కౌలు రైతులకు అన్యాయం జరుగుతోందని విమర్శించారు. పంట నష్టాల నమోదు వెంటనే చేపట్టాలని కోరారు. పంటల బీమా పథకం వర్తింపజేసి ప్రీమియం చెల్లింపుతో నిమిత్తం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. భూపేంద్ర సింగ్ హుడా కమిటీ సిఫారసులు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సున్నా వెంకట్రావు, కౌలు రైతులు అనకాపల్లి శ్రీనివాసరావు, ఎం శివకృష్ణ,వి.ఫణీంద్ర, ఏ.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పంట దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



ప్రజాభూమి ప్రతినిధి - బుట్టాయగూడెం

తుఫాన్ తీవ్రతకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని పోలవరం మాజీ శాసనసభ్యుడు తెల్లం బాలరాజు డిమాండ్ చేశారు. మొంథా తుఫాన్ తీవ్రత నేపథ్యంలో బుధవారం మండలంలోని నూతిరామన్నపాలెం, అచ్చయ్యపాలెంలో పోలవరం మాజీ శాసనసభ్యుడు, వైసీపీ ఇంచార్జ్ తెల్లం బాలరాజు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ తీరం దాటే క్రమంలో ప్రజలు అప్రమత్తం గా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, తగుసూచనలు, సలహాలు అందించాలని బాలరాజు అన్నారు. వైసీపీ నాయకులు ప్రజల అవసరాలు గుర్తించి అధికారులకు తెలియజేయాలని సూచించారు.తుఫాను ప్రభావం వలన నేలరాలిన పంటలను గుర్తించి ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేసారు.

## పునరావాస కేంద్రాలు పరిశీలించిన కొండ్రెడ్డి కిషోర్

ప్రజాభూమి ప్రతినిధి - జంగారెడ్డిగూడెం



చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ పట్టణ నాయకులతో కలిసి తుఫాన్ వలన ముంపుకు గురైన వారిని తహసీల్దార్ మున్సిపల్ కమీషనర్ సచివాలయ సిబ్బందితో కలిసి గర్ల్స్ హై లక్ష్మీ నరసమ్మ బాలికల హైస్కూల్ నందు పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగింది వారికి ఎప్పటికప్పుడు అధికారులతో మొంథా తుఫాన్ ప్రభావంపై ఎప్పటికప్పుడు శాసనసభ్యులు ముందస్తు చర్యలు మరియు తదుపరి చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడడం మన అందరి బాధ్యత అని ఎక్కడా అలసత్వం వహించ కుండా ప్రతి అధికారి ప్రజా ప్రతినిధి కర్తవ్యపరంగా వ్యవహరించాలని పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు అవసరమైన ఆహారం వైద్య సదుపాయాలను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నారని వాటిని అందరికీ సమయానికి అందేలా చూడాలని ఆదేశించి గ్రామాల్లో త్రాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పునరావాస కేంద్రాల్లో మెడికల్ క్యాంపు ద్వారా ప్రజలకు ధైర్యం తెలియజేయాలని ఏ అనుకోని విపత్తునైనా ఎదుర్కోవడానికి మన యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలియజేయటం జరిగింది ఈకార్యక్రమంలో తహసీల్దార్ కె.స్లీవజోజి రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కౌన్సిలర్ నంబూరి రామచంద్ర రాజు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వరరావు సొసైటీ డైరెక్టర్ పాతూరి అంబేద్కర్ గెడా సుబ్రహ్మణ్యం మరియు సచివాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలలో సమస్యలపై సంబంధిత అధికారుల సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలి

పెదవేగి మండల టిడిపి అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్



ప్రజా భూమి ప్రతినిధి - దెందులూరు

గత రెండు రోజులుగా తుఫాన్ ప్రభావం వల్ల పెదవేగి మండల పరిస్థితుల పై పెదవేగి మండల టి డి పి అధ్యక్షుడు ఈడ్పుగంటి అనిల్ కుమార్, తహసీల్దార్ భ్రమరాంబ,ఎమ్ పి డి ఓ రవికుమార్, ఉద్యాన, వ్యవసాయ, అధికారులతో బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సమీక్షించారు. తుఫాన్ ప్రభావం వల్ల పెదవేగి మండలం లో లోతట్టు గ్రామాల్లో సహాయక చర్యలు చేపట్టాలని దెందులూరు ఎమ్ ఎల్ ఏ చింతమనేని ప్రభాకర్ ఆదేశాల మేరకు బాపిరాజు గూడెం,నడిపల్లి తదితర గ్రామాలలో పంటల పరిస్థితి పరిశీలించడం జరిగిందని అనిల్ తెలిపారు.,ముఖ్యంగా చేతికొచ్చిన వరి పంట నష్టాలపై రెవిన్యూ,వ్యవసాయ అధికారుల తో సర్వే జరిపిస్తామని చెప్పారు,గ్రామాలలో విద్యుత్ సరఫరా,త్రాగునీరు,వంటి సమస్యల పై సంబంధిత అధికారుల సమన్వయం తో సహాయక చర్యలు చేపడుతున్నామన్నారు, తుఫాన్ వల్ల గ్రామాలలో నీటి నిల్వలు గుర్తించి ఆ నీటిని డ్రైనేజీలు ద్వారా బయటకు పంపేందుకు ఇప్పటికే సంబంధిత పంచాయతీలకు ఆదేశాలిచ్చామని అనిల్ తెలిపారు.

**గ్రామాలలో అంటు వ్యాధులు ప్రబలకుండా క్లోరినేషన్**

చేయిస్తున్నట్టు చెప్పారు,అవసరమున్న గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్టు అనిల్ తెలిపారు,

## మొంథా తుఫానువల్ల కాట్రావులపల్లి నుండి జగ్గంపేట వెళ్లే రోడ్డు లో విరిగిన ఎలక్ట్రికల్ స్తంభాలు

### పునరుద్ధరించే పనులను పర్యవేక్షించిన తుమ్మలపల్లి రమేష్



ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట

మొంథా తుఫాన్ ప్రభావం వల్ల కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజక వర్గంలో కాట్రావలపల్లి నుంచి జగ్గంపేట వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్నటు వంటి 10 ఎలక్ట్రికల్ స్తంభాలు పడిపోవడం తో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఎ ఇ,మరియు డి ఇ ,సిబ్బంది కలిసి స్తంభాలు పునరుద్ధరించే పనులు స్థానిక జనసేన నాయకులు కార్యకర్తల తో కలిసి పర్యవేక్షించిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో కాట్రావులపల్లి జనసేన అధ్యక్షులు సుంకర శ్రీనివాస్, అడబాల వీరబాబు,నార్ల దినేష్,గొంప సురేష్, దాడి మణికంఠ, వనుం రాంబాబు, మాజీ ప్రెసిడెంట్ సుంకర సీతారామయ్య, మాదారపు వీరబాబు, రేవూరి శ్రీనివాస్, సూరిబాబు, జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పాలెం గ్రామంలో ఇళ్ళు కూలిపోయిన వరద బాధిత కుటుంబాలను పరామర్శించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్

ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట.



జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలంతుఫాన్ ప్రభావంతో వీచిన గాలులకు కురిసిన వర్షాలకు పాలెం గ్రామంలో చిక్కిరెడ్డి సోమరాజ ఇల్లు కూలిపోయింది. అదే గ్రామంలో సమ్మిటి అనంతలక్ష్మిపెంకుటిల్లు పూర్తిగా కూలిపోయాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు . వారి కుటుంబాలను పరామర్శించారు. వారికి బియ్యం బస్తాలు నిత్యవసర సరుకులు ఆర్థిక సాయం అందించారు. క్లస్టర్ ఇంచార్జ్ పాఠం శెట్టి మురళీకృష్ణ, పాలెం గ్రామ టిడిపి నాయకులు ఆళ్ల రవి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటా మన్నారు ఎవరు అధైర్య పడవద్దు అన్నారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా కూలిపోయిన ఇంటికి రేకుల షెడ్డు నిర్మాణానికి మెటీరియల్ అందిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని విధాల ఆదుకుంటారని ప్రభుత్వ సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షులు వీరం రెడ్డి కాశిబాబు, తోట గాంధీ ఏలేరు డిసి వైస్ చైర్మన్ నీలం శ్రీను, అడబాల కొండబాబు దాడి సుబ్బారావు పోతుల సత్యనారాయణ తాసిల్దార్ చిరంజీవి ఎంపీడీవో హరికృష్ణ వీఆర్వోలు పాల్గొన్నారు.



## కారు ఆపకుండా వెళ్లిపోయిన ఎంపీ మత్స్యకారులు రోడ్డుపై ధర్నా

### కాకినాడ ఎంపీ రావాలంటూ నినాదాలు



యు.కొత్తపల్లి ప్రజా భూమి

ఉప్పాడ పర్యటనకు వచ్చిన కాకినాడ ఎంపీ తంగిళ్ళ ఉదయ శ్రీనివాస్ కు ఉప్పాడ నాయక్ కాలనీ 1 చెందిన మత్స్యకార సమస్యలు తెలువుకునేందుకు మత్స్యకారులు ఎదురుచూస్తున్న కాకినాడ ఎంపీ శ్రీనివాస్ కారు ఆపకుండా వెళ్లిపోవడంతో బీచ్ రోడ్డుపై బైఠాయించి మత్స్యకారులు ధర్నా చేపట్టారు. మత్స్యకారులు తెలిపిన వివరాలు ప్రకారం కొత్తపట్నం పరిసర ప్రాంతాల్లో బుధవారం పర్యటనకు వచ్చిన కాకినాడ ఎంపీ కోసం నాయకర్ కాలనీకి చెందిన పలువురు మత్స్యకారులు సమస్యలు తెలుసుకునేందుకు బీచ్ రోడ్డు కి ఇరువైపులా ఉండి ఎంపీ వాహనం వచ్చే సమయంలో వాహనం ఆపే ప్రయత్నం చేసిన వాహనం ఆపకపోవడంతో ఆగ్రహించిన మత్స్యకారులు ఓట్లు వేసి గెలిపించిన ఎంపీకి మత్స్యకార సమస్యలు తెలుపుదా మంటే వాహనం ఆపకుండా వెళ్ళిపోతారా అంటూ బీచ్ రోడ్డుపై బైఠాయించి ఎంపీ తిరిగి రావాలంటూ ధర్నా చేపట్టారు

## తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన చింతచెట్టు, అప్రమత్తమైన అధికారులు

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం,



మొంత తుపాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు, ఈ నేపద్యంలో ఉమ్మడివరం గ్రామంలోని ఒక చింతచెట్టు నెల కొరిగి రోడ్డు మీద అడ్డంగా పడటమే కాకుండా రోడ్డు ప్రక్కన ఉన్న విద్యుత్ తీగలు కూడా తెగి పోవటంతో స్థానికులు, వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వెంటనే అధికారులు అప్రమత్తమై చెట్టును కట్ చేసి తొలిగించారు. గాలికి చెట్లు విరిగి విద్యుత్ స్తంభాలపై పడటంతో విద్యుత్ వైర్లు తెగి పోవటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అధికారుల చొరవతో వెంటనే సమస్య పరిష్కారంమైంది. ఈ సమస్య పరిష్కారంలో!తహాశీల్దార్ సరస్వతీ, ఎం.పి.డి.వో ఇమ్మానియల్, ఎస్సై(సబ్ ఇన్స్పెక్టర్)సంతోష్ కుమార్, ఎం.ఎస్.ఓ, వి.ఆర్.ఓ, విద్యుత్ శాఖ సిబ్బంది, రేఖపల్లి సెక్రెటరీ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## రామచంద్రపురం నియోజవర్గంలో మంత్రి సుభాష్ సుడిగాలి పర్యటన

**నేలకొరిగిన పంట పొలాలను పరిశీలించిన మంత్రి- అన్నదాతకు అండగా ఉంటాం.**

**ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం- పంట నష్టాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తా**

**రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం- సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు**



రామచంద్రపురం/కాజులూరు: ప్రజాభూమి ప్రతినిధి.

అన్నదాతలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, గాలివానలు, తుఫాన్ కారణంగా రామచంద్రపురం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నీట మునిగి, నేలమట్టమైన పంట పోలాలను కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. నియోజకవర్గంలోని ఓదూరు, కాజులూరు మండలం చేదువాడ, తర్లంపూడి, శీల గ్రామాల్లో పంట పొలాలను మంత్రి సుభాష్ కూటమి శ్రేణులు, అధికారులుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. నియోజకవర్గంలో సుమారు 51 వేల 800 ఎకరాల్లో ఖరీఫ్ సాగవుతుందని, భారీ వర్షాలు, తుఫాను తాకిడికి 80 శాతం మేర పంట పొలాలు నేలమట్టం అయ్యాయని అన్నారు. పంట నష్టం వివరాలను ఒక సమగ్ర నివేదిక అందజేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అధైర్య పడవద్దు అని కూటమి ప్రభుత్వం మీకు అన్నివేళలా అండగా ఉంటుందని రైతులకు ఈసందర్భంగా భరోసా ఇచ్చారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రామచంద్రపురం, కె. గంగవరం, కాజులూరు మండలాల్లో మొత్తం 51 వేల 800 ఎకరాల్లో ఖరీఫ్ పంటలు సాగులో ఉన్నాయని, అందులో సుమారు 41 వేల ఎకరాల్లో పంటలు నేలమట్టం అయినట్టు గుర్తించామన్నారు. ప్రస్తుతం పంటలు గింజ గట్టిపడే దశ నుండి పాలు నిండే దశలో ఉన్నాయన్నారు. పంటలు చేతికొచ్చే దశలో తుఫాన్, అకాల వర్షాల కారణంగా పంటలు నేలకొరిగి రైతాంగం ఆందోళన చెందుతున్నారని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంటల పరిశీలనలు చేసి నష్టపోయిన రైతులకు అవసరమైన సహాయక చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. అన్నదాతలు కలత చెందవద్దని, రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతిగా ఉండి అన్నివేళలా ఆదుకుంటుందని, అన్నదాతలు ఆందోళన చెందవద్దని అన్నారు. మంత్రి సుభాస్ పంట నష్టాలను సీఎం దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం జరిగేలా చూస్తారని పేర్కొన్నారు. మంత్రి సుభాష్ వెంట మండల జనసేన యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ,డిసి లకాని చైతన్య, టిడిపి నేత చంద్రు వీర్రాజు చౌదరి, చవాకుల నారాయణమూర్తి, చిక్కాల దొరబాబు, అన్యం శ్రీరామచంద్రమూర్తి,కొండమూరి సత్యనారాయణ,యాళ్ళ బుల్లబ్బాయి,కోమలి వెంకటరమణ,గరగ కొండలరావు,కోటిపల్లి లక్ష్మణ్,వాసిరెడ్డి శ్రీను,పంపన కోదండపాణి,గుంటముక్కల మహేంద్ర కుమార్ , నల్లమిల్లి రామారెడ్డి,కాజులూరు తహసిల్దార్ ఠాగూర్, కాజులూరు మండల వ్యవసాయ అధికారి వి. అశోక్, పలువురు అధికారులు, కూటమి పార్టీ నాయకులు తదితరులున్నారు.





## సమన్వయంతో తుఫాను సహాయక చర్యలు

**ప్రాణనష్టాన్ని తగ్గించాం.. ప్రజలకు భరోసా కల్పించాం.**

**పునరావాస శిబిరాల్లో ఉన్నవారికి ఆర్థిక సహాయం, నిత్యవసరాలు**

**మంత్రి వాసంశెట్టి సుభాష్.**



రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపు, వాతావరణ శాఖ హెచ్చరికలు, వెరసి అధికార యంత్రాంగం సమన్వయంతో మొంథా తుఫాన్ ను సమర్థవంతంగా ఎదుర్కొన్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఓదూరు గ్రామంలో తుఫానుకు నేలవారిన పంట పొలాలను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. తుఫాను పట్ల వాతావరణ శాఖ ముందే హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేయడం ద్వారా ప్రాణా నష్టం జరగకుండా కాపాడుకున్నాం అన్నారు. తుఫాను ముందస్తు చర్యలతో పాటు, 8 నెలలు దాటిన గర్భిణీ స్త్రీలను హాస్పిటల్స్ లో చేర్చడం, వృద్ధులు పిల్లలు పట్ల ప్రత్యేక శ్రద్ధ, లక్షల మందిని తుఫాను సహాయక శిబిరాల్లో చేర్చి వారికి అన్ని సదుపాయాలు కల్పించడం, 24/7 నిరంతరం సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికార యంత్రాంగం అందరూ పరిస్థితులు సమీక్షిస్తూ జాగ్రత్తలు తీసుకోవడం వల్ల నష్టాన్ని తగ్గించ గలిగామన్నారు. ఇది ఖచ్చితంగా సీఎం చంద్రబాబు నాయుడు లాంటి అత్యంత సమర్ధ నాయకుడు మైక్రో లెవెల్ మేనేజ్మెంట్ చేయగలగడం వల్లనే సాధ్యమైంది అన్నారు. అలాగే పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వారికీ కూటమి ప్రభుత్వం ఒక్కొక్కరికి మూడు వేలు ఆర్థిక సహాయం, 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ ఆయిల్, కేజీ పంచదార, కేజీ బంగాళదుంపలు, కేజీ ఉల్లిపాయలు వంటి నిత్యవసరాలు ఇచ్చేందుకు నిర్ణయించిందన్నారు. తుఫాను కారణంగా పనులు లేని కుటుంబాలకు ఆర్థిక సహాయం ఉపాయోగ కరంగా ఉంటుందన్నారు. అలాగే మత్స్యకారులకు, చేనేత కార్మికులకు 50 కేజీల బియ్యం ఇస్తామని మంత్రి సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పంట నష్టపోయిన ప్రతీ రైతునూ ప్రభుత్వం ఆదుకుంటుంది

**తుఫాను నష్టాన్ని తగ్గించడానికి కృషి చేసిన అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు.**

**క్షేత్రస్థాయి పర్యటనలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**



ప్రజభూమి కొత్తపేట ప్రతినిధి.

కొత్తపేట – మొంథా తుఫాను వల్ల నష్టపోయిన ప్రతీ రైతునూ కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. బుధవారం ఆయన కొత్తపేట మండలం రామనూతిమెరక, రావులపాలెం మండలం ఈతకోట, అలమూరు మండలం పెనికేరుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి తుఫాను వల్ల దెబ్బతిన్న వరి పొలాలను, అరటి పంటను పరిశీలించారు. కొత్తపేట నియోజకవర్గంలో తుఫాను ప్రభావంతో పలు చోట్ల చెట్లు పడిపోవడం, విద్యుత్ స్తంభాలు నేలకొరగడం జరిగిందన్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టి విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం జరిగిందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముప్పు తప్పిందన్నారు. పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న కుటుంబాలకు రూ.3వేల చొప్పున అందించడం జరుగుతుందన్నారు. వేగంగా వీచిన గాలుల ప్రభావంతో నియోజకవర్గంలో ఎక్కువగా వరి పొలాలు నేలకొరిగాయని, అరటి పంట దెబ్బతిందన్నారు. మరో 15 నుంచి నెల రోజుల్లో పంట చేతికొచ్చే దశలో తుఫాను రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వారిని ఆదుకుంటుందని తెలిపారు. వరి ఎకరానికి రూ.8వేలు, అరటి పంటకు ఎకరానికి రూ.14వేలు, కూరగాయల పంటలకు ఎకరాకు రూ.10వేలు నష్ట పరిహారంగా ఇప్పటికే ప్రకటించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతో ప్రమాదం తప్పిందన్నారు. ఇందుకు విశేషంగా కృషిచేసిన ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలియజేశారు. విపత్తు నిర్వహణలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దార్శనికత, ముందుచూపు, విజన్ అక్కరకు వచ్చాయని కొనియాడారు. ఆయన తీసుకున్న చొరవతో, ముందస్తు జాగ్రత్త చర్యలతో నష్టం పెద్దగా లేకుండా బయటపడటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడి, హార్టికల్చర్ అధికారులు, ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, కంఠంశెట్టి శ్రీనివాస్, ముత్యాల బాబ్జి, గనిశెట్టి వీరేష్, కొప్పిశెట్టి ప్రసాద్, యల్లమెల్లి జగన్మోహన్, యర్రంశెట్టి బుజ్జి, కాసా సాగర్, జక్కంపూడి బాలాజీ, చిన్నం శ్రీనివాసరెడ్డి, పెచ్చేటి చిన్నారావు గొడవర్తి బాబీ, కోన శ్రీనివాస్, గొడవర్తి భాస్కరరావు, వైట్ల రామారావు, శీలం వెంకటరమణ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేలకు ఒరిగిన భారీ వృక్షాలు

### నిలిచిపోయిన విద్యుత్ సరఫరా- ట్రాఫిక్కు అంతరాయం



యు.కొత్తపల్లి ప్రజా భూమి

మొంథా తుఫాను ప్రభావంతో తీరం దాటే సమయంలో మంగళవారం అర్ధరాత్రి ఉప్పాడ లో ఈదురు గాలులు కుండపోత వర్షానికి పలు చెట్లు విద్యుత్ వైర్లపై నేలకు వరగడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది అమీనాబాద్ పెట్రోల్ బంక్ సమీపం వద్ద ఉన్న బీచ్ రోడ్ లో రెండు భారీ వృక్షాలు అర్ధరాత్రి వీచిన ఈదురు గాలులకు నేలకు ఒరిగే దీంతో విద్యుత్ స్తంభాలు వైర్లు తెగి రోడ్డు మీద పడడంతో బీచ్ రోడ్ లో ట్రాఫిక్కు అంతరాయం కలిగింది ఆర్ అండ్ బి విద్యుత్ శాఖ అధికారులు, చెట్లను వైర్లను యుద్ధ ప్రాతిపదికన తొలగించే పనిలో నిమగ్నమయ్యారు బుధవారం కూడా అలల తీవ్రత ఎక్కువగా ఉన్నాయి

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో తుమ్మలపల్లి రమేష్ విస్తృత పర్యటన

**శృంగారాయుని పాలెం, ఎస్.తిమ్మాపురం గ్రామాలలో పునరావాస ప్రాంతాలలో భోజన ఏర్పాట్లు, వసతి ఏర్పాట్లు ను పరిశీలించిన రమేష్.**





ప్రజాభూమిప్రతినిధి .జగ్గంపేట.

ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జనసేనపార్టీ ఇంఛార్జి తుమ్మలపల్లిరమేష్ మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో గత మూడు రోజులుగా విస్తృతంగా పర్యటించి సహాయ కార్యక్ర మాలను పర్యవేక్షిచారు. ఈ రోజు శృంగారాయుని పాలెం, .ఎస్ తిమ్మాపురంగ్రామాలలో ఏర్పాటుచేసిన తుఫాను పునరావస కేంద్రాలను సందర్శించి ప్రభుత్వం బాధితులకు పునరావస కేంద్రాలకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించడంతోపాటు సౌకర్యాలు కల్పనలో అలసత్వం లేకుండా అధికారులతో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పట్టు చంటిబాబు, ఎంపీటీసీ గరగ గోవింద్ జగ్గంపేట నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ అరినే రాజేష్, కుంచె,రాజు,వీరవరం సొసైటీ డైరెక్ట్ మడుగుల బాబ్జి, కరణం పెద్దకాపు, అడపా గంగాధర్, బొజ్జపు శ్రీను,పుణ్యమాంతుల శ్రీను,గొడే బాల, గౌతు వీరబాబు, అలమల్ల నాగు,అలమల్ల పెద్ద వెంకన్న, మాజిఎంపీటీసీ, బొజ్జపు నాగేశ్వరావు, శృంగారాయుని పాలెం సచివాలయం స్టాప్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించేందుకు వెళ్లిన ఎంపీ సానా సతీష్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



ప్రజాభూమి ప్రతినిధి .జగ్గంపేట.

జగ్గంపేట. స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ చేరుకుని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ , జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జగ్గంపేట పార్టీ కార్యాలయంలో జగ్గంపేట నియోజకవర్గంలో వరదల వల్ల నష్టపోయిన రైతులు, ప్రజల వివరాలు తెలుసుకుని ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్య ప్రభ ఎస్వీ ఎస్ అప్పలరాజు, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, తోట గాంధీ, జీనుమణి బాబు, కొత్త కొండబాబు, వీరం రెడ్డి కాశిబాబు, పైడిపాల సూరిబాబు, జాస్తి వసంత్, భూపాలపట్నం ప్రసాద్, అనుకుల శ్రీకాంత్, తోట గాంధీ, కొంద్రుతూ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పేరాయి చెరువు పునరావాస కేంద్రంలో భోజన వసతి కల్పించిన టిడిపి నాయకులు

ఉప్పలగుప్తం ప్రజాభూమి ప్రతినిధి

అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం పేరాయిచెరువు పునరావాస కేంద్రం లో భోజన వసతి కార్యక్రమం లో పాల్గొన్న టీడీపీ నాయకులు.క్లస్టర్ ఇంచార్జీ మధుర నరసింహమూర్తి, ఎక్స్ సర్పంచ్ పెయ్యల దుర్గా రావు,బూత్ కన్వీనర్ గెడ్డం మోహన్,నీటిసంగం డైరెక్టర్ మధుర శ్రీను,మండల ఎస్సీ సెల్ చైర్మన్ మధుర ప్రతాప్, ఎక్స్ ఎంపీటీసీ మధుర సత్యనారాయణ,నీటిసంగం డైరెక్టర్ పెయ్యల చిట్టిబాబు,పెయ్యల చంటి,పాలు శ్రీను,నిమ్మితి రాజు,జల్లి మురళి మోహన్, కొల్లు సురేష్,పెయ్యల నాగేశ్వర రావు మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఉచిత కంటి వైద్య శిబిరంను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి : శిలా నాగేంద్ర

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉచిత కంటి వైద్య శిబిరం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు శిలా నాగేంద్ర పేర్కొన్నారు. ప్రెసిడెంట్ నాగేంద్ర మాట్లాడుతూ.. నేత్ర జ్యోతి కంటి ఆసుపత్రి బెంగళూరు( బెంగళూరు వెస్ట్ లయన్స్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి) వారు మరియు యువర్స్ ఫౌండేషన్ సంయుక్తంగా నవంబర్ 2వ తేదీ ఆదివారం ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల నందు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంట వరకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నారు. ఈ శిబిరానికి దాతలు కీ.శే. శ్రీమతి గంజికుంట విజయలక్ష్మి భర్త కీ.శే. గంజికుంట రంగనాయకులు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కుమారుడు గంజికుంట శ్రీధర్ బాబు - బ్రదర్స్ మరియు కుటుంబ సభ్యులు వారి సహాయ సహకారాలకు శిబిరం నిర్వహించబడును. ఉచిత కంటి వైద్యం యొక్క కరపత్రాలను పట్టణంలోని స్వాతి క్లినిక్ నందు విడుదల చేశారు. ఈ శిబిరమునకు విచ్చేయు వారు ఆధార్ కార్డు జిరాక్స్, రెండు రేషన్ కార్డు లేదా ఓటర్ గుర్తింపు కార్డు, ఏదైనా రెండు జిరాక్స్ కాపీలు, ఒక సెల్ నెంబర్ తప్పనిసరిగా తీసుకొనిరావలెను. ఆపరేషన్ చేయించుకున్న వారికి కంటి అద్దాలు ఉచితంగా అందజేస్తారు. ఈ కరపత్రం విడుదలకు యువర్స్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ శిలా నాగేంద్ర, సెక్రటరీ ఆర్ జయరాం, జాయింట్ సెక్రెటరీ గర్రే రమేష్ బాబు , పి.ఆర్.ఓ సి.రాధాకృష్ణ, క్యాంపు చైర్మన్ వంక దారి రామచంద్ర గుప్తా, డాక్టర్ బి వి సుబ్బారావు , వై కే శ్రీనివాసులు, కే. కోటేశ్వరరావు, బండ్లపల్లి రంగనాథ్, కేతా లోకేష్, బండి నాగేంద్ర, వి.నాగార్జున పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-ఉపకారాగారాన్ని తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న రిమాండ్ ఖైదీలకు అందించే ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి రాజశేఖర్ సూచించారు. బుధవారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకారాకారంలో ఎంతమంది ఖైదీలు ఉన్నారు, ఏ ఏ కేసుల్లో నిందితులుగా ఉన్నారు, న్యాయవాదులు ఉన్నారా, లేదా, బెయిల్ మంజూరయిందా అన్న విషయాలను నేరుగా రిమాండ్ ఖైదీలతో అడిగి





తెలుసుకున్నారు. అదేవిధంగా వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారా, ఖైదీల పట్ల ఉపకారగాల సిబ్బంది ప్రవర్తన తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. కొంత మందికి బెయిల్ మంజూరైనా జామీను దారులు లేకపోవడంతో విడుదల కాలేకపోతున్నారని ఉపకారాగార అధికారి హనుమన్న న్యాయమూర్తి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ, క్షణికావేశంలో తప్పులు చేసి జైలుకు రావడం వల్ల కుటుంబ గౌరవ మర్యాదలు దెబ్బతింటాయన్నారు. దీనికి తోడు ఆర్థికంగా కూడా ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని తెలిపారు. న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని రిమాండ్ ఖైదీలు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి త్వరితగతిన న్యాయవాదులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం న్యాయమూర్తి ఆహార పదార్థాల తయారీ కోసం సరఫరా అయిన నిత్యవసరాలను పరిశీలించారు. అలాగే వంటగది, ఉచిత న్యాయ సహాయ గది, ఫిర్యాదుల పెట్టె, శుద్ధ జల ప్లాంట్ తదితర వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పార్వతి, లో క్ అదాలత్ సిబ్బంది హేమావతి, రాజు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పిఏబిఆర్ కుడి కాలువ కింద చివరి చెరువు వరకు నీరందాలి

**-అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ సూచన**
**-క్యాంప్ కార్యాలయంలో పీఏబిఆర్ అధికారులతో సమావేశం**
**-హంద్రీనీవా నుంచి లింక్ కాలువ గురించి ప్రతిపాదనలు సిద్ధం చేయండి**
**-కాలువ పరిధిలో పంటలు సాగు చేసిన రైతులు నష్టపోకూడదన్న సునీత**

ప్రజాభూమి, ధర్మవరం



పిఏబిఆర్ కుడి కాలువ కింద ఈసారి చివరి చెరువుకు కూడా నీరు అందించాలని అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. అనంతపురంలోని తమ క్యాంప్ కార్యాలయంలో పీఏబిఆర్ జలాశయం ఎస్ఈ, ఈఈ, ఏఈ తదితరులతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సారి జలాశయంలోకి నీరు ఎంత మేర రావచ్చు.. ఎన్ని చెరువులకు నీరు అందించవచ్చన్నది ఆరా తీశారు. కుడికాలువ పరిధిలో రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలు ఉన్న నేపథ్యంలో దానిపై సుదీర్ఘంగా చర్చించారు. తాడిమర్రి మండలంలోని చివరి చెరువు వరకు ఈసారి నీరందాలన్నారు. ప్రతి సారి నీరు వస్తుందన్న ఆశతో రైతులు పంటలు సాగు చేసి నష్టపోతున్నారన్నారు. లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలకు నీరు అందక నష్టపోవడం సరికాదన్నారు. రైతులకు ఈసారి కచ్చితంగా నీరు అందిస్తామని చెప్పామని.. ఎట్టి పరిస్థితుల్లో నీరు అందించి తీరాలన్నారు. సుమారు 115కిలోమీటర్ల మేర కాలువ ఉన్న నేపథ్యంలో నీరు సరిపోకపోతే.. ఈ కాలువకు సమీపంలో హంద్రీ-నీవా కాలువ ఉంటుందన్నారు. అక్కడి నుంచి లింక్ కాలువ ఏర్పాటు చేస్తే కింది ప్రాంతాలకు నీరు అందించవచ్చన్నారు. ఆ దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ సూచించారు.

## హేతుబద్ధీకరణ లేనట్లేనా..?

- రేషన్ డీలర్లు, కార్డుదారులకు తప్పని పాట్లు
- గుంతకల్లు అర్బన్, రూరల్ పరిధిలో మొత్తం రేషన్ దుకాణాలు 109
- సరఫరా చేస్తున్న బియ్యం: 700 మెట్రిక్ టన్నులు

ప్రజా భూమి, గుంతకల్లు ప్రతినిధి:

గుంతకల్లు అర్బన్, రూరల్ పరిధిలో మొత్తం 109 చౌక దుకాణాలు ఉన్నాయి. వీటి పరిధిలో 47 వేల పైచిలుకు రేషన్ కార్డులు ఉన్నాయి. 109 చౌక దుకాణాలలో కేవలం 64 దుకాణాలకు మాత్రమే వాస్తవంగా రేషన్ డీలర్లు ఉన్నారు. మిగిలినవన్నీ స్వయం సహాయక గ్రూపుల ఆధ్వర్యంలో నడుపుతున్నవే. గత ఏడాది సెప్టెంబరులో చౌక ధరల దుకాణాల హేతుబద్ధీకరణకు పౌరసరఫరాల శాఖ అధికారులు కసరత్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని దుకాణాలకు చాలా తక్కువ సంఖ్యలో కార్డులు ఉండడంతో పాటు మరికొన్నింటిలో 800 నుంచి 1,500 వరకు కార్డులు ఉన్నట్లు గుర్తించారు. ప్రతి దుకాణం దారుడకి సమానంగా కార్డులు ఉండేలా హేతుబద్ధీకరణ ప్రక్రియ ప్రారంభించారు. గుంతకల్లు అర్బన్, రూరల్ పరిధిలో ఆయా దుకాణాలకు ప్రతినెలా 700 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నారు.

**800 రేషన్ కార్డులు దాటితే:** 800 రేషన్ కార్డులు దాటిన దుకాణాలను విభజించి అదనంగా కొత్త దుకాణాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఉన్న చౌక దుకాణాల్లో 55 దుకాణాలు డ్వాక్రా మహిళలు నిర్వహిస్తున్నారు. శాశ్వత డీలర్ల నియామకానికి చేపట్టిన చర్యలు మధ్యలోనే నిలిచిపోయాయి. డీలర్ల నియామకానికి పరీక్షల తేదీలు ప్రకటించిన అనంతరం కొందరు డీలర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ఈ పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్తంగా తయారైన ప్రజా పంపిణీ వ్యవస్థ ఇప్పటికీ గాడిన పడలేదు. గుంతకల్లు అర్బన్, రూరల్ పరిధిలో చౌక దుకాణాల హేతుబద్ధీకరణ, కొత్త దుకాణాల ఏర్పాటు ప్రక్రియ ముందుకు సాగడం లేదు. చాలా చోట్ల డీలర్ల ఖాళీలు భర్తీ కాక ఇన్చార్జిలతోనే నడుస్తున్నాయి. మరికొన్ని తాత్కాలిక ఉత్తర్వులతో నడుస్తున్నాయి. కూటమి ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రక్షాళనలో భాగంగా ఎండీయు వ్యవస్థను రద్దు చేసింది. ప్రభుత్వ చౌక దుకాణాల వద్దనే సరుకులు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టి దూర ప్రాంతాల నుంచి ప్రజలు సరుకుల కోసం వచ్చి నానా అవస్థలు పడాల్సి వస్తోంది.

**ఆదేశాలు రాలేదు:** నూతన దుకాణాల ఏర్పాటుకు సంబంధించి ప్రస్తుతం ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలు రాలేదని గుంతకల్లు సివిస్ డిటి సుబ్బలక్ష్మి తెలిపారు. ఈ మేరకు ఆమె బుధవారం 'ప్రజాభూమి' ప్రతినిధితో మాట్లాడారు. ప్రస్తుతం ప్రజలకు ఇబ్బంది లేకుండా నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు.

## "అనంత" జీజీహెచ్ ను త్వరలో 1200 పడకల ఆసుపత్రిగా మారుస్తాం

- ప్రభుత్వాసుపత్రిలో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకస్మిక తనిఖీలు
- ఓపీ చీటీలు ఇవ్వడం దగ్గర నుంచి ప్రతి విభాగం తనిఖీ
- వైద్యులు సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవన్న ఎమ్మెల్యే
- సిబ్బంది ఎక్కడైనా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సస్పెన్షన్ తప్పదని హెచ్చరిక



ప్రజాభూమి, అనంతపురము

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలో 1200 పడకల ఆసుపత్రిగా మారుస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అలాగే ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. బుధవారం ఉదయం ఎమ్మెల్యే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి స్లిప్పులు ఇచ్చే గదుల దగ్గర నుంచి తనిఖీని ప్రారంభించి, అన్ని విభాగాలను పరిశీలించారు. ప్రతి ఓపీని, వార్డులను, ఫార్మసీను కూడా పరిశీలించారు. రోగులతో మాట్లాడి అక్కడ అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. చాలా విభాగాల్లో 9:30 అయినా వైద్యులు రాకపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎందుకు ఇంత సమయమైనా వైద్యులు రావడం లేదు? ఎంతవరకు ఓపి నడుస్తుంది? అన్న అంశాలపై సూపరింటెండెంట్ తో మాట్లాడారు. మరోసారి వైద్యులు



ఇలా సమయపాలన పాటించకపోతే చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు. అలాగే ఆసుపత్రిలో ఎంత మంది ఇన్ పేషెంట్లు ఉన్నారు.. ప్రతిరోజు ఔట్ పేషెంట్లు ఎంత వరకు వస్తున్నారన్నది కూడా తెలుసుకున్నారు. అక్కడున్న సౌకర్యాలపై కూడా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు సంతృప్తికరంగా ఉన్నప్పటికీ.. గత 20 ఏళ్ల నుంచి ప్రభుత్వాసుపత్రి 560 పడకలగా మాత్రమే ఉండటం వలన ఇబ్బందులు వస్తున్నాయన్నారు. ప్రతిరోజు ఔట్ పేషెంట్లు 2000 నుంచి 2500 మంది వరకు ఉన్నారని.. అలాగే ఇన్ పేషెంట్లు 1200 మంది వరకు వస్తున్నారన్నారు. ప్రస్తుతం ఆసుపత్రికి వచ్చే బడ్జెట్, వైద్యులు, సిబ్బంది, సౌకర్యాలు చాలడం లేదన్నారు. ఇదే అంశాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో కూడా చర్చించామని, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. త్వరలోనే 1200 పడకల ఆసుపత్రిగా మారుస్తామని స్పష్టం చేశారు. సిబ్బంది ఎక్కడైనా రోగుల వద్ద నుంచి డబ్బులు తీసుకున్నా, విధుల్లో నిర్లక్ష్యం వహించినా, వైద్యులు సమయపాలన పాటించకపోయినా గట్టి చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఆర్ఎంఓ హేమలత, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోనంకి గంగారాం, రత్నమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ భవన్ లో కారుణ్య నియామకాల పత్రాలను అందజేసిన: జిల్లా కలెక్టర్

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి





ప్రభుత్వం, ప్రజల కోసం ఎలాంటి భయం, పక్షపాతం లేకుండా బాగా పని చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో అభ్యర్థులకు కారుణ్య నియామకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 78 మంది దరఖాస్తుదారులకు కారుణ్య నియామకాల పత్రాలను జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కారుణ్య నియామకాల కింద మొత్తం 78 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. కారుణ్య నియమాకాలు





చాలా కాలం నుంచి పెండింగ్ ఉన్నాయని, గత ఒకటిన్నర నెల రోజుల నుంచి ప్రత్యేక డ్రైవ్‌గా దీన్ని పూర్తి చేయాలని నిర్ణయం తీసుకొని ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లామన్నారు. కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, ఏ సెక్షన్ సూపరింటెండెంట్, డిఆర్ఓ, సిబ్బంది కారుణ్య నియామకాల అంశంపై కూర్చుని బాగా పనిచేశారని, వారందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ సర్వీసులో పనిచేయాలన్న అవకాశం తక్కువ మందికి దొరుకుతుందని, ఉద్యోగంలో రకరకాల ఇబ్బందులు రావచ్చని, ఒత్తిడిలు కూడా వస్తాయని, అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం బాగా పని చేయాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, క్షేత్రస్థాయిలో సిబ్బంది పనిచేసి ఫైల్ పంపిస్తేనే ఉన్నత స్థాయిలో ఆమోదం లభిస్తుందన్నారు. రకరకాల శాఖల్లో ఉద్యోగాలు పొందిన వారు మంచిగా పని చేయాలని, ప్రజలకు చేయగలిగిన లబ్ధి కలిగించాలని, అందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, ఏవో కార్యాలయం అధికారులు, అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 16 నెలల్లోనే అభివృద్ధి చేసి చూపించాం

- గత ఐదేళ్లలో జరగని పనులను చేశాం : ఎమ్మెల్యే దగ్గుపాటి
- నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో ఎంపీ అంబికాతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే
- కార్పొరేటర్లు లేవనెత్తిన పలు అంశాలపై కౌన్సిల్లో చర్చ
- పలు సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే.. పరిష్కరిస్తామని హామీ



ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనంతపురం నగరంలో గత ఐదేళ్లలో జరగని పనులను ఈ 16 నెలల్లో చేశామని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. బుధవారం నగరంలోని నగర పాలక సంస్థలో మేయర్ వసీం అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో స్థానిక ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనేక అంశాలపై ప్రతిపక్ష సభ్యులు పలు అంశాలపై ప్రశ్నలు లేవనెత్తారు. అనంతలో అభివృద్ధి మారేడు కాయ చందంగా ఉందని ప్రతిపక్ష సభ్యులు మండిపడ్డారు. అలాగే, లీగల్ అడ్వైజర్ నియామకం అడ్డగోలుగా జరిగిందంటూ సీపీఎం నాయకులు ఆందోళన



చేయగా, ప్రభుత్వ ఆదేశాలు, నియమ నిబంధనల మేరకు లీగల్ అడ్వైజర్ను నియమించామని కమిషనర్ బాలస్వామి తెలిపారు. ఈ నేపథ్యంలో కౌన్సిల్ సమావేశం కొంతసేపు రసాభాసగా మారి గందరగోళం నెలకొంది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, తాము ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు అనంతపురం నగరాన్ని అభివృద్ధి దిశలో తీసుకెళ్తున్నామని అన్నారు. ఈ క్రమంలో గత 30 ఏళ్లుగా సమస్యగా ఉన్న డంపింగ్ యార్డులో చెత్త లేకుండా చేస్తున్నామన్నారు. "నవంబర్ 2 నాటికి ఇది పూర్తి కావాల్సి ఉంది.. వర్షాల కారణంగా ఆలస్యమైంది" అని ఎమ్మెల్యే తెలిపారు. డిసెంబర్ చివరి నాటికి ఇక్కడ చెత్త కనిపించకుండా చేస్తామన్నారు. అలాగే ఇక్కడ ప్రాసెసింగ్ యూనిట్, పార్కు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సీసీరోడ్లు, డ్రైనేజీలు, టాయిలెట్ బాక్సులు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మిస్తామని, వీటిలో కొన్ని థర్డ్ పార్టీకి ఇచ్చి.. కేంద్రం నుంచి నిధులు తీసుకొస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న 80 అడుగుల రోడ్డు, రుద్రంపేట రోడ్లను వేశామని, గతంలో అధ్వాన్నంగా డ్రైనేజీ వ్యవస్థలో పూర్తిగా మార్పు తెచ్చామని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. గతం కన్నా ఎక్కువ వర్షం వచ్చినా.. కాలనీల్లో నీరు రాకుండా నియంత్రించామని, రుద్రంపేటలో ముంపు ప్రాంతానికి శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన చాలా చోట్ల మున్సిపల్ స్థలాలు ఆక్రమణలకు గురయ్యాయన్నారు. నడిమివంక, మరువ వంక పై నిర్మించిన ఆక్రమణలు తొలగిస్తామన్నారు. అన్ని సమస్యలు పరిష్కరించే విధంగా ప్రణాళికలు చేస్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సభాముఖంగా పేర్కొన్నారు. కాగా, అనంతపురం నగర అభివృద్ధికి తన వంతు సహకరిస్తానని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

గురువారం 30 అక్టోబర్ 2025

# మన పిల్లల భవిష్యత్తు కోసంప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం కాకుండా కాపాడుకుందాం

## అయిదవ వార్డులో కోటి సంతకాల సేకరణ-రచ్చబండ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని జండా మాను వీధి 5వ వార్డు నందు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేక రణ కార్యక్రమం పులివెందల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి అధ్యక్షతన, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కడియాల లక్ష్మీనారాయణ, వార్డు కౌన్సిలర్ ఖాదర్, పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి , పట్టణ ఉపాధ్యక్షు డు కౌన్సిలర్ పార్లపల్లె కిషోర్, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ నూరుల్లా, వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి వారితో ముఖాముఖిగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కోటి సంతకాల సేకరణ ప్రజాదారణ ఎంతో విశిష్ట లభించిందని వారన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తే ప్రజలకు తీవ్రమైన నష్టాలు కలుగుతాయి ప్రజలకు వివరించారు. పేద మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యను పొందే అవకాశం కోల్పోతారు అన్నారు. ఆసుపత్రుల్లో చికిత్స ఖరీదుగా మారి సాధారణ ప్రజలకు వైద్యం అందకపోవచ్చు అని తెలిపారు. పల్లెల ప్రజలకు ఆరోగ్య సేవలు దూరమవుతాయి అన్నారు. ప్రభుత్వ వైద్య సిబ్బంది ఉద్యోగ భద్రత దెబ్బతిం టుంది అని తెలిపారు. అంతేకాక ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వ నియంత్రణ తగ్గిపోవడం వల్ల సమాజం మొత్తానికి నష్టం జరుగుతుంది అన్నారు. అందుకే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకుండా కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని తెలిపారు. ఇంటింటికి వెళ్లి ప్రైవేటీకరణ గురించి తెలియజేస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.



ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ ఓతూరు రసూల్, కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, తోటంశెట్టి హరి, పట్టణ ముస్లిం నాయకుడు షబ్బీర్,ధర్మకర్త ఖాదర్ భాషా, షఫీ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ తీవ్రతకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

## -బద్వేల్ వైసిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ్ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :

బద్వేల్ నియోజవర్గంలో తుఫాన్ కారణంగా వేల ఎకరాలు సాగు చేసుకుంటున్న రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని బద్వేల్ నియోజకవర్గం వైయస్.ఆర్.సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి డిమాండ్ చేశారు. ఆయన బుధవారం కాశినాయన మండలంలోని చిన్నాయపల్లె, కోడిగుడ్లపాడు గ్రామాల్లో పర్యటించి నష్టపోయిన ఉల్లి రైతుల పొలాల్లోకి వెళ్లి వారి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత వ్యవసాయ అధికారికి ఫోన్ చేసి తక్షణమే రైతులను ప్రభుత్వం ద్వారా ఆదుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతులు లక్షల్లో అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారని ఈ వర్షం కారణంగా పూర్తిస్థాయిలో పంటలు మొత్తం నీటి పాలు కావడం బాధాకరమన్నారు. ఉల్లికి అయితే కనీస గిట్టుబాటు ధర లేక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. తాళి బొట్లను సైతం



బ్యాంకుల్లో పెట్టి రుణాలు తెచ్చుకొని పంటల కోసం పెట్టుబడులు పెట్టారని వర్షం కారణంగా పంటలు మొత్తం నేలమట్టం కావడంతో రైతుల పరిస్థితి ఘోరమైన స్థితిలో ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి నేరుగా ప్రభుత్వం ద్వారా ఇన్సూరెన్సులు చెల్లించి రైతులకు తక్షణ సహాయ సహకారాలు అందించే వారిని ప్రస్తుత ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇన్సూరెన్సులు చెల్లించలేదని ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వంలో రైతుల కోసం నిరంతరం రైతు భరోసా కేంద్రాలలో అన్ని సౌకర్యాలు అందించే వారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల పరిస్థితి చాలా దీనంగా ఉందన్నారు కనీసం వారిని పట్టించుకునే వారు లేరన్నారు. తక్షణమే నష్టపోయిన రైతులను ఆదుకోకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోరాటానికి సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఆయనతోపాటు ఎంపీటీసీ, సర్పంచ్ జయరావు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

## పిబిసి రిజర్వాయర్ గేట్లు ఎత్తిన హెచ్ ఎల్ సి చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి

ప్రజాభూమి పులివెందుల(లింగాల)



మొంథా తుఫాను ముప్పు భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో, తక్షణ ముందుజాగ్రత్త చర్యగా పార్నపల్లె వద్ద ఉన్న పీబీసీ రిజర్వాయర్ గేట్లను బుధవారం హెచ్.ఎల్.సి చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి గేట్ల బటన్ ఆన్ చేసి నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ రాబోయే రెండు, మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించినందున, రిజర్వాయర్‌కు వరద ఉధృతి పెరిగే ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకునిగేట్లు ఎత్తడం జరిగిందన్నారు.మొంథా తుఫాను కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజల భద్రతే మా ప్రథమ కర్తవ్యం,భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో, ముందుజాగ్రత్తగా గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయడం జరిగింది అన్నారు. వరద ఉధృతి ఇంకా పెరిగే అవకాశం ఉన్నందున, అవసరమైతే రిజర్వాయర్ అన్ని గేట్లు ఎత్తివేయ డానికి కూడా సిద్ధంగా ఉన్నాము అన్నారు. రిజర్వా యర్ దిగువ ప్రాంతాలలో నివసించే ప్రజలు, ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని, నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ అధికారులు జారీ చేసే సూచనలను తప్పక పాటించాలి పాటించాలని కోరారు. జలవ నరుల శాఖ అధికారులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఏదైనా ఆపద సమయం ఉంటే వెంటనే అధికారులకు సమాచారం అందజేయాల న్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్, విశ్వనాథ రెడ్డి, ఆర్డీవో చిన్నయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేము సైతం ముందుంటామంటూ వికలాంగులు కూడా ముందుకొస్తున్నారు

ప్రజాభూమి,పులివెందుల



వైకాపా అధినేత మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల మున్సిపాలిటీ 1 వ వార్డ్ జయమ్మ కాలనీ లో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని వైయస్సార్సీపి పులివెందుల నియోజకవర్గ యూత్ కన్వీనర్ రామ్ లక్ష్మణ్ రెడ్డి , మైనార్టీ నాయకులు ఫక్రుద్దీన్ ల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా 1 వార్డ్ జయమ్మ కాలనీ ప్రజలతో మెడికల్ కాలేజీ ప్రైవేటీ కరణ చేస్తే జరిగే నష్టాల గురించి వివరించి వారితో స్వచ్ఛందంగా సంతకాలు చేయించారు.ఈ సంద ర్భంగా రామ్ లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ వికలాంగు లు కూడా మేము జగనన్నకు తోడుగా ఉంటామని ప్రైవేటీకరణను వ్యతిరేకించేందుకు మేము కూడా ముందుకు వస్తామని స్వచ్ఛందంగా వచ్చి వికలాం గులు కూడా సంతకాలు చేస్తున్నారని ఇదేంతో ఆనందదాయకమన్నారు. వైకాపా ప్రభుత్వంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం 17 మెడికల్ కాలేజీలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. 5 మెడికల్ కాలేజీలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురా వడం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వ పాలనలో మిగతా మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుం దన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంత కాల ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సుబ్బయ్య,షరీఫ్ ,రఫీ,మహిళా నాయకురాలు లక్ష్మీ దేవి,గురమ్మా, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ప్రజలు వ్యతిరేకిస్తున్నారు : వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



మెడికల్ కాలేజీ ప్రైవేటీ కరణ కు వ్యతిరే కంగా వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైయస్. అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం15వ వార్డుఎర్రగుడి పల్లెలో చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమంలోకౌన్సిలర్ పురుషో త్తం ,మాజీ కౌన్సిలర్ కోళ్ల భాస్కర్ ,కో ఆప్షన్‌మెంబర్ దాసరి చంద్రమౌళి ,వైసీపీ నాయకులు సూర్యనారాయణ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్ మనోహర్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ , పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు,కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ హాజరై కోటి సంతకాల సేకరణలో పాల్గొని ప్రజలతో సంతకాలు చేయించారు. వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరం చేయడం వల్ల జరిగే అనర్థాలు గురించి ప్రజలకు వివరించా రు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్మించడం జరిగిందన్నారు అందులో 5 పూర్తి కావడం జరిగిందన్నారు వాటికి 50 సీట్లు వచ్చే కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు వెనుక్కి పంపించడం జరిగిందన్నారు. మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తే అడ్డుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ పురుషోత్తం, రెడ్డి సంఘ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి,హరి,వైకాపా నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టండి

## -జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి

ప్రజాభూమి, పులివెందుల (సింహాద్రిపురం)



మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారిని రాజ్యలక్ష్మి తెలిపారు. బుధవారము మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు సమావే శం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ పంచాయతీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి లు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , సర్వే అసిస్టెంట్లు తో స్వామిత్వ పై రివ్యూ నిర్వహించి అలాగే గ్రామాల్లో పారిశుద్ధ్యం ,తాగునీటిపై ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కార్యదర్శులకుఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిన మినుము పంట ప్రభుత్వం ఆదుకోవాలి రైతు ఆవేదన

ప్రజాభూమి పోరుమామిళ్ల :

కాశినాయన మండలం పిట్టిగుంట గ్రామానికి చెందిన రైతు మల్లేశ్వర్ రెడ్డికి చెందిన 7.50 ఎకరాల మినుము పంట వర్షానికి నీట మునిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట చేతికి వచ్చే సమయంలో నీళ్లపాలు కావడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. లక్షల్లో పెట్టుబడులు పెట్టామని పూర్తిస్థాయిలో నీటిపాలు కావడంతో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలనికోరారు. మొంథా తుఫాన్ కారణంగా ముసురు పట్టి కురుస్తున్న వర్షాలకు భూమి, ఇంటి బెస్ మట్టాలు ఊటెత్తి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోంది. కడపజిల్లా కాశినాయన మండలం లోని అమగంపల్లి ఎస్సి కాలనీలో మొంథా తుఫాన్ కారణంగా ముసురు పట్టి కురుస్తున్న వర్షాలకు ఇంటి బెస్ మట్టాలు ఊటెత్తి నీరంతా ఇళ్లలోకి చేరి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది. నల్లని మబ్బులతో ఆకాశం మేఘావృతమై రెండు రోజులుగా జడివాన పట్టుకుంది. ఎడతెగక చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి.అదేవిదంగా పోరుమామిళ్ల -మైదుకూరు ప్రధాన రహదారి పై వంకమర్రి, కేశాపురం గ్రామాల మధ్యన నిర్మాణంలో ఉన్న బ్రిడ్జికి వేసిన అప్రోచ్ రోడ్డు కొట్టుకొని పోవడంతో రాకపోకలు నిలిచి పోయాయి. కాశినాయన మండలం లోని చెన్నవరం దగ్గర సగిలేరు నది పొంగి పొర్లుతున్నాయి. రాకపోకలు నిలిచిపోయాయి. ఇటుకుళ్లపాడు గ్రామంలో పాత మట్టిమిద్దెలు కూలి పోయాయి. కలసపాడు మండలం చెన్నుపల్లిలో రాచ్చేరువుకు వరద నీరు వచ్చి చేరుతుండటంతో రోడ్ల న్నీ జలమయ్యాయి. పంటలు నీట మునిగిపోయాయి. ఎగువ సగిలేరు నది ఉధృతంగా ప్రవహిస్తోంది. అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.



# చెరువుల కింది గ్రామస్థులు అప్రమత్తంగా వుండండి: అప్పర్ సగిలేరు నీటి సంఘం అధ్యక్షులు కొత్తపల్లి చిన్నరంగారెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

తుఫానుతో సగిలేరు ఉగ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో ఎగువ సగిలేరు నీటి సంఘం అధ్యక్షులు కొత్తపల్లి చిన్నరంగారెడ్డి పిడుగుపల్లె , అక్కసిద్ధపల్లె , పెండ్లిమర్రి చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులు నిండి అలుగులు పొర్లుతూ చెరువుల కట్టలను ముంచేత్తో దిశగా వరదనీరు వస్తుందని ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఎగువ సగిలేరు నీటి సంఘం అధ్యక్షులు కొత్తపల్లి చిన్నరంగారెడ్డి సూచించారు. చెరువులకు మరమ్మతులు చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలుగుగంగ అధికారులను ఆయన కోరారు. బద్వేలు నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సహకారంతో త్వరలో చెరువులకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగుపల్లె చెరువు కృష్ణారెడ్డి, రితీష్ రెడ్డి యువసేన నాయకులు గోడి వినోద్ రెడ్డి, తుపాకుల నాగయ్య, నాగార్జున, గుడిమే వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చొరవతో గండిపడ్డ అక్కలరెడ్డిపల్లె చెరువుకు మరమ్మతులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



బద్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చొరవతో పోరుమామిళ్ల మండలం అక్కల్ రెడ్డిపల్లి చెరువుకు గండిపడ్డ విషయం తెలుసుకుని ఆమె స్వయంగా అధికారులతో కలిసి తెగిన చెరువు కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అనుకోని వరదల కారణంగా అధిక వరద నీరు చేరడంతో చెరువు కట్ట తెగిపోయిందని స్థానిక ప్రజలు వివరించారని వరద నీటిని ప్రత్యామ్నాయ మార్గం ద్వారా మళ్లించి జెసిబితో చెరువు కట్టకు పడ్డ గండిని పూడ్చాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఆమె స్వయంగా అక్కడ చేస్తున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న, పోరుమామిళ్ల తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, సంబంధిత అధికారులు రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జనంతో మమేకం - ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ లో బీటెక్ రవి భరోసా

ప్రజాభూమి,పులివెందుల



ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని బీటెక్ రవి అన్నారు. బుధవారం ఆయన టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద



ర్భంగా పులివెందుల నియోజకవర్గం నుండి వచ్చిన ప్రజల నుండి పలు సమస్యలను సావదానంగా విని, వారి చ్చిన అర్జీలను స్వీకరించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను విని సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసు కుని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా ప్రధానధ్యేయం అని ఆయన అన్నా రు. ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వమే అన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇవ్వని హామీలను ఒకటి ఒకటి నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. త్వరలో నిరుద్యోగ భృతి ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుపాకుల రామాంజనేయులు నేత్రదానం

ప్రజాభూమి పులివెందుల(లింగాల)



లింగాల మండలం ఇప్పట్ల గ్రామానికి చెందిన తుపాకుల రామాంజనేయులు (55 సంవత్సరాలు) బుధవారం మరణించడం తో ఆయన కుమారుడు ముని శేఖర్,కుమార్తె ప్రణీత,కోడలు కరిష్మా, అల్లుడు బ్రహ్మయ్యలు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజులకు సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ అరవింద్ తో కలిసి మృతుని గ్రామానికి వెళ్లి వారి స్వగృహం నందు పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి ఎల్ వి ప్రసాద్ నేత్రాలయానికి పంపినట్టు రాజు తెలిపారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ నేత్రదానం చేయడానికి వయసు పరిమితం లేదని, నేత్రదానం చేయాలనే మనసు ఉండి కుటుంబ సభ్యుల అంగీకారం ఉంటే చాలు కావున మనిషి మరణా నంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం వలన అంధత్వం తో బాధ పడుతున్న ఇద్దరు అంధులకు చూపు బృహత్కార్యానికి ప్రతి కుటుంబం అంగీకారం గా ఉండేందుకు నేత్రదానం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన వయసు పరిమితం లేని నేత్రదానం చేసేందుకు 9966509 364 కి సంప్రదించవలసినదిగా ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన రామాంజనేయులు కుటుంబ సభ్యులకు బంధువు లు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# శబరిమలకు ఉచిత బస్సు సౌకర్యం

ప్రజాభూమి, పులివెందుల

అయ్యప్ప మాల ధరించి 41 రోజులు దీక్ష చేపట్టి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు ప్రకాష్ ఫోటో స్టూడియో యజమాని ప్రకాష్ తెలియజేశారు. పులివెందుల నుంచి శబరిమలై సన్నిధానం వరకు ఉచిత బస్సు డిసెంబర్ 11వ తేదీ ఏర్పాటు చేయ డం జరుగుతుందన్నారు. తను ప్రతిఏటా అయ్యప్ప మాల ధరించి శబరిమలై కి వెళ్తానని, ఆర్థిక ఇబ్బందులతో శబరిమల యాత్ర పోలేని భక్తులకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.పులివెందుల నియోజకవర్గం లోని ఎవరైనా ఆర్థికంగా ఇబ్బందిగా ఉన్న అయ్యప్ప స్వామి మాలాధారణ దీక్ష మండల కాలం నందు పూర్తిచేసిన వారికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రకాష్ స్టూడియో లో మీ పేరు నమోదు చేసుకోవాలని మరిన్ని వివరాలకు 9030204094 ఈ నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలని ఆయన కోరారు.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి - సిఐ బాబి

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్



తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని గురువారం నాడు నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి. ఈ సందర్భంగా అర్బన్ సీఐ బాబి మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల సంస్కరణ దినం వారోత్సవాల్లో భాగంగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలియపరిచారు. రక్తదానం చేయడం వలన మన ఆరోగ్యము మెరుగుపడుతుంది. రక్తదానం చేయడం వలన ఎంతో మంచి జీవితానికి వెలుగునిచ్చిన వారము అవుతాము, వారి కుటుంబాన్ని ఆదుకున్నవారంగా ఉంటాము. మనం ఇచ్చే రక్తము ప్లాస్మాసిక్స్ లో కూడా ఉపయోగపడుతుందని ఆయన తెలియపరిచారు. రక్తదానం చేయడం వలన గుండె జబ్బులు రాకుండా ఉంటుంది ఇది ముఖ్యంగా పురుషులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. కొలెస్ట్రాల్ సమస్య నుంచి కూడా మనము తప్పించుకోవచ్చు, రక్తదానం చేయడం వలన చెడు కొలెస్ట్రాల్ కూడా మనకు తగ్గుతాయి అధిక కొవ్వు కూడా ఉండదని తెలియపరిచారు. రక్తదానం చేయడం వలన మన ఆరోగ్యం కూడా బాగుంటుంది కాబట్టి ప్రతి ఒక్కరూ రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుచున్నాను.

## ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు దారులు ఈ -కె వై సి చేయించుకోండి: ఎంపీడీవో వెంకటరత్నం..!

ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:

చంద్రగిరి మండలంలోని, చంద్రగిరి గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం క్రింద ఉన్నటువంటి ఉపాధి కూలీలు జాబ్ కార్డ్ దారులు అందరూ తప్పనిసరిగా ఎంపీడీవో కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్ (క్షేత్ర సహాయకులు) వద్దకు వెళ్లి ఈ –కే వై సీ చేయించుకోవాలని ఎంపీడీవో వెంకటరత్నం తెలియజేశారు. అట్లు చేయించుకొని ఎడల ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్ కార్డుదారులకు ఎటువంటి లబ్ధి చేకూరాలని, అందువలన ప్రతి ఒక్కరూ ఎంపీడీవో కార్యాలయం పని వేళలో వచ్చి ఈ కేవైసీ చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పి భార్గవి, ఏ వో శేఖర్ తదితరులుపాల్గొన్నారు.

## తుంబూరు వద్ద అరుణానది కాజ్ వే ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**- మొంథా తుఫాన్ ప్రభావం వలన తుంబూరు పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్**

**- ప్రతి కుటుంబానికి 3 వేల రూపాయలు, నిత్యావసర నరుకులు అందజేసిన జిల్లా కలెక్టర్ డా ఎన్ వెంకటేశ్వర్**

ప్రజాభూమిప్రతినిధి – నారాయణవనం



మొంథా తుపాన్ కారణంగా దెబ్బతిన్న నారాయణవనం మండలం తుంబూరు వద్ద కాజ్ వే ను, పునరావాస కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ డా ఎన్ వెంకటేశ్వర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుంబూరు గ్రామ ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా కాజ్ వే కు శాశ్వత పరిష్కార దిశగా నిర్మాణం చేపట్టడం జరుగుతుందని గ్రామ ప్రజలకు తెలిపారు. అనంతరం తుంబూరు, వెలుతురు కండ్రిగ గ్రామం లోని ఎస్టీ కాలనీకి చెందిన 16 కుటుంబాలకు సమీప పాఠశాల నందు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అక్కడ వారికి అధికారులు అందిస్తున్న సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.అనంతరం అక్కడే ఉన్న బాదిత కుటుంబాలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వరదల కారణంగా నిరాశ్రయులైన వారికి తక్షణమే మూడు వేల రూపాయల నగదు, నిత్యావసర సరుకులు అయిన 25 కేజీల బియ్యం, ఒక కేజీ కందిపప్పు, చక్కెర, ఉల్లిపాయలు, బంగాళదుంపలు, లీటరు వంటనూనెను అందజేయమని ఆదేశించారన్నారు. ఆ మేరకు అక్కడ నిరాశ్రయం పొందుతున్న వారికి జిల్లా కల్లెక్టర్ స్వయంగా నిత్యావసర సరుకులు మరియు నగదు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ వనం తాసిల్దార్ రోజారాణి, డిప్యూటీ తాసిల్దార్ భాను చందు, ఎంపీడీవో, తుంబూరు సర్పంచ్ నాగూరు, టిడిపి మండల రైతు అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా

### - ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి,
తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలంలోని రఘునాథ రిసార్ట్స్ లోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించి.....ఎదుర్కొంటున్న సమస్యను విన్న ఎమ్మెల్యే .ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తూ ఆయా మండలాలకు సంబంధించిన అధికారులకు అందజేస్తా అని తెలిపారు. సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తా అని తెలిపిన ఎమ్మెల్యే .ఈ కార్యక్రమంలో ప్రజలు ,కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాయలచెరువు ముంపు ప్రాంతాలలో పరిశీలించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

### చెరువులో భూములున్న రైతులకు న్యాయం చేయాలని డిమాండ్







ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండలం రాయల చెరువును పరిశీలించిన చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి.చెరువులో 60శాతం నీరు చేరినట్టు తెలుసుకుని స్థానిక నేతలతో సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం రాయల చెరువు ముంపు రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ .రాయలచెరువులో ఏళ్ల తరబడి నీళ్లు నిల్వ ఉండటంతో పంట సాగు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గత ప్రభుత్వంలో ముంపు రైతులను గుర్తించి నీళ్లు ఉన్నంత కాలం ఏడాదికి ఒక సారి పరిహారం ఇచ్చేలా రెవెన్యూ అధికారులు ద్వారా ఫైళ్లను సిద్ధం చేయడం జరిగింది.ఆ సమయంలో సార్వత్రిక ఎన్నికలు సమీపించడంతో ఆ ఫైళ్లు ముందుకు కదలలేదు. ఎన్నికల సమయంలో రాయల చెరువు ముంపు గ్రామాల ప్రజలకు తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో న్యాయం చేస్తానని ప్రస్తుత ఎమ్మెల్యే పులివర్తి నాని మాట ఇచ్చారు.అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఇచ్చిన మాట తీర్చ లేదు. ప్రభుత్వం స్పందించి ఆ ముంపు రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నా. గతంలో వరదలు వచ్చి రాయల చెరువు కట్ట తెగుతుందంటే అప్పటి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వారం రోజుల పాటు కట్ట పైనే బస చేసి కట్టను బాగు చేశారు. అనుకోకుండా చెరువు కట్ట తెగితే దిగువున ఉన్న గ్రామాల ప్రజలు ముంపునకు గురవ కుండా వారం రోజుల పాటు పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగింది. పశువులకు సరిపడ దాణా ఇవ్వడం జరిగింది, పిల్లలకు వయో వృద్ధులకు పాలు, మందులు ఉచితంగా సరఫరా చేయడం జరిగింది. రాయల చెరువు ముంపుకు గురైన గ్రామాలను ఖాళీ చేయించి రాలేని వారికి హెలికాప్టర్ లో నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది.వరదలతో ఊరు దాటికి బయటకు రాలేక గ్రామాల మధ్యన రాకపోకలకు ఇబ్బంది వేస్తే ఆ ప్రజలకు సాయం చేయడానికి హెలికాప్టర్ ఉపయోగించడం జరిగింది.ఆనాటి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఒట్టి చేతులతో హెలికాప్టర్ ఎక్కి చక్కర్లు కొట్టలేదు .ఆపదలో ఉన్న ప్రజలకు అన్నం పెట్టడానికి హెలికాప్టర్ ఉపయోగించడం జరిగింది.ఇప్పుడు ప్రజలు మీకు అధికారం ఇచ్చారు.. ఎంత సాయం చేస్తున్నారో ప్రజలకు తెలుస్తోంది.మూడు రోజులుగా వర్షంతో ఇబ్బందులు పడుతుంటే ఒక కేజీ బియ్యం ఇచ్చిన పాపాన పోలేదు.. ప్రజలు అంతా గమనిస్తున్నారు. ప్రజలకు అవకాశం వచ్చినపుడు ఏమి చేయాలో చేసి చూపిస్తారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ అధికారి సందీప్ రఘు వంశి





ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం వేమూరు గ్రామంలోని అయ్యప్ప నాయుడు రైతు ప్రకృతి వ్యవసాయ పొలాలను బుధవారం ట్రైనీ ఐఏఎస్ అధికారి సందీప్ రఘువంశి సందర్శించారు. తక్కువ పెట్టుబడితో పలు రకాల పంటలతో నిరంతరం ఉత్పత్తినిస్తూ రైతుకు నిరంతరం ఆదాయం వచ్చేటువంటి ఏటీఎం మోడల్ జరిగిందిజిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి డిపిఎం షణ్ముఖం వివరించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయంలోని ఏటీఎం మోడల్ లో వేసిన ఆకుకూరలు,కూరగాయలు, తీగజాతి పండ్ల మొక్క లను చూపిస్తూ భూమిని తక్కువ దుక్కు, దున్నకుండా పంటలు ఏ విధంగా పండించవచ్చు, భూమిని దున్నకుండా ఉండడం వల్ల 365 రోజులు పచ్చని పంటలతో ఉండడం వల్ల భూమి ఎలా సారవంతమవుతుందో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని చూపిస్తూ వివరించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయంలో ఉన్నటువంటి తొమ్మిది సార్వత్రిక సూత్రాలను చక్రం రూపంలో చూపించి తొమ్మిది సార్వత్రిక సూత్రాల యొక్క ప్రాముఖ్యతను డిపిఎం షణ్ముగం వివరించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయంలో ప్రధానమైనటువంటి ప్రీ మాన్సూన్ డ్రై షోయింగ్ (పీఎండిఎస్) 30 రకాల విత్తనాలతో పంటలను ముందుగా ఏ విధంగా చల్లుకొని పశుగ్రాసంగా వినియోగించి, వాటి వేర్ల ద్వారా భూమి ఏ విధంగా సారవంతం అవుతుంది, భూమిలో దిగుబడి పెరిగే విధానం గురించి పూర్తిస్థాయిలో వివరించడం జరిగింది. బయో ఇన్పుట్స్ సెంటర్ రైతులకు ఏ విధంగా ఉపయోగ పడుతుంది బి ఆర్ సి సెంటర్లో ఉన్నటువంటి కషాయాలు వాడుతున్నటువంటి రైతుల వివరాలను రిజిస్టర్స్ ట్రైనీ ఐఏఎస్ అధికారి విసిట్ చేసి వెరిఫై చేయడం జరిగింది. రైతులు ప్రకృతి వ్యవసాయంలో పండించినటువంటి ఉత్పత్తులను మార్కెటింగ్ ఏ విధంగా చేసుకుంటున్నారు తిరుమల తిరుపతి దేవస్థానానికి బెల్లం, శనగలు సప్లై చేసే విధానం, గ్రీవెన్స్ సమయంలో ప్రభుత్వ ప్రధాన కార్యాలయం దగ్గర ప్రతి సోమవారం పెడుతున్నటువంటి స్టాల్స్, రైతు బజార్లు, వారపు సంతలు, ఆర్గానిక్ మేళలు మొదలగు మార్కెటింగ్ అవకాశాల గురించి కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి ఏ.షణ్ముఖం, తిరుపతి రూరల్ వ్యవసాయ అధికారి సుబ్బారావు , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మధు, మహమ్మద్ హసన్, రైతు అయ్యప్ప నాయుడు, మహిళా రైతులు పాల్గొనడం జరిగింది.






## గుంతల రోడ్డు.. వేదనల యాత్ర..!

### ఏరియా ఆస్పత్రి రోడ్డుపై ప్రజల నరకయాతన- వర్షం పడితే నిలువ నీరు...

### వాహనదారులకు ప్రమాదం...- విద్యార్థులు, రోగుల వేదన తారస్థాయికి!

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

వర్షం పడుతుందంటే చాలూ... పట్టణ ప్రజల గుండెల్లో ధైర్యం కంటే భయం ఎక్కువైపోతోంది. శ్రీకాళహస్తి పట్టణం నుంచి గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ వైపు వెళ్లే రహదారి ఇప్పుడు ప్రజలకు ప్రయాణ మార్గం కాదు శిక్షా మార్గంగా మారిపోయింది. తెలుగుదేశం పార్టీ ఆఫీస్ సర్కిల్ దగ్గర రోడ్డు మొత్తం గుంతలతో నిండిపోయి, వర్షం పడగానే నిలువ నీటి మడుగులు ఏర్పడి ప్రజలు అక్షరాలా నరకయాతన అనుభవిస్తున్నారు...ప్రతిరోజూ ఆ మార్గంలో నడిచే కాలేజీ విద్యార్థులు, రోగులు, వాహనదారులు చెమటలు పట్టిస్తున్నారు. వర్షం తర్వాత దుర్వాసన, దోమల దాడి ప్రజలను మరింత వేధిస్తోంది. అధికారులు పక్కనుండి వెళ్లినా పట్టించుకోని నిర్లక్ష్యం ప్రజలలో ఆగ్రహం రగిలిస్తోంది...

**రండి వివరాలకు వెళ్దాం...**వర్షపు నీటితో గుంతల్లో మురికి నిల్వై దోమలు, పురుగులు విస్తరిస్తున్నాయి. దాంతో పక్కన నడవడమే కష్టంగా మారింది. ఇది పట్టణం మధ్యలో ఉన్న రోడ్డు అనడమే సిగ్గుగా ఉంది. వర్షం పడగానే ఇక్కడి వాసన తట్టుకోలేం అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వాహనదారుల ప్రమాదకర ప్రయాణం...** ఈ రహదారి మీద వాహనాల రాకపోకలు అధికంగా ఉంటాయి. కానీ ఇప్పుడు గుంతల్లో టైర్లు ఇరుక్కుపోవడం, స్లిప్ అవ్వడం, చిన్న ప్రమాదాలు చోటుచేసుకోవడం ప్రతిరోజు జరిగే వ్యవహారంగా మారింది. ముఖ్యంగా కాలేజీ విద్యార్థులు ప్రతిరోజూ ఈ దారిన వెళ్ళాల్సి రావడంతో ఎప్పుడో ఒకప్పుడు ప్రమాదం జరుగుతుందేమోనని భయపడుతున్నారు.

**విద్యార్థులు, రోగుల వేదన...**ఏరియా ఆస్పత్రి, కాలేజీలు ఈ రహదారి మీద ఆధారపడి ఉండటంతో విద్యార్థులు, రోగులు రోజూ ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే రోడ్డు మీద నీరు నిలిచి పాదాచారులు జారిపడుతున్నారు. హాస్పిటల్‌కి వెళ్ళే రహదారి ఇలా ఉంటే మా రోగులు ఎలా వెళ్తారు? అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం... ప్రజల ఆగ్రహం :**ఈ సమస్యపై ప్రజాభూమి గత వారం వార్త రాసినా అధికారులు స్పందించలేదు. ఇప్పుడు వర్షాలు మొదలయ్యాక పరిస్థితి మరింత దయనీయంగా మారింది. మా ఇబ్బందులను ఎప్పటివరకు పట్టించుకోరు? ఇంత పెద్ద పట్టణంలో ఇది ఏ పరిస్థితి? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.





**ఇంకనైనా మేల్కొని చర్యలు తీసుకోండి...:** కనీసం ఇప్పుడు అయినా ఆర్ అండ్ బి అధికారులు తక్షణ చర్యలు తీసుకొని రహదారిని బాగు చేయాలని..ఇక సహించలేం... మా ప్రయాణం ప్రాణహానికి దారి తీస్తుంది. వెంటనే గుంతలు భర్తీ చేయండి అంటూ పట్టణ ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

## సర్వ సభ్య సమావేశం నిర్వహించిన ఎంపీడివో ఉమ మహేశ్వరావు

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

చిట్టమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు బుధవారం నాడు సర్వ సభ్య సమావేశము మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ ఎస్. ఉమా మహేశ్వరరావు అధ్యక్షతన నిర్విహించారు. ఈ సమావేశం నందు ఉమ మహేశ్వరావు మాట్లాడుతూ మండలంలో జరిగిన పురోగతిని అధికారులు వివరించారు. ప్రజల యొక్క సమస్యలను అధికారులకు ప్రజా ప్రతినిధులు తెలిపారు . అధికారులు వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు బద్దిగ వెంకట రమణయ్య , జడ్పీటీసీ చిప్పల వెంకటయ్య , మండల ఉపాధ్యక్షులు రాయపు సుబ్బమ్మ , ఎంపీటీసీలు, సర్పంచ్లు, మండల అధికారులు పాల్గొన్నారు.



# చల్లపాలెం నిరాశ్రయులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

## -జనమాల గురవయ్య డిమాండ్





ప్రజాభూమిప్రతినిధి - శ్రీకాళహస్తిరూరల్

దెబ్బతిన్న ఇండ్ల నిర్మాణ మరమ్మత్తుల కోసం ప్రతి కుటుంబానికి 50వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి. పనులు లేక పస్తులు తో జీవనం సాగిస్తున్న ప్రతి కుటుంబానికి నెలకు కావలసిన నిత్యవసర సరుకులను అందివ్వాలి. తుఫాను ప్రభావం వల్ల గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు కాళహస్తి వాసులు నియోజకవర్గంలో అనేక ప్రాంతాలు లోతట్టు ప్రాంతాల లో నివాసముంటున్న దళిత గిరిజన కాలనీ ప్రజానీకాన్ని ఆదుకోవాలని అంటూ బుధువారం సిపిఎం నాయకులు జనమాల గురవయ్య శ్రీకాళహస్తి మండలం చల్లపాలెం దళిత కాలనిలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన దెబ్బతిన్న ఇండ్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దెబ్బతిన్న రోడ్లు పడిపోయిన ఇండ్లు ఈ అకాల వర్షాల వల్ల పనులు లేక ఉపాధి దొరకక పస్తులతో జీవనం సాగిస్తున్న వారికి భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కొన్ని స్వచ్ఛంద సంస్థల సహకారంతో కొంతమేరకు ఆదుకున్నామని ప్రభుత్వం మరింత ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకోసం ప్రభుత్వం జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి దెబ్బతిన్న ఇండ్ల నిర్మాణ మరమ్మత్తుల కోసం తక్షణ సాయంగా 50 వేల రూపాయలు ప్రతి కుటుంబానికి అందించి అందుకోవాలని కనీసం ఒక నెలకు కావలసిన నిత్యవసర సరుకులను వారికి రేషన్ షాపుల ద్వారా యుద్ధ ప్రాతిపదికను సరుకులు అందివ్వాలని దెబ్బతిన్న రోడ్లు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఆ రకంగా పేద ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కుడిచేడు చంద్రబాబు, కాశీమాల మోహన్, సైదాపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో తుపాన్ నష్ట పరిహార గణన చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్

- పునరవాసా కేంద్రాలలో ఉన్న వారికి నిత్యవసర సరుకులు అందేలా చూడాలి
- శానిటేషన్, స్వచ్ఛమైన తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలి

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

జిల్లాలో తుపాన్ నష్ట పరిహార గణన చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలనీ జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుదవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు ఆర్ డి ఓ లు, మున్సిపల్ కమిషనర్ లు, తాసిల్దార్లు, సంబంధిత శాఖ లైన్ డిపార్ట్మెంట్ అధికారంతో కలిసి జిల్లాలో తుఫాన్ నష్ట పరిహార గణన చర్యల పై జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇతర తుఫాన్ ప్రభావిత జిల్లాల కన్నా తిరుపతి జిల్లాలో తుపాన్ ప్రభావం చాలా తక్కువ శాతం నష్టం నమోదయిందని జిల్లాలో యుద్ధ ప్రాతిపదికను తుఫాన్ నష్ట పరిహార గణన చర్యలు చేపట్టాలని తెలిపారు. తుపాన్ ప్రభావం వలన బురద, చెత్త పేరుకు పోయిన ప్రాంతాల్లో శానిటేషన్ను చేపట్టేలా వెనువెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాటర్ ట్యాంక్ లు శుభ్రం చేయడం పాటు క్లోరినేషన్ చేపట్టాలని తెలిపారు. అవసరమైన చోట వాటర్ ట్యాంక్ లు ద్వారా తాగు నీరు




అందేలా చూడాలన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ప్రతి చోట కూడా మెడికల్ క్యాంపు లు ఏర్పాటు చేయాలని, వారికి మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక జాగ్రత్తలో భాగంగా ఫీవర్ సర్వే నిర్వహించాలన్నారు. నీరు నిల్వ ఉన్నచోట లార్వా ఉత్పత్తి కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. చెరువులు, కాజ్వే లు వద్ద వరద ప్రవాహం తగ్గేవరకు ఇరిగేషన్ శాఖ ఎప్పటికప్పుడుపర్యవేక్షించాలన్నారు. జిల్లాలో అన్ని ట్యాంకులు నిండుకుండలా ఉన్నాయని, రబీ సీజన్ అవసరం మేరకు నీటిని నిలువ చేసుకోవాలని తెలిపారు..తుఫాన్ వలన గుంతలు ఏర్పడిన చోట, ఆర్ అండ్ బి అధికారులు నేషనల్ హైవే వాళ్ళతో సమన్వయం చేసుకొని రోడ్లు నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు అవసరం మేరకు రోడ్లు రిక్వైర్మెంట్ ఉన్న ఎడల ఉపాధి హామీ పథకం కింద వాటిని చేపట్టాల్సి ఉం టుందని తెలిపారు. విద్యుత్తు పునర్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు నిత్యవసర సరుకులు, ప్రతి కుటుంబానికి మూడు వేల రూపాయలు అందించేలా సంబంధిత అధికారులు త్వరత గతిన వారికి అందేలా చూడాలన్నారు. నిత్యవసర సరుకులలో భాగంగా బాధితులకు 25 కేజీల బియ్యం, ఒక కేజీ కందిపప్పు, లీటర్ వంటనూనె, కేజీ ఉల్లిగడ్డలు, కేజీ ఉల్లిపాయలు, కేజీ చక్కర అందించడంతోపాటు పునరావాస కేంద్రాల నుంచి వారి నివాసానికి వెళ్లే వారికి ప్రతి కుటుంబానికి 3 వేల రూపాయలు చొప్పున అందేలా చూడాలన్నారు. పంచాయతీరాజ్, మున్సిపాలిటీ శాఖ వారు సమన్వయంతో శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. తుఫాన్ నష్ట నివారణ చర్యల్లో సచివాలయం సిబ్బంది తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని అన్నారు. వరద ప్రవాహం ఎక్కువ ఉన్న ప్రాంతాలలో బీచ్ లు, చెరువుల దగ్గర ఎవరిని కూడా నాలుగు రోజులు వరకు వెళ్లకుండా రెవెన్యూ శాఖ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ నరసింహులు, తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్, జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి శేషాచలం రాజు తదితరులు పాల్గొన్నారు.

# తుంబూరు వద్ద కాజ్ వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## తుంబూరు వద్ద పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

## ప్రతి కుటుంబానికి 3 వేల రూపాయలు, నిత్యావసర సరుకులు అందజేశారు

ప్రజాభూమి ప్రతినిధి - నారాయణవనం:

నారాయణవనం మండలం తుంబూరు వద్ద మొంథా తుపాన్ కారణంగా దెబ్బతిన్న కాజ్ వే ను, పునరావాస కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుంబూరు గ్రామ ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా కాజ్ వే కు శాశ్వత పరిష్కార దిశగా నిర్మాణం చేపట్టడం జరుగుతుందని గ్రామ ప్రజలకు తెలిపారు. అనంతరం తుంబూరు, వెధర్లకండ్రిగ గ్రామ%శీ% లోని ఎస్టీ కాలనీకి చెందిన 16 కుటుంబాలకు సమీప పాఠశాల నందు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అక్కడ వారికి అధికారులు అందిస్తున్న సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం అక్కడే ఉన్న బాదిత కుటుంబాలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వరదల కారణంగా నిరాశ్రయులైన వారికి తక్షణమే మూడు వేల రూపాయల నగదు, నిత్యావసర సరుకులు అయిన 25 కేజీల బియ్యం, ఒక కేజీ కందిపప్పు, చక్కెర, ఉల్లిపాయలు, బంగాళదుంపలు, లీటరు వంటనూనెను అందజేయమని ఆదేశించారన్నారు. ఆ మేరకు అక్కడ నిరాశ్రయం పొందుతున్న వారికి జిల్లా కల్లెక్టర్ స్వయంగా నిత్యావసర సరుకులు మరియు నగదు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ వనం తాసిల్దార్ రోజారాణి, డిప్యూటీ తాసిల్దార్ భాను చందు, తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో దళిత, గిరిజన గోవిందం ఏర్పాటు చేయాలి

- టీటీడీలో ఎస్సీ ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి
- ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ

ప్రజాభూమిప్రతినిధి - తిరుపతినేరవిభాగం

గత కొద్దిరోజుల క్రితం నూతనంగా బాధ్యతలు చేపట్టిన టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింగల్ ను ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, డాక్టర్ బి. మునీంద్ర నాయక్, వి. రాజ్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిసారు. ఆయనను శాలువతో



సత్కరించి బొకేతో శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈవోతో డీవీఎంసీ సభ్యులు పలు అంశాలను చర్చించడం జరిగిందని అందులో ముఖ్యంగా ప్రవేట్ వ్యక్తుల ఆధీనంలో నడుస్తున్న టీటీడీ కల్యాణ మండపాలను గతంలో లాగా టీటీడీ వారే కల్యాణ మండపాలను నడిపేందుకు కృషి చేయాలని అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ కాలనీలలో ఉచిత మెడికల్ క్యాంపులు టిటిడి ఆధ్వర్యంలో నిర్వహించాలని, టీటీడీలో ఎస్సీ ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, టీటీడీలో అవుట్ సోర్సింగ్ విభాగంలో ఎస్సీ ,ఎస్టీలకు విభాగంలో ప్రాధానత ఇవ్వాలని , టీటీడీ నందు ఉన్న అన్ని షాపింగ్ కాంప్లెక్స్ లల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం షాపులు కేటాయించాలని, టీటీడీలో వివిధ శాఖల్లో పదవి విరమణ పొందాక ఖాళీలు ఏర్పడిన స్థానాలను వెంటనే భర్తీ చేసి ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులకు ఎక్కువ శాతం ఉద్యోగాలల్లో ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు చేపట్టాలని, ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో దళిత, గిరిజన గోవిందం ఏర్పాటు చేయాలని కోరి వినతి పత్రం అందించారు. అందుకు తక్షణమే ఈవో స్పందించి జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వీరబ్రహ్మంకి సమీక్షించి సంబంధిత అంశాలపై చర్య తీసుకోవాలని ఆదేశించారని వారు తెలిపారు.

# నీట మునిగిన వరి పంట పొలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ:

బుచ్చినాయుడు కండ్రిగ, కారనిమిట్ట గ్రామల లోని తుపాన్ ప్రభావం కారణంగా నీట మునిగిన వరి పంట పొలాలను సూళ్లూరుపేట ఆర్ డి ఓ కిరణ్మయి తో



కలిసి పరిశీలించిన అనంతర జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ తుపాను ప్రభావం వరి పైరు కుళ్ళు పోయి నష్టపోయిన రైతులు రైతు సేవా కేంద్రం నందు నమోదు చేసుకున్న వారికి 80 శాత సబ్సిడీతో వరి విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందనీ తెలిపారు. కలుజు కారణంగా పంట పొలాలకు నీరు రావడం జరిగిందన్నారు. నీరు పొలాలకు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతుల అవసరం మేరకు సకాలంలో యూరియా సరఫరా చేయాలని తెలిపారు. రైతుల వరి సాగు విధానం, నీటి పారుదల గురించి వివరంగా రైతులను జిల్లా కలెక్టర్ అడిగి తెలిసికొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారీ షణ్ముగం, తదితరులు పాల్గొన్నారు.



# తలకోన దేవస్థాన పాలకమండలి సమావేశం

ప్రజాభూమిప్రతినిధి:యర్రావారిపాలెం

తలకోన సిద్దేశ్వరస్వామి దేవస్థాన మొదటి పాలకమండలిసమావేశం బుధవారం తలకోన లో ఆలయకమిటీచైర్మన్ సోమునాద్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం లో స్వామివారి దర్శనంకోసం వచ్చేభక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా



ఏర్పాట్లు ఉండాల్లన్నదే ప్రధానఅజెండా గా సమావేశం లో మాట్లాడటం జరిగింది. తలకోన లో 100 శాతం ప్లాస్టిక్ నిషేదించాలని సమావేశం లో చర్చించడం జరిగింది. దేవస్థాన పాతరూములు రీమోడలింగ్ చేయాలని, దేవస్థానంతరుపున లడ్డు ప్రసాదం తయారుచేసి అమ్ముటకు సమావేశం లో చర్చించడంజరిగింది. దేవస్థానం నందు సోలార్ ఫ్యానల్స్ ఏర్పాటు చేయుటకు ప్రతిపాధనలు పంపినట్లు తెలిపారు. పాలకమండలి సమావేశం లో ఆలయ కమిటీ చైర్మన్ సోమునాధ్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణా అధికారి రవీంద్రరాజు, పాలకమండలి సభ్యులు, రాజన్న, సిరివెలు రమేష్, శశికళ, రాజేశ్వరి, ఇందిరా, చెంగమ్మ, శోభా, చలపతి, ఈశ్వరయ్య, ఎక్స్ ఆఫీసియో సత్యప్రసాద్ శర్మ పాల్గొని ఆలయ అభివృద్ధి కి ప్రాణాలిక లు తయారు చేయడం జరిగింది.

# సురేష్ రెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని ..!

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి :

చంద్రగిరి మండలం, చంద్రగిరి గ్రామపంచాయతీ పరిధిలోని పాతపేటకు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు మాజీ జడ్పీటీసీ వీరంగారి రమేష్ రెడ్డి తమ్ముడు వీరంగారి సురేష్ రెడ్డి (గోపి స్వామి) అనారోగ్యంతో మృతి చెందిన విషయం





స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక నాయకులతో కలిసి సురేష్ రెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు కోసం తంగేళ్లపాలెం సొసైటీ నందు యూరియా అందుబాటులో

ప్రజాభూమిప్రతినిధి - తొట్టంబేడు

తొట్టంబేడు మండలంలోని రైతు సోదరులకు తంగేళ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ యూరియా అందుబాటులో ఉందని సొసైటీ అధికారులు తెలియజేశారు. రబీ సీజన్ కు కావలసిన యూరియా అందుబాటులో ఉంది అని యూరియా కావలసినవారు 1 ఎకరాకు3 బస్తాలు



చొప్పున 3 విడతలుగా అందిస్తారని, వ్యవసాయశాఖ జారీ చేసిన కార్డు తీసుకొని యూరియాను తీసుకుని వెళ్లవలసిందిగా సొసైటీ అధ్యక్షులు బి భాస్కర్ మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు జీ భత్తయ్య, పి ధనంజయలు, సంఘం సీఈవో చిరంజీవి రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# చంద్రగిరి నుండి తొండవాడ ముక్కోటి కి వెళ్లే మార్గాన్న సిమెంటు రోడ్డు వేయాలని భక్తుల డిమాండ్..!

ప్రజాభూమి ప్రతినిధి ,చంద్రగిరి:

చంద్రగిరి మండలంలోని,స్వర్ణముఖి నది ఒడ్డున తొండవాడ శ్రీ ఆనంద పల్లి సమేత అగస్తేశ్వర స్వామి వారి శ్రీ రుద్ర పాదాల ముక్కోటి దేవాలయం భక్తుల రద్దీతో ప్రతిరోజూ కిటకిట లాడుతోంది. ప్రస్తుతం కార్తీక మాసం కావడంతో వేలాది మంది



భక్తులు ఆలయ దర్శనం కోసం తరలివస్తున్నారు.అయితే, తిరుపతి-చంద్రగిరి ప్రధాన రహదారి నుండి ఆలయానికి వెళ్లే మార్గం దయనీయ స్థితిలో ఉంది. గతంలో వరదల ప్రభావంతో పేరూరు చెరువుకు వెళుతున్న వరద నీటిని దారి మళ్లించేందుకు సిమెంట్ రోడ్ ను తొలగించి అధికారులు పైపులు అమర్చి తాత్కాలిక మరమ్మత్తులు మాత్రమే చేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఎటువంటి స్థిరమైన మరమ్మత్తులు చేపట్టకపోవడంతో భక్తులు, స్థానికులు ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తూ పడిపోతున్న ఘటనలు తరచూ జరుగుతున్నాయి.భక్తుల సౌకర్యార్థం రోడ్డు పునర్నిర్మాణం చేసి సిమెంట్ రోడ్ వేయాలని, అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# నాయుడుపేటలో పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు

## - పెళ్లకూరు ఎస్సై కె నాగరాజు

ప్రజాభూమిప్రతినిధి - పెళ్లకూరు

తిరుపతి జిల్లా నాయుడుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించే రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పెళ్లకూరు ఎస్సై కె నాగరాజు పిలుపునిచ్చారు. నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలలో గురువారం ఉదయం 8:30కు రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఎస్సై కె నాగరాజు తెలియజేశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ పోలీస్



అమరవీరుల సంస్మరణ దినం వారోత్సవాలలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సీఐ, సంగమేశ్వర రావు, ఎస్సై కే నాగరాజు ప్రతి ఒక్కరు రక్తదానం చేసి మరొకరి ప్రాణాలు నిలబెట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. రూరల్ సీఐ, ఎస్సై సేవే లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న పోలీసుల లక్ష్యాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి రక్తదాన శిబిరంలో పెళ్లకూరు, నాయుడుపేటరూరల్ సర్కిల్ పరిధిలో ప్రజలు పాల్గొనాలని ప్రజలను కోరిన సిఐ, ఎస్సై మీడియా ద్వారా తెలియజేశారు.

## మిట్టపాలెం బ్రిడ్జి క్రింద మురికి నీటిని కాలువ ద్వారా దారి మళ్లించేలా చర్యలు తీసుకోండి: ప్రజలు భక్తులు విజ్ఞప్తి..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి: చంద్రగిరి-శ్రీనివాస మంగాపురం మార్గ మధ్యంలోని మిట్టపాలెం పంచాయతీ ప్రాంతంలో బ్రీజ్ కింద మురికి నీరు రోడ్డుపైకి చేరడంతో ఆలయానికి వెళ్తున్న భక్తులు, వాహనదారులు మురికి నీటిపై ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.





రోడ్డుపై నీరు నిల్వ ఉండటంతో రోడ్డు దెబ్బతిని ప్రమాదకర స్థితి ఏర్పడింది. స్థానికులు అందించిన సమాచారం మేరకు... వ్యర్థపు నీరు వెళ్ళేందుకు సరైన కాలువ లేకపోవడంతో సమస్య మరింత తీవ్రమవుతోంది. అధికారులు మాత్రం ప్రమాద హెచ్చరిక బోర్డు పెట్టి తాత్కాలిక చర్యలకే పరిమితమయ్యారు. అధికారులు తక్షణం స్పందించి, మురికి నీటిని కాలువ ద్వారా దారి మళ్లించేలా చర్యలు తీసుకోవాలని భక్తులు మరియు ప్రజలు కోరుతున్నారు.

## శ్రీపల్లికొండేశ్వరస్వామి సేవలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీపల్లికొండేశ్వరస్వామి ఆలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, జగం పేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ బుధవారం సందర్శించారు. జ్యోతుల నెహ్రూ కుటుంబ సమేతంగా





ఆలయం వద్దకు చేరుకోగానే ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పద్మనా భరాజు, కార్యనిర్వాణాధికారి లత ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ చైర్మన్ పద్మనాభరాజు తొలుత మరగదాం బిక వాల్మీకేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం దక్షిణా మూర్తి స్వామివారిని, శ్రీపల్లి కొండేశ్వరస్వామి వారిని దర్శిం చుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సన్నిధిలో జ్యోతుల నెహ్రూ కుటుంబ సభ్యులను ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేసన్ బృందం వేద మంత్రోచ్చారణాలతో ఆశీర్వచనాలు పలికి దీవించారు. తదనంతరం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు కండువా కప్పి పూలమాలతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని తీర్థప్రసాదాలను అందించారు. ఈ నేపథ్యంలో ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీపల్లికొండేశ్వరస్వామి ఆలయ చరిత్ర, విశేషాలు, పర్వదినాలు గురించి ఆలయ అర్చకులు జ్యోతుల నెహ్రూ కు వివరించారు. దీంతోపాటు దేవస్థానం గోశాలను, ఆలయం మాడవీధులు సందర్శించి సమాచారం అడిగి తెలుసుకున్నారు. దర్శనం ముగించుకొని ఆలయ చైర్మన్, కార్యనిర్వాహణాధికారిణితో కలిసి నిత్యఅన్నదానం నందు కుటుంబ సమేతంగా భోజనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఆలయం నందు నిర్వహిస్తున్న అన్నదానం, ప్రసాదములు నాణ్యతతో కూడి ఉన్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండల సభ్యులు హంస,రుద్రయ్య,సిబ్బంది పాల్గొన్నారు.

## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు నివ్వాలి

### ప్రభుత్వం తరుపున సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలి

### ఎంటీఏ తిరుపతి జిల్లా అధ్యక్షులు జడ చలపతి డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపునిచ్చి, రాష్ట్ర ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని మహాజన టీచర్స్ అసోసియేషన్ (ఎంటీఏ) తిరుపతి జిల్లా అధ్యక్షులు జడ చలపతి బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నిర్వహించాలన్న ఆదేశాలపై జడ చలపతి స్పందిస్తూ సుప్రీం కోర్టు 2025 సెప్టెంబర్ 1తేదీన వెలువరించిన తీర్పులో భారతదేశంలోని



అన్ని రాష్ట్రాల ఉపాధ్యాయులు (ప్రస్తుతం సర్వీస్లో ఉన్నవారు), రిటైర్మెంట్ కు 5 సంవత్సరాలలోపు ఉన్నవారు మినహా అందరూ తీర్పు వెలువరించిన రెండు సంవత్సరాల్లో తప్పనిసరిగా టీచర్స్ ఎలిజిబులిటీ పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తేనే సర్వీస్ లో కొనసాగించడం లేదా పదోన్నతి పొందటం జరుగుతుందని తీర్పు ఇచ్చిందన్నారు. ఇప్పటివరకూ ఈ విషయంలో సర్వీస్ లు ఉన్న ఉపాధ్యాయులకు మినహాయింపునివ్వాలని కోరుతూ చాలా రాష్ట్రాలు, వివిధ సంఘాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్లు దాఖలు చేశాయన్నారు. కానీ ఇంతవరకూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయలేదు సరికదా టెట్ నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదల చేయడంతో ఉపాధ్యాయవర్గాలు తీవ్ర ఆందోళనకు, మనోవేదనకు గురవుతున్నారని అస్వస్థతకు లోనవుతున్నారని అన్నారు. టెట్ నిర్వహణ విషయంపై అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ మహాజన టీచర్స్ అసోసియేషన్ (ఎంటీఏ) తరపున రాష్ట్ర మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు విన్నవించుకునేలా లేఖలు రాస్తామన్నారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ఎన్నో సంస్కరణలు ఆమలు చేస్తోన్న విద్యాశాఖామంత్రివర్యులు నారా లోకేష్ బాబు రాష్ట్రంలో ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున టెట్ విషయంలో సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేస్తామని హామీ ఇస్తూ అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఆదేశాలిచ్చి రాష్ట్రంలో ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మనోధైర్యం కల్పించి వారి మానసిక ఆందోళనను తొలగిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. ఇప్పటికైనా ఏపీ ప్రభుత్వం ఈ విషయంపై సానుకూలంగా స్పందించాలని కోరుతున్నామన్నారు.

## మహిళలు నాయకత్వ పాత్ర పోషించాలి

- దువ్వూరు రమణమ్మ మహిళా డిగ్రీ కళాశాల లో స్వచ్ఛోత్సవ్ నిర్వహణ
- సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ప్రతినిది పి హరికృష్ణ
- భారత ప్రభుత్వం సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్







ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్: మహిళలు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో నాయకత్వ పాత్ర పోషించాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ప్రతినిది పి హరికృష్ణ పిలుపునిచ్చారు. దువ్వూరు రమణమ్మ మహిళా డిగ్రీ కళాశాల మరియు సీబీసీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "స్వచ్ఛోత్సవ్-2025" కార్యక్రమంలో ఆయన కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. స్వచ్ఛత హీ సేవా అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పి హరికృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవా 2.0 కార్యక్రమంలో మహిళలలు ప్రముఖపాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. ఇందువల్ల శానిటేషన్ కార్యక్రమాలు మరింత ఫలప్రదంగా సాగడమే కాకుండా, సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో, ఘన వ్యర్థాల ఆర్థిక వ్యవస్థలో మహిళలకు అవకాశాలు లభించడంలో దోహదపడుతుందన్నారు. స్వచ్ఛత హీ సేవా 2025 దేశంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, మహిళల భద్రత, పరిశుభ్రత మరియు శానిటరీ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకునామన్నారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమని హరికృష్ణ పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ శక్తి, స్వస్థ నారీ శశక్తి పరివార్ వంటి పలు కేంద్ర ప్రభుత్వ పథకాలు స్వచ్ఛ భారత్ అభియాన్ తో అనుసంధానమై, దేశంలోని మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని ఆయన వివరించారు. గత దశాబ్ద కాలంలో స్వచ్ఛ భారత్ అమలుతో దేశంలో పారిశుధ్య మౌలిక సదుపాయాలు, మహిళల భద్రత, పరిశుభ్రత గణనీయంగా మెరుగుపడ్డాయన్నారు. ఈ సందర్భంగా దువ్వూరు రమణమ్మ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏఈపి హనుమంతరావు మాట్లాడుతూ, క్యాంపస్లో స్వచ్ఛత ప్రమాణాలను అమలు చేస్తున్నట్టు తెలిపారు. విద్యార్థినులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛత కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, ప్రజల్లో అవగాహన పెంచడంలో ముందుండి పనిచేస్తున్నారన్నారు. గూడూరు సిడిపిఓ ఎస్ కె మహబూబీ మాట్లాడుతూ అందరూ పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉన్న రోజు కుటుంబం ఆర్థికంగా ఎదుగుతుందని అప్పుడే ఆరోగ్యవంతమైన వికసిత్ భారతదేశం వైపు అడుగులు వేయచ్చని తెలియ జేశారు. రోటరీ జోనల్ ఎన్విరాన్మెంటల్ కో ఆర్డినేటర్ బి వి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల లోని విద్యార్థినులు అందరూ ప్లాస్టిక్ వాడకాని తగ్గించి స్వచ్ఛత లో భాగం కావాలని తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. పి గాయత్రి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీమతి ప్రశాంతి, విద్యార్థినులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల పరిస్థితి దారుణం... చింతా మోహన్ ఆగ్రహం

### - యూపీఏలో రైతు రుణమాఫీ, ఎన్డీఏలో పరిశ్రమల ప్రోత్సాహం మాత్రమే

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ : రైతుల పరిస్థితి ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అత్యంత భయంకరంగా మారిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ రైతులు అప్పుల్లో కూరుకుపోయి, ఆత్మహత్యల అంచున ఉన్నారు. వరిసీజన్లో తుపానులు రావడంతో పంటలన్నీ నాశనం అయ్యాయి. రైతులు అయోమయంలో, ఆందోళనలో జీవిస్తున్నారు. పరిశ్రమలకు ప్రభుత్వం ఇచ్చే సదుపాయాలు రైతులకు ఇవ్వడం లేదు. రైతే రాజు అంటారు కానీ, గత 11 ఏళ్ల ఎన్డీఏ పాలనలో రైతులకు చేసినది సున్నా అని మండిపడ్డారు. యూపీఏ ప్రభుత్వ కాలంలో 70 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేసి, కోట్లాది మంది రైతులను ఉపశమనం కలిగించిన ఘనత కాంగ్రెస్కే దక్కుతుందని గుర్తుచేశారు. పరిశ్రమలకు భూములు, విమానాశ్రయాలు, పోర్టులు ఇస్తారు. మరి రైతులకు ఏమిచ్చారు? అమెరికా నుంచి ఒక వ్యక్తిని తెచ్చి 22 వేల కోట్లు సబ్సిడీ ఇచ్చారు. కానీ రైతులకు ఒక్క రూపాయి ఊరట ఇవ్వలేదు అని ఆయన ప్రశ్నించారు. రైతు బిడ్డనని చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 15 ఏళ్ల పాలనలో రైతుల కోసం ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

**పరిశ్రమలలో కాంగ్రెస్ సే ముందంజ...శ్రీకాళహస్తి ఆలయంలో అవినీతి**

తిరుపతి లోక్సభ పరిధిలో కాంగ్రెస్ పాలనలోనే 300 పరిశ్రమలు ఏర్పాటై, లక్షమందికి ఉద్యోగాలు లభించాయని చింతా మోహన్ గుర్తు చేశారు. "శ్రీ సిటీ, మేనకూరు సెజ్, కృష్ణపట్నం పోర్టు వంటి ప్రాజెక్టులు కాంగ్రెస్ కాలంలోనే వచ్చాయి. పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో, ఉద్యోగాలు కల్పించడంలో యూపీఏ చేసినంత పని ఎన్డీఏ చేయలేకపోయింది," అని పేర్కొన్నారు..అదేవిధంగా, బ్యాంకులు 14.50 లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేశాయి. కోటీశ్వరుల రుణాలు మాఫీ చేస్తూ, రైతుల రుణాలు మాత్రం మాఫీ చేయలేదేంటి ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానం చెప్పాలి అని ఆయన



డిమాండ్ చేశారు. మన్నవరం బెల్ ఫ్యాక్టరీకి కాంగ్రెస్ పునాదిరాయి వేసిందని, కానీ కూటమి ప్రభుత్వం దానిని కొనసాగించకపోవడం దారుణమని చింతా మోహన్ విమర్శించారు. ఎవరు ఆపారు ఎందుకు ఆపారు దీనిపై సీఎం సమాధానం చెప్పాలి అని ప్రశ్నించారు. శ్రీకాళహస్తి దేవస్థానం అభివృద్ధిని ప్రాంతీయ పార్టీలు పట్టించుకోవడం లేదని చింతా మోహన్ ఆరోపించారు.... చెప్పులు, సెల్ఫోన్ కౌంటర్లు కారు పార్కింగ్ లలో అవినీతి దాగి ఉంది. ప్రజల డబ్బు ఎక్కడికో వెళ్తోంది. ఈ అవినీతిని ప్రజలు గమనిస్తున్నారు అని హెచ్చరించారు.. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 20 వేల ఎకరాల భూములను ఆక్రమించి, లక్ష కోట్ల రూపాయల ఆస్తులను స్వాహా చేశారని ఆరోపిస్తూ, జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని చింతా మోహన్ డిమాండ్ చేశారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బత్తయ్య నాయుడు, నరేంద్ర నాయుడు, సమీవుల్లా, కూలి రవి, జనార్ధన్ రెడ్డి, శివయ్య, వెంకటముని తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో మాజీ ఎమ్మెల్యే పర్యటన

ప్రజాభూమిప్రతినిధి - శ్రీకాళహస్తిరూరల్ మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని అబ్బాభట్లపల్లి అరుంధతి వాడా,ముళ్ళపూడి ఎస్టి కాలనీ,పోలి ఎస్టి కాలనీలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పర్యటించి ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి వర్షం కారణంగా దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మొంథా తుఫాన్ కారణంగా పంటను నష్టపోయిన రైతులకు అలాగే ఇల్లు పోగొట్టుకున్న వారికి తక్షణమే ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గత 15 రోజుల నుండి కురుస్తున్న వర్షాలు కారణంగా కలుషితమైన నీరు తాగడం వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని నియోజకవర్గం లో ఏ చిన్న హాస్పిటల్కి వెళ్ళినా రోగుల సంఖ్య పెరిగి కిటకిటలాడుతున్నాయి అని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించాలని కోరారు. గత 15 రోజుల నుండి కురుస్తున్న వర్షాలు కారణంగా ఈదుల కాలువ ఉద్రిక్తంగా ప్రవహించడం వలన జల దిగ్బంధనంలో ముళ్ళపూడి ఎస్టి కాలనీ వాసులు చికుక్కునారు. ప్రభుత్వం వెంటనే వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని కోరారు. గత 5 రోజుల నుండి విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడ్డాం





తో కనీసం గుక్కెడు త్రాగు నీటి కోసం పరితపించి పోతున్నారు అని మాజీ ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ వారు వెంటనే స్పందించి వారికి విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బర్రి హేమభూషణ్ రెడ్డి,శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వయ్యాల మనోహర్ రెడ్డి,వైఎస్సార్సీపీ వాలంటీర్ విభాగం అధ్యక్షుడు రంగినేని చెంచయ్య నాయుడు,రామాపురం సర్పంచ్ వెడం బాలి రెడ్డి, ఇనాగలురు సర్పంచ్ చెలికం నాగరాజ్ రెడ్డి,రెడ్డి పల్లి సర్పంచ్ వేంపల్లి సురేంద్ర యాదవ్, రామలింగపురం సర్పంచ్ భక్త కంటేశ్వర రెడ్డి, మంగళపురి సర్పంచ్ రవి శేఖర్ బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ పటాన్ ఫరీద్,పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు బంగారు దిలీప్,ఎంపీపీ చంగల్రాయులు,వైస్ ఎంపీపీ భాను మూర్తి యాదవ్, భీమవరం గురవయ్య నాయుడు, ఉరందూర్ రంగయ్యా,ముద్దుముడి గురవయ్య, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు గురునాధం రెడ్డి,మండల సెల్ అధ్యకుడు వై శివ కుమార్,భీమవరం శివ రాయల్,బాల రాజు,నారాయణ,నరేష్ రెడ్డి,కోటి,విజయ్ భాస్కర్ రెడ్డి,చందు యాదవ్,నవీన్,పవన్ కుమార్ గౌడ్, రమణయ్య, మాత్తయ్య,వసంత, మురగయ్య,ముని కృష్ణా,వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కొత్త కార్యవర్గం పత్రం

ప్రజాభూమిప్రతినిధి - శ్రీకాళహస్తిటౌన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తిరుపతి జిల్లా నూతన కార్యవర్గం ఏర్పడిన తర్వాత తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు కార్యవర్గ పత్రం ని చైర్మన్ దగ్గుమాటి శ్రీహరి



రావు వైస్ చైర్మన్ డాక్టర్ గుడ్లూరు మయూర్ కు అందజేశారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ త్వరలోనే రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులందరికీ సమావేశం ఏర్పాటు చేసి చేయవలసిన పనులన్నీ త్వరిత గతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీహరి , వైస్ చైర్మన్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ కలెక్టర్ కి సూచనల మేరకు ప్రణాళికలు సిద్ధం చేసుకొని మిగిలిన ప్రతీ పని పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తిరుపతి జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాకాలలో పర్యటించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి: పాకాల మండలం, ఉప్పరపల్లి పంచాయతీ, మల్లెల చెరువు హరిజనవాడ చెందిన సుబ్బ లక్ష్మి దశ దిన కర్మ క్రియలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరయ్యారు. అలాగే చెన్ను పల్లికి చెందిన బి. సుబ్బారెడ్డి ఆకస్మిక మరణించడం జరిగినది. వారి కుటుంబాన్నిపరామర్శించారు.





# సంక్షేమ హాస్టలను పరిశీలించిన సిపిఎం నాయకులు





ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు: సత్యవేడులో ఉన్న సంక్షేమ హాస్టలను బుధవారం నాడు సిపిఎం నాయకులు, ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి పరిశీలించినారు. ఈ సందర్భంగా సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తాఉందన్నారు. బీసీ కాలనీలో ఉన్న ఎస్సీ హాస్టల్ సుమారు 15 మంది విద్యార్థులు బస చేస్తూ విద్యను కొనసాగించేవారు కానీ ఈ సంవత్సరం బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకోవడంతో వసతి గృహాన్ని పూర్తిగా మూసివేశారన్నారు. అదేవిధంగా ఈ హాస్టల్ మరమ్మతులకు ఎస్సీ సంక్షేమ శాఖ వారు రుణాలు మంజూరు చేసి దాదాపు 8 నెలలు కావస్తున్నప్పటికీ పనులు పూర్తికాక పోగా ఇప్పుడే పనులను ప్రారంభించినారు ఇలాంటి చర్యల వల్ల ప్రభుత్వమే ఎస్సీ విద్యార్థులకు చదువును దూరం చేస్తా ఉన్నదని చెప్పకనే చెబుతున్నదన్నారు. అదేవిధంగా దళవాయి అగ్రహారంలో ఉన్న బిసి బాయ్స్ హాస్టల్ సుమారు 50 సంవత్సరాలుగా ఉన్నా హాస్టల్ ఇంత వరకు అద్దె భవనంలోనే కొనసాగుతుండడం చాలా ఆశ్చర్యంగా ఉందని ఇప్పటివరకు సదరు హాస్టల్ స్వంత భవనానికి నోచుకోకపోవడం చాలా శోచనీయమని ఆవేదనను వ్యక్తపరిచిన్నారు. దళయ అగ్రహారంలోనే హై స్కూలుకు పక్కన ఉన్న బాలికల వసతి గృహం కూడా సుమారు 30 సంవత్సరములుగా అద్దె భవనంలోనే ఉండడం ప్రభుత్వాలకు పిల్లల చదువులపై ఉండే శ్రద్ధకు తార్కానమన్నారు. ఇరుగుళం గ్రామంలో ఉన్న బాలుర వసతి గృహం పరిస్థితి ఏమిటంటే హాస్టల్ ప్రభుత్వ భవనంలో ఉన్న సదరు హాస్టల్ పరిస్థితి ఏ విధంగా ఉందంటే సదర హాస్టల్లో పిల్లలతో పాటు కుక్కలు పందికొక్కులు అన్నీ కలిసి హాస్టల్లో ఉండే వాతావరణంగా ఉందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పరిస్థితి ఎలా ఉందంటే పాత హాస్టల్లో ఉన్నచోట కొత్త హాస్టల్ నిర్మించుటకు స్థలం ఉంటే అక్కడ కొత్త హాస్టల్ నిర్మించుటకు ప్రభుత్వం శ్రద్ధ చూపకపోవడం, సదరు పాత హాస్టల్ ఉండి స్థలం లేని చోట కొత్త హాస్టల్ నిర్మించుటకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేయడం లేదన్నారు. ఈ విషయం ఎలా ఉందంటే ప్రభుత్వం యొక్క అంతిమ లక్ష్యం పిల్లల చదువు విషయంలో ప్రభుత్వాలు పిల్లలకు చదువు అందించకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉందనే విషయం తేటతెల్లమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు టంగుటూరి మురళి, కెవిపిఎస్ మండల కార్యదర్శి విజయభాస్కర్, గ్రీన్ అంబాసిడర్ కే మునస్వామి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శంకర్ రెడ్డి వరద బాదిత రైతులకు పరామర్శ

## -అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా



ప్రజాభూమిప్రతినిధి – బుచ్చినాయుడుకండ్రిగ

బీఎన్ కండ్రిగ మండలంలో వరద ప్రభావిత ప్రాంతాలను పర్యటించన టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, మొంతా తుఫాన్ ప్రభావం వల్ల దెబ్బతిన్న పంట పొలాలు, బొగడలు పడిన చెరువులు, కాజువేలను ప్రత్యక్షంగా పరిశీలించారు. కుక్కంబాకం పంచాయతీ భైరవారి గుంట తూము వద్ద బొగడపడి గ్రామం పైకి వస్తున్న నీటి ప్రవాహాన్ని గమనించిన ఆయన, గ్రామస్తుల సమక్షంలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే కారణి పంచాయతీలో నష్టపోయిన పంట పొలాలను సందర్శించి, రైతులకు ప్రభుత్వం తరఫున తక్షణ సహాయం అందేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుమ్మల కన్నయ్య నాయుడు, ముని చంద్ర నాయుడు, మధు నాయుడు, కార్తీక్ చౌదరి, మనోహర్ నాయుడు, రవి నాయుడు, పిఎసిఎస్ చైర్మన్ భాస్కర్ యాదవ్, మండల ఐటీడీపీ రమేష్‌తో పాటు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటి పరిశుభ్రతే రక్షణ కవచం..

## వర్షాలతో అంటువ్యాధులపై అవగాహన - ఆరోగ్య అధికారి డి.ఎన్. వెంకటేశ్వర్లు పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ :

మండలంలోని లక్ష్మీపురం యానాది కాలనీలో సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించి అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య అధికారి డి.ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో దోమల పెరుగుదల, నీటి కలుషణం కారణంగా మలేరియా, డెంగ్యూ, చికన్‌గున్యా, మెదడు వాపు, టైఫాయిడ్, పసరికలు, విరేచనాలు వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని తెలిపారు. ఇంటి చుట్టూ నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ కప్పులు, టెంకాయ చిప్పలు, పనికిరాని కూలర్లు, డబ్బాలు, రోళ్లు వంటి వాటిని తొలగించి నీటి నిల్వలు లేకుండా చూడాలని పిలుపునిచ్చారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే గా పాటించి, నిల్వ నీటిని ఖాళీ చేయడం ద్వారా దోమల అభివృద్ధిని అరికట్టవచ్చన్నారు. నీటిని కాచి వడబోసి తాగడం, తాజాగా వండిన ఆహారం, శుభ్రమైన కూరగాయలు, పండ్లు తీసుకోవడం ద్వారా నీటి కలుషిత వ్యాధులను నివారించవచ్చని చెప్పారు. మూతలేని, పాడైన, కుళ్లిన ఆహార పదార్థాలను తీసుకోకూడదని హెచ్చరించారు.. ఇలాంటి జాగ్రత్తలను ప్రతి ఒక్కరూ పాటిస్తే, అంటువ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని డి.ఎన్. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# రుగ్మతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - మండల వైద్యాధికారి డాక్టర్ దర్శత్ రాజ్



ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం

వర్షాల కారణంగా వచ్చేటువంటి రుగ్మతలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ దర్శిత్ రాజ్ తెలిపారు. మండలంలోని వెలుతురుకండ్రిగ గ్రామంలో బుధవారం వర్షాల కారణంగా రిహాబిలిటేషన్ సెంటర్ ను మెడికల్ క్యాంపు నిర్వహించి అందరికీ వైద్య పరీక్షలు చేసి చికిత్స అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ దర్శత్ రాజ్ మాట్లాడుతూ ప్రతి ఇంటిని సందర్శించి లార్వా మరియు ఫీవర్ సర్వేను ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బందితో నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని దోమలు కొట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయాలని, దోమల నిర్మూలనలకు తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ కపిలేశ్వరాలయంలో శ్రీకాలభైరవస్వామివారి హోమం



ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి(తిరుమల)

తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో హోమ మహోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ కాలభైరవస్వామివారి హోమం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పూజ, అష్టభైరవ హోమం, మహాపూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహాశాంతి అభిషేకం, కలశాభిషేకం, నివేదన, హారతి నిర్వహించారు.

**అక్టోబర్ 30 నుండి నవంబర్ 07 వరకు ఛండీహోమం**

అక్టోబర్ 30 నుండి నవంబర్ 07 వరకు శ్రీ కపిలేశ్వర స్వామి ఆలయంలో 9 రోజుల పాటు జరుగనున్న శ్రీ కామాక్షి అమ్మవారి శ్రీ ఛండీ హోమానికి బుధవారం సాయంత్రం అంకురార్పణ జరుగనుంది. గృహస్తులు రూ.500/- చెల్లించి టికెట్ కొనుగోలు చేసి ఒక రోజు హోమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగబాబు జన్మదినోత్సవం..

## - అనపగుంట గిరిజన కాలనీలో 56 కుటుంబాలకు దుప్పట్లు, బిస్కెట్లు పంపిణీ

## -జనసేన నాయకులు మాబాషా అధ్వర్యంలో కార్యక్రమం



ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేటటౌన్

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, శాసన మండలి సభ్యులు, మెగాఫ్యామిలీ అభిమానుల రథసారథి కొణిదెల నాగబాబు జన్మదినాన్ని సూళ్లూరుపేట జనసేన నాయకులు సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ టిట్కో చైర్మన్ వేములపాటి అజయ్ బాబు సూచనల మేరకు తడ మండలంలోని అనపగుంట గిరిజన కాలనీలో 56 కుటుంబాలకు దుప్పట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట జనసేన పార్టీ నాయకులు మాభాష మాట్లాడుతూ కొణిదల నాగబాబు ప్రజలకు దగ్గరగా ఉంటూ సమాజ మార్పు కోసం కృషి చేస్తున్నారు. ఆయన సేవా ప్రేరణతో మేము ఈ కార్యక్రమాన్ని నిర్వహించాం. మా అశేష మెగాభిమానులు, జనసైనికుల తరఫున నాగబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు . ఆయన ప్రజాక్షేత్రంలో మరిన్ని మజిలీలు చేరుకుని ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాం అని అన్నారు..కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నక్క హరిబాబు, కోటి యాదవ్, ఆవుల దాస్, శంకు సురేష్, చేనీ సూరి, మహిళా నాయకులు పద్మజ, సుజాత, తడ మండల జనసేన సైనికులు సూర్య, మనీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# గజవాహనం పై ఊరేగిన శ్రీ పద్మావతి దేవి అమ్మవారు



ప్రజాభూమిప్రతినిధి – తిరుచానూరు

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు బుధవారం రాత్రి గజవాహనం పై నాలుగు మాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. అమ్మవారి జన్మనక్షత్రం ఉత్తరాషాడ సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారిని వేకువ జామున సుప్రభాతంతో మేలుకొలిపి, నిత్య కైంకర్యాలు నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీకృష్ణస్వామి ముఖ్యమండపంలో అమ్మవారి ఉత్సవమూర్తికి శాస్త్రోక్తంగా అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఉంజల్ సేవ నిర్వహించారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న అమ్మవారు గజవాహనం పై తిరువీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవిఎస్వో రాధాకృష్ణమూర్తి, ఏఈఓ దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, ఆగమ సలహాదారు మణికంఠ బట్టర్, అర్చకులు బాబు స్వామి, వేంపల్లి శ్రీనివాసులుస్వామి, ఇన్స్పెక్టర్లు సుబ్బరాయుడు, సుభాస్కర్ నాయుడు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

# ఈ రహదారుకు మహర్దశ ఉంటుందా ?



ప్రజాభూమిప్రతినిధి నాయుడుపేట టౌన్

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని నడిబొడ్డులో ఉన్న ఓల్డ్ ట్రెజరీ రోడ్డు కు మహర్దశ ఉంటుందా అని పట్టణ ప్రజలు వేదన చెందుతున్నారు. మా బాధలు ఎవరికి చెప్పాలి ఎవరు మా బాధను ఆలకిస్తారని పట్టణ ప్రజలు వాపోతున్నారు ఈ రహదారిలో ఎండా కాలంలో దుమ్ముతో నిండిపోతుంది, వర్షాకాలం సముద్రం వలె నీళ్లు ఉంటాయి. ద్విచక్ర వాహనాదారులు ఆ మార్గం వెళ్ళాలి అంటే భయభ్రాంతులకు గురవుతున్నామని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు పై వెళ్లాలంటే నరకయాతన పడుతున్నామని పట్టణ ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తపరుస్తున్నారు. ప్రతిరోజు ఈ మార్గంలో ఎవరో ఒకరు పడిపోవడం జరుగుతుందని స్థానికులు తెలియపరిచారు. పాదాచరులు అయితే కాలు తీసి కాలు పెట్టలేని స్థితిలో భయభ్రాంతులకు గురవుతున్నామని వాపోయారు. ఆర్ అండ్ బి అధికారులు ఈ రోడ్డు విషయంలో మాకు సంబంధము లేదు అనే విధముగా ఎంతమంది చెప్పినా కూడా పట్టించుకోవటం లేదని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులైతే మా జీతం మాకు వస్తున్నాయి మీ చావు మీరు చావండి అనే విధముగా ప్రవర్తిస్తున్నట్లు ఉన్నారు. మేనకూరు పరిశ్రమలకు భారీ వాహనాలు ఈ మార్గంలోప్రయాణించడం వలన రోడ్డు మొత్తం గుంతలు ఏర్పడడం వల్ల ఆ మార్గంలో పాఠశాలలకు పిల్లలను పంపించాలంటే భయమేస్తున్నట్లు తల్లిదండ్రులు వారి బాధను వ్యక్తపరుస్తున్నారు. పాఠశాల నుంచి తిరిగి పిల్లలు వచ్చేంతవరకు ఏమి జరుగుతుందో అని దిక్కుతోచని స్థితిలో ఉంటున్నామని తల్లిదండ్రులు వేదన పడుతున్నారు. ఈ మార్గంలో భారీ వాహనాలు వలన ప్రతిరోజు అంతరాయం కలుగుతుంది. రోడ్డు ప్రక్కన ఉన్న చిన్న ,చిన్న దుకాణాదారులు రోడ్డు అంతరాయం వలన చాలా ఇబ్బంది పడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు రంగయ్య సతీమణి గంగమ్మ ఆకస్మిక మరణం



ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు గ్రామానికి చెందిన టీడీపీ ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు మద్దిరాల రంగయ్య సతీమణి గంగమ్మ బుదువారం ఆకస్మికంగా మరణించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఈ వార్త తెలుసుకొని ముచ్చివోలు గ్రామానికి వెళ్లి గంగమ్మ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# తుఫాన్ ప్రభావంపై పురపాలక అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

## - పారిశుద్ధ్యంపై మరింత దృష్టి సారించాలని సూచనలు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

మొంథా తుఫాన్ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలో చేపట్టిన సహాయక చర్యలను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పరిశీలించారు. బుధవారం ఆయన పురపాలక సంఘ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తుఫాన్ సమయంలో పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో శుభ్రత, పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మురుగు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి వెంటనే శుభ్రపరచాలని సూచించారు. పట్టణ అభివృద్ధి పనుల పురోగతిపై కూడా ఆయన వివరాలు తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



# హర్షిత్ రెడ్డికి ఘన సత్కారం..!

ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:

రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిని వైయస్సార్ పార్టీ నాయకులు వై.ఎస్.ఆర్ విద్యార్థి విభాగం నేతలు , యూనివర్సిటీ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్. చంద్రగిరి వాలంటరీ వింగ్ అధ్యక్షుడు సూరి. చంద్రగిరి మండల కార్యదర్శి సిద్దిక్ బాషా. యూనివర్సిటీ నాయకులు నరేష్. ముని. మహేష్.సుధీర్.అక్బర్.సతీష్.యుగంధర్. ఆధ్వర్యంలో విద్యార్థి విభాగం నాయకులు బుధవారం ఘనంగా సత్కరించారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంటకు చేరుకుని ఆయనను గజ మాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.



ప్రజాభూమి

తూర్పుగోదావరి 12

గురువారం , 30 అక్టోబర్, 2025

## పంటనష్ట పోయిన రైతులను ఆదుకోవాలి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు

### కాజులూరులో నేలనంటిన వరిచేలు బిజెపి శ్రేణులు పరిశీలన

కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి.



మొంథా తుఫాన్ తాకిడికి వరి పొలాలు నేలమట్టం కావడంతో చేతికొచ్చిన పంటను కోల్పోయిన రైతులకు అదికారులు అండగా ఉండి నష్టపరిహారం త్వరిగతిన అందేలా చేసి ఆదుకోవాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాదివీరబాబు కోరారు. ఈమేరకు బుధవారం ఆయన కాజులూరు మండల పరిధిలో తుపాను కారణంగా నేలనంటిన వరిపోలాలను బిజెపి శ్రేణులతో కలిసి వెళ్ళి మంజేరు, శీల, జగన్నాదగిరి,తతదితర చోట్ల పరిశీలించారు. ఈసంర్బంగా



ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోదీ బిజెపి ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా ఉంటాదని, తుఫాను కారణంగా అధిక శాతం రైతాంగం కొద్ది రోజుల్లో పంట చేతికి వచ్చే సమయానికి నష్టాన్ని సవిచూడాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతవారం రోజులుక్రితం వర్షాలకు పలుచోట్ల దెబ్బతిన్న పంట పొలాలు మళ్ళీ మొంథా తుఫాను కారణంగా రైతాంగం మరింత నష్టాన్ని చూడవలసి వచ్చిన పరిస్థితి నెలకొందన్నారు. దీని దృష్టిలో పెట్టుకుని సంబంధించిన అధికారులు రైతుల ప్రక్షాళన సాధ్యమైనంత వరకు నష్ట పరిహారం అధికశాతం వచ్చేలా సహృదయంతో సహకరించాలని వీరబాబు సందర్భంగా కోరారు. అలాగే ఎన్డీఏ కూటమిలో కొనసాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు త్వరిత గత నష్ట పరిహారం వచ్చేలా చూసి సహకరించాలని కోరారు. వర్షాలతోపాటు తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులు ఆదైర్య పడవద్దు అని ప్రభుత్వం తప్పనిసరిగా ఆదుకోంటుందని రైతులకు ఈసందర్భంగా వీరబాబు బిజెపి పార్టీ తరపున భరోసా ఇచ్చారు. ఈయన వెంట మండల బిజెపి అధ్యక్షుడు పుణ్యమంతుల శివాజీ, కూటమి నాయకులు సలాది నానాజీ, నరేంద్ర వెంకటేశ్వర్లు, గణేష్, పలువురు రైతులు ఉన్నారు .

## పంట నష్టపోయిన కౌలు, అన్నదాతలకు కూటమి ప్రభుత్వం అండ

### టీడీపీ నేతలు నులుకుర్తి, డాక్టర్ చప్పిడి





కరప ప్రజాభూమిప్రతినిధి.

మొంథా తుఫాను కారణంగా పంట నష్టపోయిన కౌలు, రైతులకు కూటమి ప్రభుత్వం అన్నివేళలా అండగా ఉంటుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వారు బుధవారం కరప మండలంలోని కూరాడ, వాకాడ, యండమూరు, గొర్రిపూడి(మంత్రాలతూము) గ్రామాల్లో తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు, గాలివానల కారణంగా నేలకొరిగిన, నీట మునిగిన పంట పొలాలను స్వయంగా పరిశీలించారు. ?ఈ సందర్భంగా వారు రైతులు ఎవరూ అధైర్య పడవద్దనీ, తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులు క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకున్న వివరాలతో ఒక నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కరప మండలంలో ఖరీఫ్ సాగులో సుమారు 2850 ఎకరాల్లో వరి పంటలు పడిపోయినట్లు గుర్తించినట్లు తెలిపారు. తుఫాను కారణంగా కౌలు రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో పంటల పరిశీలనలను క్షేత్రస్థాయిలో నిర్వహిస్తూ, నష్టపోయిన కౌలు రైతులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్నదాతలు కలత చెందవద్దని, కౌలు రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వారు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు దేవు వెంకటేశ్వర్రావు (వెంకన్న), సర్వసిద్ధి ఏడుకొండలు, మేడిశెట్టి పాండురంగ, సింహాచలం, బొమ్మతి చిట్టిబాబు, మారెళ్ళ ఈశ్వరరావు, పాలిక శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోని పునరావాస కేంద్రాలను పరిశీలించిన మాజీ ఎంపీ చింతా అనురాధ

అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి

మొంథా తుఫాన్ నేపథ్యంలో, అల్లవరం మండలంలోని ఓడల రేవు, కొమరగిరిపట్నం మరియు నక్కరామేశ్వరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సందర్శించి, తుఫాన్ బాధితులతో మాట్లాడి అక్కడ ఏర్పాటు చేసిన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్న అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ , జెడ్పీటీసీ శ్రీమతి కొనుకు గౌతమి , సర్పంచ్ రాపాక విజయలక్ష్మీ , పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

అమలాపురం అక్టోబర్ 29 పల్లె జ్యోతి ప్రతినిధి



అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల లో బుధవారం ముఖ్యమంత్రి నారచంద్రబాబు నాయుడు ఏరియల్ సర్వే అనంతరం ఓడలరేవు చేరుకొని అక్కడి నుంచి రోడ్డు మార్గాన బెండమూర్లంక, ఓడలరేవు చేరుకున్నారు.వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను స్వయంగా పరిశీలించారు. ధాన్యం చేతబట్టుకొని అనంతరం మొంథా తుఫాన్ ప్రభావానికి దెబ్బతిన్న పంట నష్టంపై రైతాంగంతో అధికార యంత్రాంగంతో స్వయంగా మాట్లాడి పంట నష్టం వివరాలు తెలుసుకున్నారు. మొంథా తుఫాన్ రాష్ట్రానికి పెను విపత్తు దీని వల్ల తీవ్రమైన డ్యామేజీ జరిగింది.

ఈదురు గాలుల వల్ల భారీ నష్టం వాటిల్లిందన్నారు. కొన్ని జిల్లాల్లో వరి, వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయన్నారు.

టెక్నాలజీ సాయంతో సహాయ చర్యలు చేపట్టి తుఫాన్ ను సమర్థవంతంగా ఎదుర్కొన్నామన్నారు.

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తీవ్రమైన నష్టం వాటిల్లింది. సత్వరమే స్పందించి చాలా వరకు నష్టాన్ని నియంత్రించగలిగాం తుఫానుపై ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుని ముంద జాగ్రత్తలు తీసుకుని ప్రాణనష్టం లేకుండా చూశామన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం పునరావాస కేంద్రాల తనిఖీతో పాటు ప్రజలతో ముఖాముఖిగా సంభాషించారు. గతంలో వచ్చిన హరికేన్ లాంటి తుఫాన్ వచ్చి ఉంటే ఎన్ని లక్షల కొబ్బరి చెట్లు నేలమట్టమయ్యేవో ఊహించలేమన్నారు. మొంథా తుఫాన్ వల్ల ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదన్నారు. చాలా వరకు ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. .ఆస్తి నష్టంపై నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటాం అని స్పష్టంచేసారు. 2200 క్యాంపులు ఏర్పాటు చేసి 1.80 లక్షల మందికి పునరావాసం కల్పించామన్నారు. అర్థరాత్రి 1 వరకు పరిస్థితిని పర్యవేక్షించామన్నారు. ప్రస్తుత పరిస్థితి ఎలా ఉందో చూద్దామని స్వయంగా పర్యటనకు వచ్చానన్నారు. అత్యవసర పరిస్థితుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాను ఆపవలసివచ్చిందన్నారు. తిరిగిపునరుద్ధరించబడుతుందన్నారు. 4 సబ్ స్టేషన్లు మినహా అన్ని సబ్ స్టేషన్ల ద్వారా విద్యుత్ సరఫరా చేశామన్నారు.రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా ప్రతి అంశాన్ని పర్యవేక్షిస్తున్నాం.అన్ని శాఖల అధికారులు అప్రమత్తతతో పనిచేసేలా చర్యలు తీసుకున్నామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, కలెక్టర్లు, అధికారయంత్రాంగం సమిష్టిగా పనిచేశారన్నారు. ఇద్దరు మినహాయించి ఎక్కడా ప్రాణ నష్టం సంభవించలేదు..పరిహారం చెల్లించే విషయంపై ఆదేశాలిచ్చాం. త్వరలోనే అందిస్తాం . వరి పంట, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి.నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, పర్చూరులో పంటలు నీట మునిగాయి..కోనసీమలో 70-75 కి.మీల వేగంతో గాలులు వీచాయి..ఈ క్రమంలో పెను ప్రమాదం తప్పింది..కొంత మేర నష్టం సంభవించింది .ఆస్తి నష్టం లెక్కలు తెప్పించుకొని పరిహారం అందిస్తాం . నష్టపరిహారం కౌలు రైతులకు కూడా వర్తింప జేస్తాంఅన్ని అంశాలపై సమీక్షించి స్పష్టమైన రిపోర్టులు తెప్పించుకొని పరిహారం అందిస్తాం . పునరావాస కేంద్రాల్లో మూడు రోజుల పాటు భోజనం, వసతి విషయంలో ప్రజలు సంతోషంగా ఉన్నారు . బాధిత ప్రజలకు 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, లీటర్ ఆయిల్, కేజీ ఉల్లిపాయలు, కేజీ ఆలుగడ్డ, కేజీ పంచదారఅందించడం జరిగింది . వేట నిషేధం నేపథ్యంలో మత్స్యకారులకు, అదే విధంగా చేనేత కార్మికులకు 50 కేజీల బియ్యాన్ని ప్రత్యేకంగా అందిస్తున్నామని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు విరించారు.

## నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి - చిర్ల జగ్గిరెడ్డి

### నేలకొరిగిన వరి, విరిగిన అరటి చెట్లను పరిశీలించిన అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



ఆత్రేయపురం - డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ఉచ్చిలి గ్రామంలో, ఆలమూరు మండలం చెముడులంక గ్రామంలో మొంథా తుఫాన్ కారణంగా నేలకొరిగిన వరి పంట, విరిగిన అరటి చెట్లను పరిశీలించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి. ఉచ్చిలి గ్రామంలో 4 ఎకరాలకు సుమారు 2 ఎకరాల అరటి చెట్లు విరిగి నేలకొరిగిన పరిస్థితి నెలకొంది. ఇది ఇలా ఉండగా మండలం మీద సుమారు 50 శాతం వరకు దెబ్బతిన్నాయన్నారు. అనంతరం జగ్గిరెడ్డి మాట్లాడుతూ నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోనసీమ జిల్లాలోని మొంథాతుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి



అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో బుధవారం ముఖ్యమంత్రి నారచంద్రబాబు నాయుడుఏరియల్ సర్వే అనంతరం ఓడలరేవు చేరుకొని అక్కడి నుంచి రోడ్డు మార్గాన బెండమూర్లంక, ఓడలరేవు చేరుకున్నారు. వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను స్వయంగా పరిశీలించారు.ధాన్యం చేతబట్టుకొని అనంతరం మొంథా తుఫాన్ ప్రభావానికి దెబ్బతిన్న పంట నష్టంపై రైతాంగంతో అధికార యంత్రాంగంతో స్వయంగా మాట్లాడి పంట నష్టం వివరాలు తెలుసుకున్నారు. మొంథా తుఫాన్ రాష్ట్రానికి పెను విపత్తు దీని వల్ల తీవ్రమైన డ్యామేజీ జరిగింది.



ఈదురు గాలుల వల్ల భారీ నష్టం వాటిల్లింద న్నారు. కొన్ని జిల్లాల్లో వరి, వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయన్నారు.టెక్నాలజీ సాయంతో సహాయ చర్యలు చేపట్టి తుఫాన్ ను సమర్థవం తంగా ఎదుర్కొన్నామన్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తీవ్రమైన నష్టం వాటిల్లింది. సత్వరమే స్పందించి చాలా వరకు నష్టాన్ని నియంత్రించగలిగాం తుఫానుపై ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుని ముంద జాగ్రత్తలు తీసుకుని ప్రాణనష్టం లేకుండా చూశామన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం పునరావాస కేంద్రాల తనిఖీతో పాటు ప్రజలతో ముఖాముఖిగా సంభాషించారు. గతంలో వచ్చిన హరికేన్ లాంటి తుఫాన్ వచ్చి ఉంటే ఎన్ని లక్షల కొబ్బరి చెట్లు నేలమట్టమయ్యేవో ఊహించలేమన్నారు.

మొంథా తుఫాన్ వల్ల ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదన్నారు. చాలా వరకు ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. ఆస్తి నష్టంపై నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటాం అని స్పష్టంచేసారు. 2200 క్యాంపులు ఏర్పాటు చేసి 1.80 లక్షల మందికి పునరావాసం కల్పించామన్నారు. అర్థరాత్రి 1 వరకు పరిస్థితిని పర్యవేక్షించా మన్నారు. ప్రస్తుత పరిస్థితి ఎలా ఉందో చూద్దామని స్వయంగా పర్యటనకు వచ్చానన్నారు. అత్యవసర పరిస్థితుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాను ఆపవలసి వచ్చిందన్నారు. తిరిగిపునరుద్ధరించబడుతుందన్నారు. 4 సబ్ స్టేషన్లు మినహా అన్ని సబ్ స్టేషన్ల ద్వారా విద్యుత్ సరఫరా చేశామన్నారు.రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా ప్రతి అంశాన్ని పర్య వేక్షిస్తున్నాం.అన్ని శాఖల అధికారులు అప్రమత్త తతో పనిచేసేలా చర్యలు తీసుకున్నామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు,కలెక్టర్లు, అధికారయంత్రాంగం సమిష్టిగా పనిచేశార న్నారు. ఇద్దరు మినహా యించి ఎక్కడా ప్రాణ నష్టం సంభవించలేదు. పరిహారం చెల్లించే విషయంపైఆదేశాలిచ్చాం త్వరలోనే అందిస్తాం.వరి పంట, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి.నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, పర్చూరులో పంటలు నీట మునిగాయి.కోనసీమలో 70-75 కి.మీల వేగంతో గాలులు వీచాయి.ఈ క్రమంలో పెను ప్రమాదం తప్పింది.కొంత మేర నష్టం సంభవించింది .ఆస్తి నష్టం లెక్కలు తెప్పించుకొని పరిహారం అందిస్తాం . నష్టపరిహారం కౌలు రైతులకు కూడా వర్తింప జేస్తాం అన్ని అంశాలపై సమీక్షించి స్పష్టమైన రిపోర్టులు తెప్పించుకొని పరిహారం అందిస్తాం . పునరావాస కేంద్రాల్లో మూడు రోజుల పాటు భోజనం, వసతి విషయంలో ప్రజలు సంతోషంగా ఉన్నారు .

బాధిత ప్రజలకు 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, లీటర్ ఆయిల్, కేజీ ఉల్లిపాయలు, కేజీ ఆలుగడ్డ, కేజీ పంచదార అందించడం జరిగింది . వేట నిషేధం నేపథ్యంలో మత్స్యకారులకు, అదే విధంగా చేనేత కార్మికులకు 50 కేజీల బియ్యాన్ని ప్రత్యేకంగా అందిస్తున్నామని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు వివరించారు ,

## ఓడలరేవులో తుఫాను బాధిత రైతులను పరామర్శించిన సీఎం చంద్రబాబు నాయుడు



అమలాపురం,ప్రజాభూమి ప్రతినిధి.

డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని మొంథా తుఫాన్ ప్రభావితప్రాంతాల్లో పర్యటించిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుఏరియల్ విజిట్ అనంతరం ఓడలరేవు చేరుకొని అక్కడి నుంచి రోడ్డు మార్గానఅల్లవరం మండలం బెండమూర్లంక, ఓడలరేవు చేరుకున్న సీఎం వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను స్వయంగా పరిశీలించిధాన్యం చేతబట్టుకొని అనంతరం మొంథా తుఫాన్ ప్రభావానికి దెబ్బతిన్న పంట నష్టంపై ఆరాతీశారు. రైతాంగంతో, అధికార యంత్రాంగంతో స్వయంగా మాట్లాడి పంట నష్టం వివరాలుతెలుసుకున్నాడు.మొంథా తుఫాన్ రాష్ట్రానికి పెను విపత్తు.దీని వల్ల తీవ్రమైన డ్యామేజీ జరిగిందని ఈదురుగాలుల వల్ల భారీ నష్టం వాటిల్లింది తెలిపారు.టెక్నాలజీ సాయంతో సహాయ చర్యలు చేపట్టాం అని తుఫాన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నాం అని సీఎం చంద్రబాబు నాయుడుతెలిపారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తీవ్రమైన నష్టం వాటిల్లిం దని సత్వరమే స్పందించి చాలా వరకు నష్టాన్ని నియంత్రించగలిగామని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.మొంథా తుఫానుపై ముందుగానే ప్రణాళికసిద్ధంచేసుకున్నామని ముందు జాగ్రత్తలు తీసుకుని ప్రాణనష్టం లేకుండా చూశామని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.అనంతరం స్థానిక మీడియాతో మాట్లాడిన సీఎం చంద్రబాబునాయుడు పునరావాస కేంద్రాల తనిఖీతో పాటు ప్రజలతో ముఖాముఖిగా సంభాషించిన సీఎంగతంలో వచ్చిన హరికేన్ లాంటి తుఫాన్ వచ్చి ఉంటే ఎన్ని లక్షలకొబ్బరి చెట్లునేలమట్టమయ్యేవో ఊహించలేమని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.చాలా వరకు ఆస్తి నష్టాన్ని నివారించగలిగాం..ఆస్తి నష్టంపై నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.2200 క్యాంపులు ఏర్పాటు చేసి 1.80 లక్షల మందికి పునరావాసం కల్పించామని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.అర్థరాత్రి 1 వరకు పరిస్థితిని పర్యవేక్షించామని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.ప్రస్తుత పరిస్థితి ఎలా ఉందో చూద్దామని స్వయంగా పర్యటనకు వచ్చాననిసీఎంచంద్రబాబునాయుడు తెలిపారు. అత్యవసర పరిస్థితుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాను ఆపామని తిరిగి పునరుద్ధరించామని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.

ఇద్దరు మినహాయించి ఎక్కడా ప్రాణ నష్టం సంభవించలేదని పరిహారం చెల్లించే విషయంపై ఆదేశాలిచ్చామని త్వరలోనే అందిస్తామని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.వరి పంట, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, పర్చూరులో పంటలు నీట మునిగాయని కోనసీమలో 70-75 కి.మీల వేగంతో గాలులు వీచాయని ఈ క్రమంలో పెను ప్రమాదం తప్పిందని కొంత మేర నష్టం సంభవించిందని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.ఆస్తి నష్టం లెక్కలు తెప్పించుకొని పరిహారం అందిస్తామని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.నష్టపరిహారం కౌలు రైతులకు కూడా వస్తుందని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.అన్ని అంశాలపై సమీక్షించి స్పష్టమైన రిపోర్టులు తెప్పించుకొని పరిహారం అందిస్తామని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.పునరావాస కేంద్రాల్లో మూడు రోజుల పాటు భోజనం, వసతి విషయంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.బాధిత ప్రజలకు 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, లీటర్ ఆయిల్, కేజీ ఉల్లిపాయలు, కేజీ ఆలుగడ్డ, కేజీ పంచదార అందించామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.వేట నిషేధం నేపథ్యంలో మత్స్యకారులకు, అదే విధంగా చేనేత కార్మికులకు 50 కేజీల బియ్యాన్ని ప్రత్యేకంగా అందిస్తున్నామని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస చర్యలను పర్యవేక్షించిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

సఖినేటిపల్లి, ప్రజా భూమి ప్రతినిధి.

మోంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పునరావాస చర్యలను పరిశీలించడానికి రాష్ట్ర వ్యవసాయ, సహకార, ఉద్యాన మరియు మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఈ రోజు కోనసీమ జిల్లాలోని అంతర్వేది మండలంలోని పల్లెపాలెం గ్రామాన్ని సందర్శించారు. తుఫాన్ సమయంలో గాలివానలు, అధిక వర్షాల ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉందని మంత్రి తెలిపారు. పల్లెపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించి, అక్కడ ఉన్న బాధితులతో మాట్లాడి వారి అవసరాలు, సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి బాధితులకు దుప్పట్లు, మందులు, అవసరమైన నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, తాగునీరు, వైద్య సేవలు త్వరితగతిన పునరుద్ధరించేందుకు అధికారులు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. తరువాత మంత్రి అచ్చెన్నాయుడు గారు గోదావరి నది సముద్ర సంగమ స్థలమైన అంతర్వేది వద్ద తుఫాన్ ప్రభావాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. గోదావరి ప్రవాహం మరియు సముద్ర అలల పరిస్థితిని తెలుసుకుంటూ, స్థానిక మత్స్యకార కుటుంబాలతో మాట్లాడి వారి భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత. ఎటువంటి పరిస్థితుల్లోనూ బాధితులు నిరాశ చెందకుండా చూడడం ప్రభుత్వ బాధ్యత అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, రెవెన్యూ, పోలీస్, వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

# ప్రస్తుత సీజన్లో...
# 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించాం...

- రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తాం...రైతులు అధైర్యపడొద్దు.
- ధాన్యం సేకరించిన 48 గంటలలోగా రైతుల ఖాతాలో నగదు జమ చేస్తాం
- 90 తుఫాన్ సహాయక కేంద్రాలలో 3422 కుటుంబాలకు భోజన, వసతి సదుపాయాలు కల్పించాం
- తుఫాన్ బాధితులు సహాయక కేంద్రం నుండి వెళ్లే సమయం.ఓ కుటుంబాలకు 25 కేజీల బియ్యం, కందిపప్పు, పంచదార, వంట నూనె, రెండు రకాల కూరగాయలు కేజీ చొప్పున అందించాలి
- బాధితులకు మనిషికి వెయ్యి రూపాయలు, గరిష్టంగా కుటుంబానికి 3 వేల రూపాయలు అందించాలి
- పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ప్రస్తుత వ్యవసాయ సీజన్లో రైతుల నుండి రికార్డు స్థాయిలో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం తుఫాన్ సహాయక చర్యలు గురించి పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, తుఫాన్ వలన నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటామన్నారు. గత సంవత్సరం రాష్ట్రంలో 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేశామని, ప్రస్తుత సీజన్లో రికార్డు స్థాయిలో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమును సేకరించేందుకు లక్ష్యంగానిర్ణయించామన్నా రు. ప్రస్తుత వ్యవసాయ సీజన్లో ముందుగా వరి పంట పంటను కోతలు చేసి తుఫాన్ కారణంగా తడిసిన ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్లతో చర్చించామన్నారు.తుఫాన్ కారణంగా జరిగిన పంట నష్టాలపై ఈనెల 30వ తేదీ లోగా నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలోని ప్రతీ రైతు సేవా కేంద్రంలో రైతుల వినియోగార్థం 10 నుండి 30 టార్పాలిన్లను అందుబాటులో ఉంచామని, అవసరం ఉన్న రైతులకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. జిల్లాలో మొంథా తుఫాన్ కారణంగా 95 చెట్లు, 29 విద్యుత్ స్థంబాలు కూలిపోయాయన్నారు. విద్యుత్ స్తంభాలను గంట నుండి రెండు గంటలలోగా తిరిగి ఏర్పాటుచేసి, విద్యుత్ సరఫరా అందించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టరేట్లో 24 గంటపాటూ పనిచేసే కంట్రోల్ రూమ్ ని ఏర్పాటు చేసి, ప్రజలు ఫోన్ ద్వారా తెలియజేసిన ప్రతీ సమస్యను పరిష్కరించా మన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రివర్యులు తుఫాన్ ముందస్తు జాగ్రత్త చర్యలు, సహాయక చర్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారన్నారు. జిల్లాలో తుఫాన్ పునరావాస కేంద్రాలు 90 ఏర్పాటుచేసి, 3422 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి భోజన, వసతి సదుపాయాలు కల్పించామన్నారు. బుధవారం సాయంత్రం వరకు తుఫాన్ సహాయక కేంద్రాలు పనిచేస్తాయని,తుఫాన్ బాధితులు సహాయక కేంద్రం నుండి వెళ్లే సమయంలో కుటుంబానికి 25 కేజీల బియ్యం, కందిపప్పు, పంచదార, వంట నూనె, రెండు రకాల కూరగాయలు కేజీ చొప్పున అందిస్తామన్నారు. చేనేత కార్మికులు, మత్స్యకార కుటుంబాలకు అదనంగా 25 కేజీల బియ్యం అందిస్తామన్నారు. బాధితులకు మనిషికి వెయ్యి రూపాయలు చొప్పున గరిష్టంగా కుటుంబానికి 3 వేల రూపాయలు అందిస్తామని మంత్రి చెప్పారు. జిల్లాలో వ్యవసాయ, ఉద్యానవన పంటలకు, పశుసంవర్ధక, ఆక్వా రంగానికి కలిగిన నష్టాలపై ఈ నెల30వ తేదీ లోగా నివేదికలు సమర్పించాలని ఆదేశించడం జరిగిందన్నారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటామన్నారు. తుఫాన్ అనంతరం సహాయక కార్యక్రమాలను ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగని రీతిలో చేపట్టాలని, భారీ వర్షాల అనంతరం జిలాల్లో ఎక్కడా అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామాలూ, పట్టణ ,నగరాలలో పూర్తి పారిశుధ్య పరిస్థితులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. నదులు, చెరువులు, వాగులు, కాలువల గట్ల పటిష్టతను పరిశీలించాలని, బలహీనంగా గట్లను పటిష్టం చేయాలని ఇరిగేషన్ శాఖాధికారులను ఆదేశించామన్నారు. భారీవర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేయాలనీ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో కైకలూరు, దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గాలలో తుఫాన్ తీవ్రత ఎక్కువగా ఉందన్నారు. జిల్లాలోని 408 గ్రామ/వార్డ్ సచివాలయంలోని సిబ్బందితో టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని ముందస్తు చర్యలు తీసుకున్నదన్నారు. రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కూటమి నాయకులూ, క్షేత్రస్థాయిలో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారన్నారు. జిల్లా యంత్రాంగం తీసుకున్న ముందస్తు జాగ్రత్త చర్యలతో మొంథా తుఫాన్ ను సమర్థవంతంగా ఎదుర్కొన్నామన్నారు. విపత్తు నివారణకు జిల్లా యంత్రాంగం మనసు పెట్టి పనిచేసిందని అధికారులు, సిబ్బందిని మంత్రి అభినందించారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రానున్న రెండురోజులలో జిల్లా అంతటా పెద్దఎత్తున పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలి

-కలెక్టర్ వెట్రి సెల్వి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



రానున్న రెండురోజులలో జిల్లా అంతటా పెద్దఎత్తున పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి బుధవారం తుఫాన్ అనంతరం పారిశుద్ధ్య, సహాయక కార్యక్రమాలు , నష్టం నివారణ అంచనాలపై అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ, మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో భారీ వర్షాలు సంభవించాయని, వర్షాలు కారణంగా గ్రామాలు, పట్టణాలు, నగరాలలో వరదనీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. ఎక్కడా చెత్త లేకుండా శుభ్రం చేయించాలని, త్రాగునీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ చేయించి సరఫరా చేయాలన్నారు. త్రాగునీటి పైపు లైన్లు, డ్రైనేజి పైపు లైన్లు కలవకుండా చూడాలన్నారు. తుఫాన్ కారణంగా దెబ్బ తిన్న పంటల నష్టాలను వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక వెంటనే సమర్పించాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవనాలు, పశుసంవర్ధకం, ఆక్వా నష్టాలకు సంబంధించి సంబంధింత సిబ్బంది వెంటనే ఎన్యూమరేషన్ ప్రారంభించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, ఫీవర్ సర్వే చేయాలనీ, యాంటీ వీనం, డయేరియా, వైరల్ జ్వరాలకు సంబంధించి మందులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో స్టాక్ ఉండేలా చూడాలన్నారు. తుఫాన్ కారణంగా దెబ్బ తిన్న రోడ్లు, కాజ్ వే లు, కల్వర్టు లు, విద్యుత్ స్థంబాలు, పాఠశాల , ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ వసతి గృహాలు, ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మైనర్ ఇరిగేషన్ చెరువులు, కాల్వలు, నదులు గట్లను పరిశీలించి, బలహీన గట్ల పటిష్టపరిచేందుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## వైద్య చికిత్సల కోసం ఆర్థిక సహాయం అందజేత



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

నిరుపేద వితంతు మహిళ అనారోగ్య రీత్యా వైద్య ఖర్చులు నిమిత్తం రూ.7 వేలు జోగాడ చేతులు మీదుగా సహకారం.అంద జేశారు. హెల్పింగ్ హేండ్స్ ఎన్ ఆర్ ఐ ఫౌండేషన్ కువైట్ గ్రూప్ సభ్యులైన రూప సహకారంతో పాలకొల్లు నియోజకవర్గం పెనుమదం చివర లంక వరపు పేటలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరు పేదైన విదువ రాలు లంక ఇందిరమ్మ కు వైద్య ఖర్చులు నిమిత్తం రూ .7000/- లు ఆర్థిక సహకారాన్ని రాహుల్ సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు జోగాడలి ఉమామహేశ్వరరావు చేతులు మీదుగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో లంక మీరయ్య, చుట్టుగుల్ల సురేష్ బాబు, అబోతుల జాన్ బాబు, లంక జాన్ తదితరులు పాల్గొన్నారు.



## తుఫాను పై సమర్థవంతంగా పని చేసిన కూటమి ప్రభుత్వం

చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్

ప్రజా భూమిప్రతినిధి-చింతలపూడి

తుఫాను వల్ల రాష్ట్రంలో ఎక్కడా ఎటువంటి ప్రాణ నష్టం ,ఆస్తి నష్టం కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం సమర్థ వంతంగా పని చేసిందని చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ అన్నారు.బుధవారం చింతలపూడి లో ఏర్పాటు చేసిన తుఫాను బాధితుల పునరావాస కేంద్రాలను ఎంఎల్ ఎ రోషన్ పరిశీలించి బాధితులకు భరోసా ఇచ్చారు.గత నాలుగు రోజులుగా రాష్ట్రంలో అన్ని శాఖలు,కూటమి ప్రజా ప్రతినిధులు అందరూ ఎక్కడ ప్రాణ నష్టం లేకుండా పని చేశారు.అని,పునరావాస కేంద్రాల్లో ఉన్న తుఫాను బాధితులకు అన్ని వసతులు కల్పించినట్లు ఆయన తెలిపారు .ఈ సందర్భంగా చింతలపూడి బాలుర,బాలికల పాఠశాలలో ఉన్న తూఫాను బాధితులను సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ ఎ.రాంబాబు,జన సేన పార్టీ మండల అధ్యక్షుడు చీదరాల మధుబాబు,కూటమి నాయకులు ,సిహెచ్ ధర్మరాజు, టి.రామారావు,తాటి అప్పారావు, కె.శేషగిరిరావు, ఎస్.గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## తీరం దాటిన మొంథా తుఫాను

- ఊపిరి పీల్చుకున్న ప్రజానీకం
- కొనసాగుతున్న భారీ వర్షాలు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



గత వారం రోజులుగా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన మొంథా తుఫాను కాకినాడ నర్సాపురం సమీపంలో మంగళవారం రాత్రి తీరం దాటింది. దీని ప్రభావంతో మంగళవారం రాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు ఈదురు గాలులు వీచ్చాయి. కొబ్బరి చెట్లు, భారీ వృక్షాలు, కరెంట్ పోల్స్ నేలకొరగడంతో మంగళవారం రాత్రి అంతా పశ్చిమ గోదావరి జిల్లాలోని చాలా ప్రాంతాలు అంధకారంలో మగ్గాయి. బుధవారం మధ్యాహ్నం కల్లా విద్యుత్ అధికారులు చాలావరకు పునరుద్ధరించారు. కొన్నిచోట్ల భారీ వర్షాలతో రహదారులు, పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోజువారి వ్యవసాయకు కార్మికులు పనులు లేక ఇంటి వద్దనే ఉండడంతో చేతుల్లో చిల్లిగవ్వలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**వరి,ఆక్వా రైతులకు అపార నష్టం**

మొంథా తుఫాను ప్రభావంతో వరి రైతులకు, ఆక్వా రైతులకు అపార నష్టం సంభవించిందని చెబుతున్నారు. వరిచేలు చాలా ప్రాంతాల్లో నేలకొరిగిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, కోలుకోలేని నష్టం వాటిలిందని పలువురు చెబుతున్నారు. అదేవిధంగా ఆక్వా చెరువులు కూడా పొంగి పొర్ల డంతో రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని చెప్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వమే నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని కోరుతున్నారు. పునరావాస కేంద్రాల్లో తుఫాన్ బాధితులకు భోజన ఏర్పాట్లు అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యవేక్షించారు. నేల కొరిగిన వరిచేలని, డిప్యూటీ స్పీకర్ రఘురాం కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ నాగరాణి సందర్శించి పరిశీలించారు. అదేవిధంగా చిన్న మైన వాణి లంక వద్ద నల్లీ క్రీకు గండిని కూడా జిల్లా కలెక్టర్ నాగరాణి, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, కూటమి నాయకులతో కలిసి సందర్శించి పరిశీలించారు.

## లైన్స్ క్లబ్ మరియు విద్యా వికాస్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు




ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెం ఏజెన్సీ లైన్స్ క్లబ్ మరియు విద్యా వికాస్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదీ నవంబర్ 1వ తేదీన క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు క్లబ్ అధ్యక్షులు దాసరి శేష కుమార్ తెలిపారు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం లోని విద్యా వికాస్ కాలేజీ ఆవరణలో రెండు రోజులపాటు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు హైదరాబాద్ కు చెందిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ సంబంధించిన వైద్యులు సిబ్బంది ఈ శిబిరంలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేస్తారన్నారు ఎంతో వ్యయంతో కూడుకున్న క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా చేయించి అవకాశం ఉన్నందున పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ సమావేశంలో సీనియర్ నాయకులు అట్లూరు సురేష్ మాజీ జోన్ ఛైర్ పర్సన్ లు మద్దిపాటి నాగేశ్వరరావు పంతగాని వెంకన్న క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కొండపల్లి పండు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ స్తంభాలకు.... పశువులను కట్టొద్దు

-మండల పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ హరికృష్ణ

ప్రజా భూమిప్రతినిధి- దెందులూరు



తుఫాను నేపథ్యంలో పశువులను విద్యుత్ స్తంభాలకు కట్టొద్దని దెందులూరు మండలం పశువైద్య శాఖ అధికారి డాక్టర్ హరికృష్ణ అన్నారు. బుధవారం కొవ్వలి పశువైద్యశాలలో ఆయన మాట్లాడుతూ పశువులను సాధారణంగా విద్యుత్ స్తంభాలకు కడుతుంటారని వరుసగా ప్రతి రోజు వర్షాలు రావడంతో స్తంభాలు తోపాటు ఆ ప్రాంతమంతా తడిసి నాని ఉంటాయని ఎలా విద్యుత్ స్తంభాలకు కట్టడం క్షేమకారం కాదన్నారు. కూలిపోయే షెడ్లు గుడిసెల్లో పశువులను కట్టకుండా చూసుకోవాలన్నారు. పశువులకు వేసిన షెడ్లలో దోమతెరలు తప్పకుండా కట్టాలని పశువులకు ఎటువంటి అనారోగ్య లక్షణాలు గమనించిన వెంటనే గ్రామ సచివాలయాల్లో పశు వైద్య సహాయకులను సంప్రదించి వైద్య సేవలు పొందాలని సూచించారు.

# తుఫాన్ సహాయక చర్యలు ముమ్మరం చేయాలి

- జిల్లా యంత్రాంగం తీసుకున్న ముందస్తు చర్యలతో తుఫాన్ నష్టాలను నివారించగలిగాం
- బాధిత కుటుంబాలకు 25 కేజీల బియ్యం, కందిపప్పు, పంచదార, వంట నూనె, రెండు రకాల కూరగాయలు కేజీ చొప్పున అందించాలి
- చేనేత, మత్స్యకార కుటుంబాలకు అదనంగా 25 కేజీల బియ్యం
- బాధితులకు మనిషికి వెయ్యి రూపాయలు, గరిష్టంగా కుటుంబానికి 3వేల రూపాయలు అందించాలి
- పూర్తి పారిశుధ్య పరిస్థితులు ఉండేలా చూడాలి. అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి
- నదులు, చెరువులు, వాగులు, కాలువల గట్ల పటిష్టతను పరిశీలించాలి
- తుఫాన్ సహాయక చర్యలపై అధికారులతో జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్ష




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లాలో తుఫాన్ సహాయక కార్యక్రమాలను ముమ్మరం చేయాలనీ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో బుధవారం తుఫాన్ సహాయక కార్యక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ కార్యదర్శి మరియు తుఫాన్ సహాయక కార్యక్రమాల పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, తో కలిసి అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, ప్రభుత్వ యంత్రాంగం తీసుకున్న ముందస్తు జాగ్రత్త చర్యలతో మొంథా తుఫాన్ ను సమర్థవంతంగా ఎదుర్కొన్నామన్నారు. జిల్లా మంత్రి కొలుసు పార్థసారథి, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఇతర స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నేతలు క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారని, వాటిని అధికారులు పరిష్కరించడం నష్టాన్ని నివారించగలిగామన్నారు. జిల్లా యంత్రాంగం మనసు పెట్టి మంచి స్ఫూర్తితో పనిచేశారని, అదే స్ఫూర్తితో తుఫాన్ అనంతరం సహాయక కార్యక్రమాలను ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగని రీతిలో చేపట్టాలని, వాటితో పాటు ఆస్థి, పంట, పశు నష్టం అంచనాలను ఈనెల 30వ తేదీ నాటికి పూర్తి చేయాలనీ మంత్రి చెప్పారు. భారీ వర్షాల అనంతరం జిలాల్లో ఎక్కడా అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామాలూ,పట్టణ,నగరాలలో పూర్తి పారిశుధ్య పరిస్థితులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నదులు, చెరువులు, వాగులు, కాలువల గట్ల పటిష్టతను పరిశీలించాలని, బలహీనంగా గట్లను పటిష్టం చేయాలన్నారు. జిల్లాలో 90 తుఫాన్ సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి,3422 కుటుంబాలకు చెందిన7వేల మందికి భోజన, వసతి సదుపాయాలు కల్పించామన్నారు. జిల్లాలో తుఫాన్ తీవ్రత తగ్గుముఖం పట్టడంతో సహాయక శిబిరాలు బుధవారం రాత్రి వరకు నిర్వహిస్తామని, బాధిత కుటుంబాలకు కేంద్రం నుండి వెళ్లే సమయం.ఓ కుటుంబాలకు 25 కేజీల బియ్యం, కందిపప్పు, పంచదార, వంట నూనె, రెండు రకాల కూరగాయలు కేజీ చొప్పున అందించడం జరుగుతుందని,చేనేత కార్మికులు, మత్స్యకార కుటుంబాలకు అదనంగా 25 కేజీల బియ్యం అందించడం జరుగుతుందన్నారు. బాధితులకు మనిషికి వెయ్యి రూపాయలు, గరిష్టంగా కుటుంబానికి 3 వేల రూపాయలు అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లాలో పంట నష్టాల అంచనాలను ఈనెల 30వ తేదీ లోగా పూర్తిచేయాలని, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య శాఖలకు చెందిన అధికారులు క్షేత్రస్థాయిలో వారి శాఖలను సంబంధించి పంట నష్టాలను పరిశీలించి వెంటనే నివేదికలను సమర్పించాలన్నారు. జిల్లాలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ స్తంభాలను వెంటనే పునర్నిర్మించాలన్నారు. జిల్లాలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలోని రేషన్ షాపులలో రెండు రోజులు ముందుంగానే అత్యవసరంగా నిత్యావసర సరుకులను సిద్ధం చేశామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ కార్యదర్శి మరియు తుఫాన్ సహాయక కార్యక్రమాల పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి కాంతిలాల్ దండే మాట్లాడుతూ, విపత్తు నివారణ నిర్వహణలో జిల్లా యంత్రాంగం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుని సమిష్టిగా పనిచేయడంతో తుఫాన్ నష్టాలను తగ్గించగలిగామని, ముఖ్యంగా తుఫాన్ ప్రభావిత లంక గ్రామాలలో ప్రజలు తుఫాన్ కారణంగా ఎటువంటి ఇబ్బంది పడకుండా అధికారులు తీసుకున్న చర్యలను, జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. ఇటువంటి కార్యక్రమంలో తాను పాలుపంచుకోవడం తనకు ఆనందంగా ఉందన్నారు.

తుఫాన్ అనంతరం సహాయక చర్యలను కూడా అదే స్ఫూర్తితో అధికారులు, సిబ్బంది చేపట్టాలన్నా రు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ, మంత్రులు, ప్రజాప్రతినిధులు, తుఫాన్ ప్రత్యేక అధికారులు అందించిన సూచనలతో తుఫాన్ కు ముందుగానే ప్రజలను సహాయక కేంద్రా లకు తరలించడంతో ఎటువంటి ప్రాణ నష్టం సంభవించ లేదన్నారు. జిల్లాలో అధికారులు, సిబ్బంది అందరూ విపత్తు సమయంలో బాధ్యతగా పనిచేసి ప్రాణ, ఆస్థి, పశు నష్టం జరగకుండా చూడగలిగారన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్
14
గురువారం 30, అక్టోబర్ 2025

# ఆస్తి, పంట నష్టం వివరాలను అధికారులకు ఇవ్వండి

- ఎంపీ పుట్టా మహేష్ కుమార్
- రోజంతా తుఫాను సహాయ చర్యల్లోనే ఎంపీ పుట్టా మహేష్ కుమార్
- తుఫాన్ ప్రభావిత గ్రామాల నుంచి ఎంపీకు ఫోన్లు.
- అధికారులు, పార్టీ నాయకులతో సహాయ చర్యలు
- పగలు గ్రామాల్లో పర్యటనలు, రాత్రి సమయంలో కూడా టెలిఫోన్ కాల్స్‌తో అప్రమత్తం చేసిన ఎంపీ.





ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

తీవ్ర తుఫాను సందర్భంగా ఏ సమయంలో ఎటువంటి సహాయం కావాలన్నా సంప్రదించమని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ఫోన్ నెంబర్లతో సహా ఇచ్చిన ప్రకటనకు పలు గ్రామాల నుంచి స్పందన వచ్చింది. ముఖ్యంగా టీ.నరసాపురం, పోలవరం, ముదినేపల్లి మండలాల నుంచి ఎంపీ ఫోన్ కు మంగళవారం రాత్రి 11:00 నుంచి, బుధవారం ఉదయం వరకూ పలువురు కాల్ చేసి తమకు తుఫాన్, భారీ వర్షాలు, తీవ్ర గాలులు కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. కాల్స్ కు స్పందించి బాధితులతో స్వయంగా మాట్లాడిన ఎంపీ వెంటనే వెళ్లి వారిని ఆదుకోవలసిందిగా ఆయా ప్రాంతాల మండల పార్టీ నాయకులను, అధికారులను ఆదేశించారు.కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెం 14 వ వార్డులో కరెంటు వైర్లు క్రిందకి వేలాడుతూ ప్రజల భయాందోళన గురవుతున్న సమయంలో ప్రజలు మండల టిడిపి అధ్యక్షులు పారేపల్లి నరేష్ ఫోన్ ద్వారా ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కుమార్కి సమస్యను తెలియజేయడం జరిగింది. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడ ప్రజలకు ఇబ్బంది లేకుండా కరెంటు సమస్యను తీర్చాలని, తుఫాన్ కారణంగా ఒరిగిపోయిన చెట్లను వెంటనే తొలగించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.పోలవరం మండలం పాతపట్టిసం గ్రామం వద్ద కొవ్వాడ కాల్వ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో గ్రామస్థులు ఆందోళన చెందుతూ ఫోన్ చేయడంతో స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కాలువ డిఈ తో, ఇతర అధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. కాలువ ప్రవాహాన్ని నిరంతరం గమనిస్తూ ఉండాలని, ప్రజలకు ధైర్యం చెప్పాలని, సహాయ చర్యలకు సిద్ధంగా ఉండాలని, పరిస్థితి ప్రమాదకరంగా మారితే, పై అధికారుల దృష్టికి, తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.మూడు రోజులుగా జిల్లాలో తుఫాను సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పలు తుఫాను ప్రభావిత గ్రామాల ప్రజలతో టెలిఫోన్ కాల్స్ ద్వారా మాట్లాడుతూ.. తుఫాన్ తీవ్రత తగ్గిందని, అధికారులు, నాయకులు గ్రామాలలో అప్రమత్తంగా ఉండి సమర్ధవంతంగా పనిచేశారని, ఎక్కడైనా ఆస్తి నష్టం, పంట నష్టం, పశు నష్టం జరిగితే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మూడు రోజులుగా పగలంతా తుఫాను ప్రభావిత గ్రామాల్లో పర్యటిస్తూ, రాత్రి సమయంలో కూడా తన క్యాంపు కార్యాలయం ఉండి, తన మొబైల్‌కు వస్తున్న కాల్స్ కు స్పందిస్తూ, సహాయ చర్యలు చేపడుతున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఎంపీ స్పందనకు పలు గ్రామాల ప్రజల, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు

**-ఎక్సైజ్ శాఖ సిఐ పి.అశోక్**



ప్రజాభూమి ప్రతినిధి-చింతలపూడి

చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటాం అని చింతలపూడి ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సి ఐ పి.అశోక్ అన్నారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీలత ఆదేశాల మేరకు చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల తిమ్మిరెడ్డిపల్లి గ్రామంలో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించినట్లు సి ఐ అశోక్ తెలిపారు.ఈ దాడుల్లో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న కె.రాజేశ్వరి అనే మహిళ వద్ద ఐదు డ్యూటీ పెయిడ్ అనధికార మద్యం సీసాలను స్వాధీన పరచుకొని,మహిళాపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ స్టేషన్ ఎస్సై అబ్దుల్ ఖలీల్,సిబ్బంది పాల్గొన్నారు.

### విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు

## ఎంతగా శ్రమించామో అంతే దీటుగా సహాయక చర్యలు

**ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి**



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

విపత్కర పరిస్థితులనెదుర్కొంనేందుకు ఎంతగా శ్రమించామో అంతేధీటుగా సహాయక కార్యక్రమాల్లోనూ మమేకమవుతూ వస్తున్నామని, బాధితుల్లో పూర్తి భరోసా నింపుతున్నామని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. మొంథా తీవ్ర తుఫాన్ హెచ్చరికలు ప్రారంభమైనప్పటి నుంచి తుఫాన్ తీరందాటేంత వరకూ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రజలకు భరోసా నింపే విషయంలో ఎమ్మెల్యే బడేటి చంటి చూపిన చొరవ అత్యంత ఆదర్శనీయంగా, స్ఫూర్తివంతంగా నిలుస్తూ వచ్చింది. నేను నాయకుడ్ని కాదు ప్రజాసేవకుడ్ని అని తనను తాను అభివర్ణించుకునే ఎమ్మెల్యే బడేటి చంటి ఆ మాటలను చేతల్లో చేసి చూపించారు. తుఫాన్ విసిరిన ఒక్కో సవాల్‌కు ప్రణాళికాబద్ధంగా చెక్ పెడుతూ వచ్చారాయన. ప్రధానంగా వర్షపునీటితో డ్రైన్లు, రోడ్లు మునగకుండా డ్రైన్‌ల ద్వారా వర్షపునీరు సజావుగా పారేందుకు అవసరమైన పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టేలా కార్పొరేషన్ అధికార, సిబ్బందికి కీలక ఆదేశాలిస్తూ ఆ పనులను స్వయంగా పర్యవేక్షించిన ఎమ్మెల్యే చంటి మరోపక్క నగరవాసుల్లో అదే స్థాయిలో ధైర్యాన్ని నింపారు. ఎటువంటి పరిస్థితులు తలెత్తినా ప్రజలకు తానున్నాననే భరోసానిస్తూ వచ్చారు. ఇదేక్రమంలో అవసరమైన ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం, లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాల్లోనికి తరలించడం వంటి చర్యలను దగ్గరుండి ఎంతో బాధ్యతగా పర్యవేక్షించారాయన. బాధితులను కేవలం కేంద్రాల్లోకి తరలించి వదిలేయకుండా అక్కడ వారికి అందుతోన్న వసతులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ వచ్చిన ఎమ్మెల్యే చంటి బాధితుల సహాయార్థం ఏలూరు శనివారపు పేట, కోట దిబ్బలోని కస్తూరిబా నగరపాలక బాలికోన్నత పాఠశాలల్లో ఏర్పాటుచేసిన రెండు పునరావాస కేంద్రాలను బుధవారం తెల్లవారుజామునే సందర్శించారు. బాధితులతో స్వయంగా మట్లాడి, వారి బాగోగులు తెలుసుకున్న ఎమ్మెల్యే చంటి,,, వారికి అల్పాహారాన్ని, టీ, కాఫీలను స్వయంగా అందించారు. అలాగే వృద్ధులతో మాట్లాడీ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో ఉన్న కొందరికి స్వయంగా ఎమ్మెల్యే చంటి మాత్రలను పంపిణి చేయడంతో బాధితులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. పునరావాస కేంద్రంల్లో ఏర్పాటుచేసిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే చంటి,,, ఇదేసమయంలో ఆరోగ్య సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. వారిలోనూ స్ఫూర్తిని నింపారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, సెక్రటరీ రెడ్డి నాగరాజు, అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ ఛైర్మన్ అమరావతి అశోక్, డివిజన్ ఇంచార్జులు చోడే బాలు, చేకూరి గణేష్, సోమిశెట్టి రాము, కడియాల విజయలక్ష్మి, టిడిపి నాయకులు లంకపల్లి మాణిక్యాలరావు, కొట్టు శ్రీను, పేరక రామారావు ఉన్నారు.

# తుఫాను బాధితులకు తక్షణ సహాయక చర్యలు

- కె.సాయిరాజు తాసిల్దార్ పోలవరం తాసిల్దార్
- తుఫాను బాధితులకు గుంజవరంలో పునరవాస కేంద్రం ఏర్పాటు



ప్రజా భూమి ప్రతినిధి-పోలవరం

పోలవరం మండలంలో మొంథా తుఫాన్‌ను వివిధ శాఖల అధికారుల సమన్వయంతో సమర్థంగా ఎదుర్కొన్నామని పోలవరం తాసిల్దార్ సాయి రాజు అన్నారు. మండలంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ శాఖల అధికారుల సమన్వయంతో మొంథా తుఫాన్ ను ఎదుర్కొన్నామని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ సెల్వి ఆదేశాల మేరకు తుఫాను సమాచారాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు తెలియజేస్తూ మండల ప్రజలకు, రైతులకు తగు సూచనలు ఇచ్చి సురక్షిత ప్రాంతాలకు తరలించమన్నారు. గత రాత్రి పోలవరంలో 17.25 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని, ఎడతెరిపి కురిసిన వర్షంలో వివిధ శాఖల అధికారులతో తుఫాను భద్రత చర్యలు చేపట్టామని ఆయన అన్నారు. ఏజెన్సీ గిరిజన గ్రామాలలో వాగులు, వంకలు పొంగి పొర్లయని గిరిజన గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టామని ఆయన అన్నారు. గుంజవరం అంగన్వాడీ కేంద్రంలో తుఫాను బాధితులకు పునరవాస కేంద్రం ఏర్పాటు చేశామని, ఏడు కుటుంబాల వారికి వసతి ఏర్పాట్లు చేశామని అన్నారు. మండలంలో 370 ఎకరాల వరి చేలు, 90 ఎకరాల మినుముల చేలు నీట మునిగినట్లు సమాచారమని ఆయన అన్నారు. తుఫాన్ తగ్గిన తర్వాత పంట నష్టం పై పూర్తి నివేదిక వచ్చిన తర్వాత రైతులకు పూర్తిగా న్యాయం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. తుఫాన్‌ను పరిస్థితిని ఎదుర్కోవడాని కి అధికారులందరూ సంసిద్ధంగా ఉన్నారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం డిప్యూటీ తాసిల్దార్ కంభంపాటి శ్రీనివాస్ వీఆర్వో లు ఆకాష్, చిన్న ఉన్నారు.



## పునరావాస కేంద్రంలో సేవలు శూన్యం

**-సిపిఎం కన్వీనర్ - సీతారామయ్య**

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

తుఫాన్ ఎఫెక్ట్తో జీలుగుమిల్లి మండల కేంద్రంలో సంచార జీవులు గుడిసెలు వేసుకుని ఉండేవారిని జూనియర్ కాలేజీలో కి తరలించి పునరావాస కేంద్రంలోకి పంపిన వారికి సేవలు శూన్యమని సిపిఎం జీలుగుమిల్లి మండల కన్వీనర్ సిరి బత్తుల సీతారామయ్య ఆరోపించారు. ఈ సందర్భ గా పునరావాస కేంద్రంలో ఉన్నవారిని పరామర్శించి వివరాల అడిగి తెలుసుకున్నారు. మూడు రోజుల క్రితం పునరావసకేంద్రానికి తీసుకొచ్చి ఒక రాత్రి ఫ్రైడ్ రైస్ ప్యాకెట్లు ఇచ్చి సరి పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు అని చెప్పారు. ఇప్పుడు తుఫాను ఉన్నన్ని రోజులు సకల సదుపాయాలు చూడాలని ఈ సందర్భంగా అధికారులను ఆయన కోరారు.

# ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటుంది

- తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరికి న్యాయం
- బొరగం శ్రీనివాస్,ఏపి ట్రైకార్ చైర్మన్..



ప్రజా భూమి ప్రతినిధి-పోలవరం

తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్నిరకాలుగా ఆదుకుంటుందని ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని స్థానిక బీసీ కాలనీ, పట్టిసీమలో లోతట్టు ప్రాంతాలలో బుధవారం ఆయన పర్యటించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఈదురుగాలుల వల్ల నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంద తుఫాన్ ప్రభావం రాష్ట్రంపై ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలతో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని ఆయన అన్నారు. మండలంలోని స్థానిక బీసీ కాలనీలో చుట్టిగుంట చెరువు నిండిపోతుందని స్థానికులు ఫిర్యాదు చేయగా, మోటర్లతో చెరువులో నీటిని బయటికి తోడించాలని స్పెషల్ ఆఫీసర్ ని ఆదేశించారు. చుట్టుగుంట చెరువు ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అధికారులు వారికి సహాయ చర్యలు అందించాలని ఆయన అన్నారు. తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని, ఈదురు గాలిలో ఉన్న పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జి.ప్రభాకర్, పోలవరం ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు,డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్, మాజీ పంచాయతీ ఉపసర్పంచ్ మంగిన వెంకటరమణ, పట్నాల నారాయణరావు, ముంగర వెంకటరమణ పాల్గొన్నారు.

## దేవుని చిత్తాన్ని నెరవేర్చాలి

**-డివిజనల్ కమాండర్ మేజర్ యేసు రాజ్యం లత**




ప్రజా భూమిప్రతినిధి-దెందులూరు

దేవుని చిత్తాన్ని నెరవేర్చే వారిగా నూతన మనసు కలిగి ప్రార్థించటమే ఉపవాస ప్రార్థనల లక్ష్యమని సాల్వేషన్ ఆర్మీ ఏలూరు జిల్లా డివిజనల్ కమాండర్ మేజర్ యేసు రాజ్యం లత అన్నారు. బుధవారం దెందులూరు గౌడ వీధిలోని సాల్వేషన్ ఆర్మీ మిలీనియం చర్చిలో కూర్ ఆఫీసర్ మేజర్ ఎం రమణయ్య ఆధ్వర్యంలో మూడు రోజులు ఉపవాస ప్రార్థనలను డివిజనల్ కమాండర్ ప్రారంభించారు. స్పష్టమైన ఉద్దేశం కలిగి ఉపవాసం చేయాలన్నారు. ఆధ్యాత్మిక వ్యక్తిగత అభివృద్ధికి దేవుని ఆజ్ఞలకు అనుగుణంగా ఆధ్యాత్మిక జీవన విధానం పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉపవాస ప్రార్థనలో సంఘ పెద్దలు గృహ సమితి సభ్యులు సండే స్కూల్ చిన్నారులు సంఘస్తులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన కామినేని శ్రీనివాస్



ప్రజా భూమి ప్రతినిధి- కైకలూరు

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ గంమొంథా తుఫాన్ కారణంగా గూడు కోల్పోయిన వారి కోసం భైరవపట్నం హై స్కూల్ మరియు కైకలూరు మార్కెట్ యార్డు లలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్బంగా కామినేని మాట్లాడుతూ తుఫాన్ కారణంగా భారీగా వీచిన గాలులు కారణంగా గూడు కోల్పోయి ప్రభుత్వ సాయం కోసం చూస్తున్న వారు ఈ పునరావాస కేంద్రాలను వినియోగించుకోవాలని అన్నారు. వీరికి అవసరమయ్యే ఆహారాన్ని, మందులను అందజేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో బాధితుల సహాయార్థం ప్రభుత్వం చేసే సహాయం తో పాటుగా పార్టీలకు అతీతంగా దాతలు మరియు స్వచ్ఛంద సేవా సంస్థలు మానవత్వంతో ముందుకు వచ్చి సహాయం కోసం చూస్తున్న వారిని ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**-ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ పద్మశ్రీ ప్రసాద్**



ప్రజాభూమిప్రతినిధి - పెదపాడు

మొంథా తుఫాన్ ప్రభావంతో ఏలూరు జిల్లా పలు ప్రాంతాలు వర్షాలకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ పెదపాడు మండలంలోని నాయుడుగూడెం, రాజుపేట, వట్లూరు, పెదపాడు గ్రామాలను సందర్శించి పంట నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ పెదపాడు మండలం పరిధిలో గ్రామాలను పరిశీలించడం జరిగిందని తుఫాన్ వల్ల పంట నష్టాలను అధికారులతో అంచనా వేయించి ప్రభుత్వానికి నివేదించుకున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కొంతమంది రైతులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆరాతీశారు. వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ధైర్యం చెబుతూ, ప్రభుత్వం నుండి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రైతులు తమ సమస్యలను వివరించగా, ఘంటా పద్మశ్రీ ప్రసాద్ వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారులకు నష్టాన్ని అంచనా వేసి త్వరితగతిన నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పెదపాడు వ్యవసాయ శాఖ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులను అన్ని రకాల ఆదుకుంటాం

**-జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మధు బాబు**

ప్రజా భూమిప్రతినిధి-చింతలపూడి



తుఫాను వల్లన ప్రజలకు ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాం జనసేన పార్టీ మండలం అధ్యక్షులు చిదరాల మధుబాబు అన్నారు. చింతలపూడి నగర పంచా యతీలో బాలికల పాఠశాల వద్ద కల్పించినా పునరావాస కేంద్రంని చింతలపూడి తహసీల్దార్ ప్రమద్వర డిప్యూటీ తహసీల్దార్ లతో కలసి భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ తుఫాన్ బాధితులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చూసు కున్నట్లు తెలిపారు.చింతలపూడి మండలంలో ఎమ్మెల్యే రోషన్. కుమార్ ఆదేశాలు మేరకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా, ఎప్పటికికప్పుడు అధికారులతో మాట్లాడుతూన్నాను.ఎవరికైనా ఇబ్బందులు ఉంటే కాల్ చేయాలనీ, ఎవరు ఇబ్బందులు పడవద్దని తెలిపారు.కూటమి ప్రభుత్వంలో తుపాన్ ముందు జాగ్రత్త తీసుకోవటం వల్లన నష్టాన్ని చాలా వరకు తగ్గించింది.ఎమ్మెల్యే రోషన్ నాలుగు మండలల అధికారులతో గంట గంటకి ఫోన్ ద్వారా పరిస్థితిని తెలుసుకున్నట్లు మధుబాబు వివరించారు.

# "అనంత" నగరాభివృద్ధికి సమష్టిగా పనిచేద్దాం

- మొక్కల పెంపకం, పరిశుభ్రతతో క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చాలి
- మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



ప్రజాభూమి ప్రతినిధి-అనంతపురము

అనంతపురం నగర పాలక సంస్థ పరిధిలో అందరం కలిసి నగరాభివృద్ధిని సాధిద్దామని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ మేయర్ వసీం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, స్థానిక శాసనసభ్యులు దగ్గుపాటి వెంకట ప్రసాద్, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ కమిషనర్, డివిజనల్ కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అనంతపురం అర్బన్ ను క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చాలని, సిటీలో మొక్కలను విరివిగా పెంచి పచ్చదనం పెంపొందించాలని సూచించారు. మున్సిపాలిటీలో శానిటరీ ఇన్స్పెక్టర్ల కొరత లేకుండా పోస్టులు భర్తీ చేయాలని, కార్పొరేషన్ లో డ్రైనేజ్ సమస్యకు సంబంధించి డీపీఆర్ సిద్ధం చేయాలని సూచించారు. అలాగే, అర్బన్ లో హెల్త్ సెంటర్స్ ఎప్పటికప్పుడు మందులు కొరత లేకుండా చూసుకోవాలని, తెలియజేశారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారులు కూడా వచ్చేటట్లు చూడాలని ఎంపీ , ఎమ్మెల్యే సంయుక్తంగా తెలియజేశారు. అర్బన్ లో అవసరమైన చోట అమృత్ స్కీం కింద బ్రిడ్జుల నిర్మాణం చేపట్టాలని, అర్బన్ పరిధిలో స్మార్ట్ సిటీ ఏర్పాటు చేయడానికి కౌన్సిలర్లు అందరూ కృషి చేయాలని వారు కోరారు. అర్బన్ లో వాటర్ టాక్స్ పూర్తిస్థాయిలో చేయించడానికి కార్పొరేటర్లు కృషి చేయాలన్నారు. జిల్లా నుండి వివిధ ప్రాంతాలకు వెళ్ళు మార్గాల్లో గుత్తి రోడ్ తాడిపత్రి రోడ్డు, పి టి సిలో, కలెక్టరేట్ వద్ద బస్సు షెల్టర్లు ఎంపీ ల్యాండ్ కింద మంజూరు చేస్తామని ఎంపీ తెలిపారు. జిల్లాలో గుర్తుండేలా అశోక చక్రం, ప్రపంచ ప్రఖ్యాత శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని ఎంపీ అన్నారు. అర్బన్ లో కుక్కల సమస్యనే త్వరగా పరిష్కరించాలని ఎంపీ సూచించారు. అర్బన్ లో పరిశుద్ధ కార్మికులకు రావలసిన వేతనాలు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రావలసిన ఈఎస్ఐ మొదలైనవి ఇప్పించాలని, అర్బన్ లో హౌసింగ్ కింద అర్హత ఉన్నవారు ఒకటి, రెండు, మూడు విధానంలో పూర్తి చేయాలని ఆయన తెలియజేశారు. అర్బన్ లో అవసరమైనటువంటి టాయిలెట్స్ ని స్వచ్ఛంద కార్పొరేషన్ ద్వారా కృషి చేయాలని, పట్టణంలో స్థానిక శాసనసభ్యులు చొరవతో డ్రైనేజ్ సమస్యలు లేకుండా చూస్తున్నారని ఎంపీ తెలియజేశారు. కౌన్సిల్ సమావేశంలో అధికారులందరూ పాల్గొని, కౌన్సిలర్లకు అడిగిన సమస్యలను సరైన సమాధానం ద్వారా సమస్యను పరిష్కరించి ప్రజలకు మంచి సేవ కార్యక్రమం నిర్వహించాలని ఎంపీ కోరారు.

## బాలింత మృతిపై విచారణ



ప్రజాభూమి ప్రతినిధి-హిందూపురం టౌన్

గత ఎనిమిది నెలల క్రితం ప్రభుత్వాసుపత్రిలో అధిక రక్తస్రావం జరిగి బాలింత ప్రీతి మృతి చెందింది. ఆ సమయంలో ప్రీతి భర్త హరి, బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేసి అప్పటి మెడికల్ సూపరిటెండెంట్ కు మృతి పై విచారణ చేపట్టాలని కోరారు. దీనిపై ఆ సమయంలో ఆయన ఉన్నతాధికారులకు సమస్యను వివరించారు. దీనిపై పుట్టపర్తి, కదిరి, ధర్మవరం, మడకశిర వైద్య బృందాన్ని అధికారులు విచారణ కోసం నియమించారు. బుధవారం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ఆ సమయంలో విధుల్లో ఉన్న వైద్యురాలు నీరజతో మృతిపై సమగ్ర విచారణ చేపట్టారు. అనంతరం విచారణ అధికారులు నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.

## తుఫాను ముంపు రైతులను ఆదుకోవాలి

### వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి డిమాండ్



ప్రజాభూమిప్రతినిధి-గుంతకల్లు

తుఫాను కారణంగా ఇటీవల కురుస్తున్న వర్షాలకు రాష్ట్రంలో రైతులు వేసిన పలు పంటలు పూర్తిగా తుడుచుకు పెట్టుకుపోయాయని ప్రభుత్వం తక్షణమే రైతులకు జరిగిన నష్టానికి సంబంధించి వెంటనే పరిహారం అందజేయాలని ఆయనకు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గుత్తి మండలం దాని పల్లి గ్రామంలో వైసిపి ఐటి విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలకు ఇన్పుట్ సబ్సిడీ బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే తుఫానుకు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ఎకరాకు రూ. 25 వేల చొప్పున పరిహారం అందజేయాలన్నారు. అలాగే పండ్ల తోటలకు ఎకరాకు రూ 50 వేల రూపాయలు చెల్లించాలని సూచించారు. ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం రైతులు మోసం చేస్తుందని దుయ్యబట్టారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శ్రమదానం

ప్రజాభూమి ప్రతినిధి-హిందూపురం టౌన్

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం సౌజన్యంతో పట్టణంలోని బాలయేసు డిగ్రీ కళాశాల, ఎన్ ఎస్ పి ఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరంలో భాగంగా వాలంటీర్లు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం బాల యేసు కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో హిందూపురం రూరల్ మండలం బేవినహళ్లి పంచాయితీ సంజీవరాయుని పల్లెలో సేవా కార్యక్రమాలను నిర్వహించి, పాఠశాల విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

# విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

## సమీక్షా సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్ ఓ మంజువాణి



ప్రజాభూమి ప్రతినిధి-హిందూపురం టౌన్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మంజువాణి వైద్యులకు సూచించారు. బుధవారం జిల్లా ప్రభుత్వాసుపత్రి పిపి యూనిట్ కార్యాలయంలో పీహెచ్ సి, పట్టణ ఆరోగ్య ఉపకేంద్ర వైద్యులతో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సురేష్ బాబు తో కలిసి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ మంజువాణి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వర్షాకాలంతో పాటు ఒక్కసారిగా తుఫాన్ రావడంతో వాతావరణం లో తీవ్ర మార్పులు రావడం జరిగిందని తెలిపారు. దీంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని, ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలను అందిస్తూ, వారి ప్రాంత ప్రజలకు సీజనల్ వ్యాధుల పైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రతివారం గర్భవతులను పరీక్షించి, హై రిస్క్ గర్భవతులను గుర్తించి సుఖ ప్రసవాలు జరిగే విధంగా చూడాలన్నారు. అలాంటి కేసులపైన ఆశా వర్కర్లను అప్రమత్తం చేసి అత్యవసర సమయంలో అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు.

అన్ని పారా మీటర్స్ లో 100 శాతం వృద్ధి తప్పనిసరి అన్నారు. ఎన్ సి డి, ఆర్ సి హెచ్, హై రిస్క్ ప్రెగ్నెన్సీ, ఇమ్యూనైజేషన్ తదితర సర్వేలను సమగ్రంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ వైద్యాధికారిణి జయం పద్మజ, వైద్యులు పాల్గొన్నారు.

# ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసిన సర్పంచ్ మైగాపుల విజయదుర్గ




ప్రజా భూమి ప్రతినిధి-పోలవరం

తుఫాన్ ప్రభావంతో వీచిన ఈదురు గాలులు వర్షం కారణంగా పోలవరం మండలం కొత్త పట్టిసీమ పంచాయతీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.దాంతో కొత్తపట్టిసం గ్రామ పంచాయితీ ప్రజలకు నీటి కొరత ఏర్పడింది. నీరు కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన సర్పంచ్ మైగాపుల విజయదుర్గ బుధవారం వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేశారు. ఒక పక్క తుఫాను,మరోపక్క కరెంటు లేక నీరు కోసం ఇబ్బంది పడుతున్న సమయంలో సకాలంలో స్పందించి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసిన సర్పంచ్ మైగాపుల విజయదుర్గ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ సీజనల్ వ్యాధులు బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ మైగాపుల విజయదుర్గ ప్రజలకు సూచించారు.

# తిరుమలలో శ్రీమాన్ శరభయ్య యాదవ్ విగ్రహం

- ఏకగ్రీవంగా తీర్మానం చేసిన యాదవ సంఘాలు
- త్వరలోనే రాష్ట్ర స్థాయి సమావేశంలో విగ్రహ ప్రతిష్ట మహూర్తం, ఎజెండాను ప్రకటించాలని నిర్ణయం
- శరభయ్య యాదవ్ విగ్రహాన్ని తయారు చేయించిన రామచంద్రయాదవ్
- పంచలోహ విగ్రహం తయారీ పూర్తి
- రామచంద్రయాదవ్ ప్రతిపాదనకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన యాదవ సంఘ నాయకులు




ప్రజాభూమి ప్రతినిధి-తిరుమల

తిరుమల శ్రీవారి మొదటి దర్శనం లభించిన శ్రీమాన్ శరభయ్య యాదవ్ విగ్రహాన్ని తిరుమలలో ఏర్పాటు చేయాలని యాదవ సంఘాలు ఏకగ్రీవ తీర్మానం చేశాయి. తిరుపతిలో జరిగిన యాదవ సంఘాల సంయుక్తి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రామచంద్రయాదవ్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న శరభయ్య యాదవ్ విగ్రహం తిరుమలలో లేకపోవడం శోచనీయమన్నారు. తిరుమల శ్రీవారికి ఎన్నో రకాలుగా సేవించిన భక్తులకు తిరుమలలో చోటు లభించిందని, కానీ తొలి దర్శనం చేసుకున్న శరభయ్య యాదవ్ విగ్రహాన్ని ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదన్నారు. యాదవులకు పురాణాల్లోనే కాకుండా ఆధ్యాత్మిక విషయాల్లోనూ భాగస్వామ్యం ఉందన్నారు. శివుడికి చేసే రుద్రాభిషేకం సందర్భంగా స్తుతించే నమకం, చమకం లో యాదవుల ప్రస్తావన ఉందన్నారు. అలాగే తిరుమల క్షేత్రాన్ని ఎంతో మంది యాదవ రాజులు అభివృద్ధి చేశారన్నారు. అలాంటి యాదవులకు ఆ అవకాశం కల్పించిన శ్రీమాని శరభయ్య యాదవ్ తిరుమలలో ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వాన్ని, టిటిడిని డిమాండ్ చేసినంత మాత్రాన అది అంత త్వరగా నిర్ణయం వెలువడదన్నారు. ఇప్పటికే తాను తయారు చేయిస్తున్న పంచలోహ విగ్రహాన్ని ఆయన సమావేశంలో ప్రదర్శించారు. శరభయ్య చరిత్రపై అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా ఎంతో అద్భుతంగా, నియమ నిష్టలతో విగ్రహం తయారీ పూర్తయిందన్నారు. అదే విగ్రహాన్ని తిరుమలలోని గొల్ల మండపంలో ఏర్పాటు చేసేలా అందరూ ఏకతాటిపైకి రావాలన్నారు. ఇది కేవలం యాదవులకు చెందిన అంశం మాత్రమే కాదని, యావత్ తిరుమల శ్రీవారి భక్తులకు సంబంధించిన అంశమన్నారు. శరభయ్య యాదవ్ కు లభించిన దర్శనంతోనే తిరుమల శ్రీవారి దర్శనం ప్రారంభమైందన్నారు. తిరుమల శ్రీవారే శరభయ్య యాదవ్ కు వరం ఇచ్చారన్నారు. తన తొలి దర్శనం శరభయ్య వారసులకు లభిస్తుందని ఆయన వరం ఇచ్చారని, మరి దేవుడి నుంచే వరం పొందిన శరభయ్య యాదవ్ విగ్రహం తిరుమలలో లేకపోవడం బాధాకరం అన్నారు. ముందుగా విగ్రహం ఏర్పాటుకు ఓ ముహూర్తాన్ని నిర్ణయించి ఆ తరువాత ప్రభుత్వం, టిటిడికి తెలియజేయాలని రామచంద్రయాదవ్ ప్రతిపాదించారు. రామచంద్రయాదవ్ ప్రతిపాదనకు యాదవ నాయకులు, యాదవ సోదరులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. త్వరలోనే ఈ అంశంపై రాష్ట్రస్థాయిలో అన్ని సంఘాల పెద్దలు, నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి విగ్రహ ప్రతిష్ట తేదీని నిర్ణయించి, ఆ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న యాదవ పెద్దలు, లక్షలాది మంది యాదవులు, శ్రీవారి భక్తులతో తిరుపతి నుంచి విగ్రహాన్ని తీసుకెళ్లి తిరుమలలో ప్రతిష్టిస్తామని రామచంద్రయాదవ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘాల నాయకులు లాగా వెంగళరావు, అన్నా రామచంద్రయ్య, బుసగాని లక్ష్మయ్య యాదవ్, అశోక్ సామ్రాట్ యాదవ్, అశోక్ ఆనంద్ యాదవ్, దంపూరి భాస్కర్ యాదవ్, యాదవ యువత నాయకులు శీనూ యాదవ్, వెంకటాద్రి యాదవ్, శంకర్ యాదవ్, వాసు యాదవ్, గుణశేఖర్ యాదవ్, పాల రమేష్ యాదవ్, బొమ్మి కిషోర్ యాదవ్ వివిధ జిల్లాల నుంచి హాజరైన యాదవ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## భారతీయులందరికీ గోపాష్టమి శుభాకాంక్షలు

-బిజెపి మండల ప్రధాన కార్యదర్శి- లక్ష్మణ్



ప్రజాభూమి ప్రతినిధి-చిలుగుమిల్లి

గోపాష్టమి అనేది శ్రీకృష్ణుడిని, ఆవులను పూజించే పండుగ. దీపావళి తరువాత, కార్తీక మాసం శుక్లపక్ష అష్టమిని గోపాష్టమిగా జరుపుకుంటారనీ జీలుగుమిల్లి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎన్ లక్ష్మణ్ అన్నారు.ఇది కృష్ణుని తండ్రి నంద మహారాజు బృందావనంలోని గోవులను సంరక్షించే బాధ్యతను కృష్ణుడికి అప్పగించినప్పుడు నిర్వహించిన వేడుక అని ఆయన అన్నారు. శ్రీకృష్ణ పరమాత్ముడు తమ విద్యార్జనలో భాగంగా గోవుల సంరక్షణ కోసం సంకల్పం తీసుకున్న రోజు కూడా ఇదే అని అన్నారు.గోవు విశిష్టతను మన హిందూ సంప్రదాయంలో ఎంతో పవిత్రంగా భావిస్తారు. ఇది సర్వదేవతా స్వరూపంగా, కామధేనువుగా పరిగణించబడుతుంది. గోవు పాలు, మూత్రం, పేడ పవిత్రమైనవిగా భావిస్తారు. మరియు దీనిని ఆరాధించడం వల్ల శుభం కలుగుతుందని యావత్ ప్రజల నమ్మకం గా భావిస్తారని అన్నారు.పవిత్రత మరియు దేవతా స్వరూపం గోవు. హిందూ గ్రంధాల ప్రకారం, గోవు శరీరంలో ముప్పై మూడు కోట్ల మంది దేవతలు ఉంటారు. అందుకే దీనిని గోమాతగా పూజిస్తారు.గోరక్షకుడు, గోప బాలకుడు అయిన శ్రీకృష్ణుని అనుగ్రహం అందరికి కలగాలని కోరుకున్నారు.

## పత్తి పొలాల క్షేత్రస్థాయి పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి-కుకునూరు

తుఫాన్ ప్రభావం తో కురుస్తున్న వర్షాలకు కుక్కునూరు మండలంలో పలు గ్రామాల్లోని పత్తి పొలాలను మండల వ్యవసాయ అధికారి ఆర్ బాలాజీ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు మండలంలో ప్రత్తికాయ దశ నుండి ప్రత్తి తీసే దశ వరకు ఉన్నదని ఈ వర్షాలకు పత్తికాయలు తేమ పెరిగి కాయ కుళ్ళు ఏర్పడుతుందని తెలిపారు నివారణ చర్యలో భాగంగా కాపర్ ఆక్సిక్లోరైడ్ను మూడు గ్రాములు లేదా ప్లాన్తో మైసిన్ ను ఒక గ్రామం లేదా కార్బన్డిసిన్ రెండు గ్రాములను లీటర్ నీటికి కలుపుకొని వారానికి ఒకసారి రెండుసార్లు పంటకు పిచికారి చేసుకోవాలని తెలిపారు పత్తి కొనుగోలు కేంద్రం జంగారెడ్డిగూడెంలో ఏర్పాటు చేశామని కనీస మద్దతు ధరగా ప్రభుత్వం ఒక క్వింటాకు పత్తికి 8110 గా నిర్ణయించింది అని తెలిపారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క పత్తి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు కిసాన్ కపాస్ అనే యాప్ ను ఈ సంవత్సరం నూతనంగా తీసుకుని వచ్చారని దాన్లో ముందుగా రైతు తనంతట తానుగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చుని రిజిస్ట్రేషన్ చేసుకున్న తదుపరి స్లాట్ బుక్ చేసుకుని ఏ రోజు ఎప్పుడు పత్తి అమ్ముకోవాలో అనే ఆప్షన్ కూడా రైతుకు పూర్తిగా అందుబాటులోకి తీసుకువచ్చారని రైతులకు ఈ యాప్ పట్ల పూర్తి అవగాహన కల్పించారు ఏమైనా సమస్యలు ఉంటే సహాయం కొరకు దగ్గర్లోని రైతు సేవా కేంద్రంలో ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతులతో పాటు గ్రామ వ్యవసాయ సహాయకులు సుధారాణి భాగ్యలక్ష్మి కుమారి పాల్గొన్నారు.

## పంట చేతికందే దశలో తుఫాను గాలికి నేలమట్టం

### తీవ్ర నష్టంలో ముదినేపల్లి మండలం పెదపాలపర్రు రైతులు ప్రభుత్వ సహాయం కోరుతూ విజ్ఞప్తి


ప్రజా భూమి ప్రతినిధి-పెదపాలపర్రు (ముదినేపల్లి మండలం)



మొంథా తుఫాను ప్రభావంతో వీచిన బలమైన గాలులు, భారీ వర్షాలు ముదినేపల్లి మండలం పెదపాలపర్రు గ్రామంలో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటను నేలమట్టం చేశాయి. ముందుగా కోతకు వచ్చే రకాలను సాగు చేసిన రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. రైతులు చెబుతున్నట్లుగా, పంట కోత దశకు చేరి కొన్ని రోజుల్లో చేతికి అందబోతోంది. కానీ అకస్మాత్తుగా వీచిన గాలులు, వర్షాలతో పొలాలు నీటమునిగిపోయాయి. "మరికొన్ని రోజుల్లో కోత వేయ బోతున్నాం. కానీ ఒక్కసారిగా గాలి, వర్షం వచ్చి మొత్తం పంట నీటిపాలైంది. మా కష్టం, ఖర్చు అంతా వృథా అయిపోయింది" అని గ్రామానికి చెందిన పంచాయితీ వార్డు సభ్యుడు శ్రీనివాస్, రైతు వెంకటేశ్వరరావు వాపోయారు.లోతట్టు న ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నీరు నిలిచిపోయి ధాన్యం కుళ్లిపోయే ప్రమాదం నెలకొంది. నీరు త్వరగా దిగకపోతే మిగిలిన పంట కూడా నష్టపోతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది. సాగు కోసం అప్పులు తీసుకున్న చిన్న, కౌలు రైతులు ఇప్పుడు ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నారు. ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయి పర్యటనలు చేసి, నష్టాన్ని అంచనా వేసి, నష్టపరిహారం అందించాలని పెదపాలపర్రు రైతులు కోరుతున్నారు. పంట బీమా త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## మద్ది ఆంజనేయ స్వామి లక్ష పుష్పార్చన

ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం



జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెంలో ఉన్న మద్ది ఆంజనేయ స్వామి ఆలయంలో కార్తీకమాస మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి భక్తులు అధిక సంఖ్యలో మద్దిని దర్శించుకుంటున్నారని ఆలయ అర్చకులు తెలుపుతూ బుధవారం సందర్భంగా ఆలయంలో మద్ది ఆంజనేయ స్వామి లక్ష పుష్పార్చన నిర్వహించారు ఉదయం నుంచి పలువురు భక్తులు మద్ది ఆంజనేయ స్వామి దర్శించుకుని పూజలు చేశారు పలువురు హనుమాన్ దీక్షలు చేపట్టారు కార్తీక మాసం సందర్భంగా వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టారు ఈ సందర్భంగా పలువురు భక్తులు తమకు మధ్య ఆంజనేయస్వామిని కార్తీక సమయంలో దర్శించుకోవడం తమకు తగ్గిన భాగ్యమని అన్నారు

# తుఫాను బాధితులకు అండగా ఉంటాం- మంత్రి కందుల దుర్గేష్

**ఎర్రకాలువ ఉధృతిని స్వయంగా పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్**
**కంసాలిపాలెం- మాధవరం మధ్య శాశ్వత బ్రిడ్జి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ**
**తుఫాన్ ప్రభావం తగ్గేవరకు అధికారులంతా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచన**



నిడదవోలు ప్రజా భూమి ప్రతినిధి

తుఫాన్ బాధితులకు అండగా ఉంటామని, ఎర్రకాలువ ముంపు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి కందుల దుర్గేష్ రైతాంగానికి భరోసానిచ్చారు. బుధవారం నిడదవోలు నియోజకర్గంలోని ఎర్రకాలువ ఉధృతిని మంత్రి దుర్గేష్ స్వయంగా పరిశీలించారు.స్థానిక రైతాంగంతో మాట్లాడి ఎర్రకాలువ ప్రవాహం, పంట నష్టాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు, రైతాంగం అధైర్యపడవద్దని, కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఎర్రకాలువ ప్రవాహ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఎమ్మార్వో, సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం మొంథా తుఫాన్ ధాటికి దెబ్బతిన్న ఎర్రకాలువ సమీపంలోని వరి పంట పొలాలు, పండ్లు, కూరగాయల తోటల పరిశీలించారు. పంట నష్టం వివరాలు సేకరించాలని అధికారులకు వెల్లడించారు. ఈ సందర్భంగా నిడదవోలు మండలంలో 17,500 ఎకరాలకు గానూ 6000 ఎకరాల్లో పంట నష్టం చేకూరిందని అధికారులు మంత్రి దుర్గేష్ కు వివరాలు తెలుపగా సంబంధిత విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ సందర్భంగా తడిసిన ధాన్యాన్ని చేతబట్టుకొని పరిశీలించారు. ప్రజల విజ్ఞప్తి మేరకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి కంసాలిపాలెం- మాధవరం మధ్య శాశ్వత బ్రిడ్జి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎర్రకాలువ ప్రవాహ ఉధృతి తగ్గగానే కాలువ గట్ల పటిష్టతకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం నిడదవోలు రూరల్ మండలంలోని సింగవరం పునరావాస కేంద్రాన్ని సందర్శించి అక్కడ ప్రజలకు అందుతున్న సౌకర్యాలపై మంత్రి దుర్గేష్ ఆరా తీశారు. పునరావాస శిబిరంలో భోజన ఏర్పాట్లపై ప్రజలతో చర్చించారు. మొంథా తుఫాన్ ప్రభావం తగ్గాక ఇంటికి వెళ్లిపోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా సింగవరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రథమ



చికిత్సా కేంద్రాన్ని పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న మందులు, స్టాక్ వివరాలపై ఆరా తీశారు. మరో రెండు రోజుల పాటు ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. పరిస్థితి చక్కబడ్డ వెంటనే ఇళ్లకు పంపించాలని అధికారులకు సూచించారు. ఆర్వో ప్లాంట్లకు ఇబ్బంది లేకుండా జనరేటర్ సదుపాయం కల్పించాలన్నారు. ఈ సందర్భంగా మొంథా తుఫాన్ ధాటికి దెబ్బతిన్న ఇళ్లను, నేలకొరిగిన చెట్లను, స్తంభాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. దగ్గరుండి వాటిని తొలగించారు. తుఫాన్ ప్రభావం తగ్గేవరకు అధికారులంతా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

అనంతరం ఉండ్రాజవరం, కాల్దారిలో పంట పొలాలను,పెరవలి మండలంలోని ముక్కామల గ్రామంలో అరటి తోటలను స్వయంగా వెళ్లి మంత్రి దుర్గేష్ పరిశీలించారు. అక్కడి రైతాంగంతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. లంక గ్రామాల్లో అరటి తోటలు బాగా దెబ్బతిన్నాయని ఉద్యానరైతులు మంత్రి దుర్గేష్ దృష్టికి సమస్యను తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ జాగ్రత్తగా చేపట్టాలని అధికారులకు సూచించారు. రైతాంగాన్ని ఆదుకుంటామని భరోసానిచ్చారు.

నిడదవోలు నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లపై చెట్లు పడిపోవడం, స్తంభాలు నేలకొరగడం వంటి సమస్యలను తక్షణమే పరిష్కరించామని మంత్రి దుర్గేష్ అన్నారు. కాలువలు, చెరువులు గండిపడకుండా నిత్యం పర్యవేక్షించామన్నారు. ఎక్కడైనా విద్యుత్ కు అంతరాయం కలిగితే సంబంధిత అధికారులతో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా మొంథా తుఫాన్ ఆపత్కాలంలో అధికార యంత్రాంగం పనితీరును మంత్రి కందుల దుర్గేష్ ప్రశంసించారు. అధికార యంత్రాంగాన్ని సంసిద్ధులను చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ విలువైన సలహాలు, సూచనలు అందిస్తూ ప్రకృతి విపత్తులను, తుఫాన్ లను ఎదుర్కోవడంలో సమర్థుడిగా సీఎం చంద్రబాబునాయుడుకు గొప్ప పేరుందన్నారు. హుద్ హుద్ తుఫాన్ మాదిరి మొంథా తుఫాన్ నేపథ్యంలో సైతం మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికార యంత్రాంగంతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమాయత్తులను చేసిన విషయాన్ని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు.

---

# మొంథా తుఫాన్ పంట నష్టం వివరాలు 5 రోజుల్లో ఇవ్వండి

**24 గంటల్లోగా పునరావాస శిబిరాల్లో కుటుంబాలకు రేషన్**
**విద్యుత్ సరఫరా, రహదారుల పునరుద్ధరణే లక్ష్యం**
**మెరుగైన పారిశుధ్యంపై దృష్టి పెట్టండి**
**తాగునీరు కలుషితం కాకుండా చూడండి... నిర్లక్ష్యం వహిస్తే చర్యలు**
**తుఫాన్ మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు పరిహారం**
**తుఫాన్ అనంతర పరిస్థితులపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు**





ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

మొంథా తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఐదు రోజుల్లోగా పంట నష్టానికి సంబంధించిన పూర్తి నివేదిక ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. వ్యవసాయ శాఖ సిబ్బంది పంట నష్టం వివరాలను త్వరగా సేకరించేలా చూడాలని స్పష్టం చేశారు. అలాగే వ్యవసాయ శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి, వాటిని కాపాడేందుకు గల అవకాశాలపై రైతులకు తగు సూచనలు చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. బుధవారం ఉదయం మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ముఖ్యమంత్రి, పర్యటన అనంతరం సాయంత్రం సచివాలయంలోని ఆర్టీజీ కేంద్రంలో... తుఫాన్ వల్ల సంభవించిన నష్టంపైనా, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపైనా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు సేకరించన సమాచారం వరకు పరిశీలిస్తే... రాష్ట్రంలోని 304 మండలాల్లోని 1,825 గ్రామాల్లో 87 వేల హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లిందని, ఇందులో 59 వేల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో వరి పంటతో పాటు, ప్రత్తి, మొక్కజొన్న, మినుము వంటి పంటలు నీట మునిగినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 78,796 మంది రైతులు నష్టపోయారని తెలిపారు. అలాగే 42 పశువులు చనిపోయినట్టు చెప్పారు. అయితే ఇది ప్రాథమికంగా ఉన్న అంచనాలు మాత్రమేనని.. క్షేత్ర స్థాయిలో పరిస్థితులను చూస్తుంటే... తుఫాన్ ప్రభావం వల్ల జరిగిన నష్టం ఇంకా పెరిగేలా ఉందని అధికారులు వెల్లడించారు.

యధావిధిగా ఆర్టీసీ సర్వీసులు

సహాయక చర్యలు ఏ విధంగా కొనసాగుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి విద్యుత్ సరఫరా, రహదారుల పునరుద్ధరణ తక్షణం జరగాలని స్పష్టం చేశారు. బుధవారం రాత్రి కల్లా విద్యుత్ సరఫరా చేయాలని, గురువారం నాటికి రహదారుల గుంతలు మరమ్మతు పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏపీఎస్ ఆర్టీసీ సర్వీసులు యధావిధి కొనసాగించాలని సూచించారు. ఈ విషయాల్లో అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మరమ్మతులకు గురైన ఫీడర్లను పునరుద్ధరిస్తున్నామని, కూలిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామని అధికారులు వివరణ ఇచ్చారు. మరోవైపు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎక్కడా నీరు నిలిచిపోకుండా డ్రైనేజీలను పటిష్ట పరచాలన్నారు. పారిశుధ్య పనులు ముమ్మరం చేయాలని చెప్పారు. జలాశయాల సమర్ధ నీటి నిర్వహణకు జిల్లా కలెక్టర్లు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పునరావాస కేంద్రాల్లోని కుటుంబాలకు గురువారం నాటికి బియ్యం, నిత్యావసరాల పంపిణీ జరగాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా తాగు నీటి సరఫరాకు ఇబ్బంది రాకూడదని, తాగునీరు కలుషితం అయితే సహించేది లేదని, డయేరియా కేసులు నమోదు కాకుండా రూరల్ వాటర్ సప్లయ్ అధికారులు బాధ్యత వహించాలన్నారు.

ప్రకాశం జిల్లాలో మెరుగైన చర్యలు చేపట్టాలి

ఒంగోలు పట్టణంలో పలు కాలనీలు నీట మునగడంపై ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబుపై ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ జిల్లాలోనూ ఇటువంటి పరిస్థితి తలెత్తలేదని, భవిష్యత్‌లో పాలనా వైఫల్యం కనిపించకూడదని ముఖ్యమంత్రి చెప్పారు. తుఫాన్ రక్షణ చర్యలపై పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. ప్రతీ జిల్లాలోనూ తుఫాన్ల సమయంలో తలెత్తే పరిస్థితులను అధిగమించేలా ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. రోడ్లు, పునరావాస కేంద్రాలు, విద్యుత్-తాగునీటి సరఫరా వంటి విషయాల్లో ప్రభుత్వం తీసుకున్న చర్యలపై ప్రజాభిప్రాయం సేకరించి, లోపాలను సరిచేసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో ఇప్పటివరకు ముగ్గురు మృతి చెందారని అధికారులు వెల్లడించగా, మృతుల కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తుఫాన్ తీరం దాటడంతో రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. తుఫాన్ తీవ్ర స్థాయిలో లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారని, ప్రభుత్వం తీసుకున్న రక్షణ చర్యలపై ప్రజల నుంచి సానుకూల స్పందన, సంతృప్తి వ్యక్తమవుతోందని వెల్లడించారు.

మొత్తం 1.16 లక్షల మందికి పునరావాసం

రాష్ట్రంలో 1,209 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడంతో 1.16 లక్షల మందికి మొంథా తుఫాను సమయంలో ఆశ్రయం లభించింది. మొత్తం 249 మండలాలు, 1,434 గ్రామాలు, 48 మున్సిపాలిటీల్లో 18 లక్షల మందిపై తుఫాన్ ప్రభావం చూపింది. రాష్ట్రంలో 380 కి.మీ. పొడవున పంచాయతీరాజ్ రహదారులు, 14 బ్రిడ్జిలు, కల్వర్టులు దెబ్బతినగా రూ.4.86 కోట్ల నష్టం వాటిల్లింది. 2,294 కి.మీ. పొడవున ఆర్ అండ్ బీ రహదారులు దెబ్బతిని రూ.1,424 కోట్ల నష్టం సంభవించింది. రూరల్ వాటర్ సప్లయ్‌కు సంబంధించి రూ.36 కోట్లు, ఇరిగేషన్ పనుల్లో రూ.16.45 కోట్ల వరకు నష్టం జరిగింది. సురక్షిత ప్రాంతాలకు 3,175 మంది గర్భిణీలను తరలించారు. 2,130 మెడికల్ క్యాంపుల నిర్వహించారు. 297 రహదారులపై వరద నీరు పొంగి ప్రవహిస్తుండగా, వాటిని దారి మళ్లించేలా చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలో మొత్తం 380 చెట్లు రహదారులపై విరిగిపడగా, అన్నింటినీ తొలిగించారు. మంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, సీఎస్ విజయానంద్ సహా ఇతర ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.


---

# పుర అభివృద్ధికి అందరూ ఐక్యంగా పనిచేద్దాం


## మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ అభివృద్ధికి అందరూ ఐక్యంగా పనిచేద్దామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ కోరారు. బుధవారం తన ఛాంబర్ లో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర లతో కలిసి హిందూపురం పట్టణ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ విడుదల చేయించిన రూ.92.50 కోట్ల తో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందూపురం మున్సిపాలిటీకి రూ. 92.50 కోట్ల నిధులను ఎమ్మెల్యే బాలకృష్ణ విడుదల చేయించడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయ ఎమ్యూనిటీ కార్యదర్శులు ఆయా వార్డులలో ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రతివార్డు సందర్శించి ఆయా వార్డుల్లో ప్రజలకు అత్యవసరమైన రహదారులు, మురికి కాలువల ఏర్పాటుకు ప్రాధాన్య పరంగా ప్రతిపాదనలు తయారు చేసి నివేదికను అందించాలని ఆదేశించారు. గతంలో రూ. 66 కోట్లతో ఇప్పటికే తయారుచేసిన ప్రతిపాదనలు ఉన్నాయని, అయితే గత ఆరు సంవత్సరాలుగా పలు వార్డులలో ఇతరత్రా నిధులతో ఇప్పటికే రహదారులు పూర్తయి ఉంటే వాటిని మినహాయించి కొత్త వాటికి ప్రతిపాదనలు చేయాలని పేర్కొన్నారు. రూ.92.50 కోట్ల వేసిన ప్రతిపాదనలను ఎమ్యూనిటీ కార్యదర్శులు ప్రతి వార్డులలోకి వెళ్ళి రోడ్లు, కాలువలు, లైటింగ్ వంటివి ప్రతిపాదనలలో పరిశీలించి ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సచివాలయ ఎమ్యూనిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# కసాపురం దేవస్థానంలో.. కన్నుల పండువుగా రాజగోపుర కలశ ప్రతిష్ట



ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

గుంతకల్లు మండలం, కసాపురం గ్రామంలో వెలసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో బుధవారం రాజగోపుర కలశ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండువుగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి మేడిరాజు విజయరాజుతో కలిసి కలశాలను నెత్తిన పెట్టుకొని ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం జరిగిన ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కనీ విని ఎరుగని రీతిలో ప్రస్తుతం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం రూపురేఖలు మార్చేసే విధంగా కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయన్నారు. ఆలయ అభివృద్ధికి మన రాష్ట్రం ఉండే కాకుండా తెలంగాణ కర్ణాటక వంటి రాష్ట్రాల నుండి కూడా దాతలు ముందుకు ముందుకు వచ్చి విరాళాలు అందజేయడం అభినందనీయం అన్నారు. ఈ రాజగోపుర కలశ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయంలో ఉదయం 7:30 నిమిషాల నుండి ప్రాత కాల ఆరాధన, పరిషత్ విజ్ఞాపన, విశ్వ కేశ ఆరాధన, వాసుదేవ పుణ్య వాచన, రక్షాబంధనం, యాగశాల ప్రవేశం, గోపూజ, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట పారాయణ, శత్రువేద పారాయణం, మూలమంత్ర హోవనము, నరసింహ హోవనము, 18 శిఖర కళాశాలకు పంచాంగావ్యసపవనం అర్చన, పూర్ణాహుతి మంగళ శాసనం, తీర్థ ప్రసాద వితరణ వంటివి జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి మేడిరాజు విజయరాజు, ఏఈఓ ఓంకారం వెంకటేశ్వర్లు, ఆలయ అనువంశిక ధర్మకర్త సుగుణమ్మ, ఎమ్మెల్యే సోదరుడు గుంతకల్లు టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

---

# తిరుపతి రూరల్‌లో పర్యటించిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ..!

**- చిగురువాడ వద్ద స్వర్ణముఖిపై తాత్కాలిక వంతెన పరిశీలన**
**- కుంట్రపాకంలో వరదలతో నీట మునిగిన ఇళ్లు సందర్శన**



ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:

తిరుపతి రూరల్ మండలంలో మొంథా తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న ప్రాంతాలను చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. ముందుగా చిగురువాడ వద్దనున్న స్వర్ణముఖి నదిపై కూలిన వంతెనను ఆయన పరిశీలించారు. అనంతరం కుంట్రపాకం పంచాయతీలో పర్యటించిన ఆయన నీట మునిగిన గోపాల్ ఇంటిని పరిశీలించారు. కుంట్రపాకం సమీపంలోని చెరువు, పెద్ద కాలువ నీళ్లు ఆ ఇంటిని చుట్టేయడంతో అందులో నివాసముంటున్న వారు పాముల బెడదతో భయం భయంగా గడుపుతున్నారు. ఆ విషయం తెలుసుకున్న ఆయన స్థానిక సర్పంచ్ శుభ పద్మనాభరెడ్డి, మైనారిటీ నేత కరమల వల్లీలకు ఒక మోటారు సాయంతో ఆ నీటిని బయటకు పంపించేలా చూడాలని సూచించారు. అనంతరం గ్రామంలో పర్యటించిన ఆయన వర్షం తాకిడికి ఇంకా ఎవ్వరికైనా ఇబ్బందులు కలిగాయా..? అన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల క్రితం కూలిన వంతెనకు ప్రత్యామ్నాయంగా తాత్కాలిక వంతెన ఏర్పాటు చేయగా ఆ వంతెనపైనే వాహనాలు అన్నీ వెళుతుండటం, స్వర్ణముఖి నదిలో వరద ఉధృతి పెరుగుతుండటంతో శాశ్వత వంతెనలు నిర్మించాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే వంతెనలు అన్నీ బాగు చేస్తామని మాట ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని అధికారంలోకి వచ్చిన రెండేళ్లు గడుస్తున్నా ఇంకా ఎందుకు నిర్మాణ పనులు చేపట్టలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో శాశ్వత వంతెనల నిర్మాణం ఆలస్యమైందని గగ్గోలు పెట్టిన వారంతా అధికారంలోకి రాగానే ఆ వంతెనల నిర్మాణ పనులు ఎందుకు ప్రారంభించలేదో ప్రజలకు చెప్పాలన్నారు. ఈ పర్యటనలో రాష్ట్ర పార్టీ నాయకులు ఉపేంద్రరెడ్డి, జిల్లా బీసీసెల్ అధ్యక్షులు చిన్నియాదవ్, మండల వైస్ ఎంపీపీ విడుదల మాదవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మునీశ్వరరెడ్డి, చిగురువాడ పంచాయతీ పార్టీ అధ్యక్షులు ముచ్చేలి ధరణీకుమార్‌రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ముచ్చేలి కిరణ్‌కుమార్ రెడ్డి, తులసీరామిరెడ్డిలతో పాటు కుంట్రపాకం నుంచి సర్పంచ్ శుభ పద్మనాభరెడ్డి, కరమల వల్లీ, ఎంపీటీసీ రెడ్డెయ్య, రఫీ, మురళి, కళావతి, ఎం.లక్ష్మీ, ప్రసాద్‌రెడ్డి, కేశవరెడ్డి, రాజా ప్రభాకర్ రెడ్డి, భరత్, లక్ష్మయ్యలతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ధర్మవరంలో జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా ఘనంగా ఐక్యతా ర్యాలీ

**ధర్మవరం పట్టణంలో అక్టోబర్ 31న ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం**

ప్రజా భూమి, ధర్మవరం




భారతదేశపు ఉక్కుమనిషి, జాతి సమైక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని, ఈ నెల 31వ తేదీన దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా నిర్వహించబడనుంది. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ ఐక్యతా ర్యాలీలలో భాగంగా, సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో కూడా ఈ కార్యక్రమం వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణంలో జాతీయ ఐక్యతా ర్యాలీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు మంత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరుకానున్నారని అన్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారతదేశాన్ని ఏకం చేసిన మహానేత. ఆయన దేశ సమైక్యత, ఐక్యత, అఖండతకు అంకితమైన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం. ఆయన స్ఫూర్తితో నడవాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ధర్మవరం ప్రజలంతా ఈ ర్యాలీలో చురుకుగా పాల్గొని జాతీయ ఐక్యతకు తమ మద్దతు తెలియజేయాలి, అని తెలిపారు...దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన పటేల్ జయంతి సందర్భంగా జరగబోయే ఈ ఐక్యతా యాత్రలో మన యువతరం దేశభక్తి, ఐక్యతా భావాలను మరింతగా బలపరుచుకోవాలి. రాజకీయాలకు అతీతంగా నిర్వహించబడుతున్న ఈ జాతీయ ఐక్యతా కార్యక్రమంలో ధర్మవరం ప్రజలందరూ, విద్యార్థులు, వ్యాపారవేత్తలు, పుర ప్రముఖులు, సామాజిక సేవకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని హరీష్ బాబు పిలుపునిచ్చారు.

# వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించండి

**-జిల్లా అధికారిని కోరిన విద్యార్థి సంఘాల నాయకులు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



చిలమత్తూరు మండలం లోని ప్రభుత్వ బిసి వసతి గృహంలో ఎటువంటి అనుమతులు లేకుండా ట్రంకు పెట్టెలతో పాటు ఇతర సామాగ్రిని విక్రయించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం హిందూపురం పట్టణానికి వచ్చిన జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డిని స్థానిక సహాయ బీసీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో విద్యార్థి సంఘాల నాయకులు కలిసి ఈ విషయంతో పాటు సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలపై వినతిని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమస్యలకు నిలయంగా ప్రభుత్వ బీసీ వసతి గృహాలు ఉన్నాయన్నారు. హిందూపురం డివిజన్ వ్యాప్తంగా వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వివరించారు. కళాశాలకు అనుబంధంగా ఉన్న బాలికల వసతి గృహంలో విద్యార్థినిలకు తగినన్ని మరుగుదొడ్లు, స్నానపు గదులు లేవన్నారు. ఉపయోగించిన మరుగుదొడ్లను ఇతర విద్యార్థులు ఉపయోగించడం వల్ల విద్యార్థినీలు ఇన్ఫెక్షన్ కు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వసతి గృహ సంరక్షణ అధికారులు ప్రభుత్వ మెనూ ప్రకారంగా విద్యార్థులకు భోజనం అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వసతి గృహాలను పరిశీలన చేసి బాధ్యులపైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు బాబావలి, వై ఎస్ ఆర్ ఎస్ యు నాయకులు కదిరీష్, ఏఐఎస్ బి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ తీవ్రత తగ్గినా విద్యుత్, రవాణా ఇబ్బందులు -మంత్రి అచ్చెన్నాయుడు

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి**

మొంథా తుఫాన్ ముందుగా ఊహించినంత తీవ్రత కనబరచకపోయినా, విద్యుత్ సరఫరా మరియు రహదారి రవాణా వ్యవస్థలకు ఇబ్బందులు కలిగించిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, ఉద్యాన, మార్కెటింగ్, డైరి, రీడెవలప్మెంట్ మరియు మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి తుఫాన్ సహాయక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తుఫాన్ ఈదురుగాలుల ప్రభావంతో జిల్లావ్యాప్తంగా సుమారు 300 విద్యుత్ స్తంభాలు కూలిపోయాయని, వాటి పునరుద్ధరణ పనుల్లో 80 శాతం పూర్తి అయ్యిందని, మిగిలిన 20 శాతం పనులు రాబోయే రెండు గంటల్లో పూర్తి చేసి ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు. ఎంఈడీ పర్యవేక్షణలో యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు రేయింబవళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 54 సబ్‌స్టేషన్లు తుఫాన్ ప్రభావానికి లోనయ్యాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మొదటి ప్రాధాన్యతగా ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేయాలి అని సూచించారని, ఆ దిశగా వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రామచంద్రపురం, రాజమహేంద్రవరం, ముమ్మిడివరం వంటి ప్రాంతాల నుండి మానవ వనరులను తరలించి విద్యుత్ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లావ్యాప్తంగా 134 కిలోమీటర్ల మేర రహదారులపై కూలిన వృక్షాలను తొలగించి రాకపోకలను పూర్తిగా పునరుద్ధరించామని, నేటి నుండి ఆర్టీసీ బస్సులు నూటికి నూరు శాతం రాకపోకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం పునరావాస కేంద్రాలలో భోజన వసతి పొందిన వారందరికీ బుధవారం సాయంత్రం వరకు ఆశ్రయం కల్పించి, రాత్రి భోజనం అనంతరం స్వగృహాలకు పంపించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.3,000 ఆర్థిక సహాయాన్ని వెంటనే అందజేయాలని అధికారులు ఆదేశించారని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 400 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి 10,150 మందికి ఆశ్రయం కల్పించామని, వీరిలో ప్రతి కుటుంబానికి రూ.3,000 చొప్పున, ఒంటరి వ్యక్తులకు



రూ.1,000 చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. మత్స్యకారులు, చేనేత కార్మికులు తుఫాన్ ప్రభావంతో ఐదు రోజులుగా ఉపాధి కోల్పోయినందున వారికి 50 కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు. బియ్యం పంపిణీని రేషన్ డీలర్ల ద్వారా నేటి నుండే ప్రారంభించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి నిశాంతిని ఆదేశించినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా సుమారు 20 వేల ఎకరాల వరి పంట తుఫాన్ ప్రభావంతో నష్టపోయిందని, అలాగే ఉద్యాన పంటలైన అరటి తదితర పంటలు కూడా నష్టానికి గురైనట్లు తెలిపారు. ఈ నష్టాలను అంచనా వేసేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. పంటల నష్టాలను తగ్గించేందుకు విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల సహకారంతో చర్యలు తీసుకుంటామని, ఆర్థిక సహాయం పారదర్శకంగా అందజేయాలని సూచించారు. బియ్యం, ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములుగా చేసుకోవాలని ఆదేశించారు. మామిడికుదురు మండలంలో తుఫాన్ సమయంలో మరణించిన మహిళ కుటుంబానికి, పోస్ట్‌మార్టం అనంతరం ఐదు లక్షల రూపాయల పరిహారం స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ చేతుల మీదుగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుఫాన్ సహాయక చర్యల ప్రత్యేక అధికారి వి. విజయరామరాజు, జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, ఎంపీ జి. హరీష్ మాధుర్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎమ్మెల్యేలు అయితాపత్తులు ఆనందరావు, నిమ్మకాయల చిన్నరాజప్ప, అమలాపురం చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మెట్ల రమణబాబు (డిఆర్ఓ), కే. మాధవి తదితరులు పాల్గొన్నారు.

## బంగారయ్యపేట మల్లంపేట గ్రామాలలో పర్యటించి రైతులకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే

**ఏలేరు ఎడమ కాలువ ఉధృతంగా ప్రవహిస్తుందని ఎమ్మెల్యే కు ఫిర్యాదు చేసిన రైతులు..**

**శిధిలావస్థకు చేరుకున్న నిర్మాణాలను ఆధునీకరణ పనులు చేసి త్వరలో పూర్తి చేస్తా...**

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ**



ప్రజాభూమి రౌతులపూడి

ముంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రౌతులపూడి మండలంలోని గ్రామాలను ఎమ్మెల్యే సత్య ప్రభ సందర్శించారు. బంగారయ్యపేట, మల్లంపేట గ్రామాల సమీపంలో ప్రమాదకరంగా ప్రవహిస్తున్న ఏలేరు కాలువ పరిస్థితిని పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు ఏలేరు కాలువ ఉద్ధృతంగా ప్రవహించడంతో గండి పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సత్య ప్రభ గుర్తించి, తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తరువాత రౌతులపూడి మండలంలో సుమారు 3 వేల ఎకరాలకు సాగునీరు అందించే సత్రం కాలువ, బల్లకట్టు, బంగారుకట్టు ప్రాంతాలను ఎమ్మెల్యే పరిశీలించారు. శిథిలావస్థకు చేరుకున్న నిర్మాణాల ఆధునీకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యేసత్య ప్రభ తెలిపారు. అనంతరం ములగపూడి లో వర్షం, ఈదురుగాలుల కారణంగా కూలిపోయిన ఒక గృహాన్ని ఆమె పరిశీలించారు. బాధిత కుటుంబానికి బియ్యం, నిత్యావసర వస్తువులు, ఆర్థిక సహాయం అందజేసి, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే సత్య ప్రభ పర్యటన

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



తుఫాన్ వల్ల దెబ్బతిన్న ప్రతిపాడు మండలంలోని వివిధ గ్రామాల్లో పరిస్థితిని ఎమ్మెల్యే సత్య ప్రభ స్వయంగా బుధవారం పరిశీలించారు. ప్రతిపాడు మండలంలోని వొమ్మంగి, శరభవరం, గజ్జనపూడి, చింతలూరు, వెంకటనగరం, యు.జె.పురం గ్రామాల్లో పర్యటించి ప్రజల పరిస్థితిని ఆమె అడిగి తెలుసు కున్నారు. ఈదురుగాలులు, భారీ వర్షాల ప్రభావంతో పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఇండ్లు పడిపోయిన కుటుంబాలను పరామర్శించి బియ్యం, నిత్యావసర వస్తువులు, ఆర్థిక సహాయం అందజేశారు.నీట మునిగిన పొలాలను పరిశీలిస్తూ రైతులతో మాట్లాడి పంట నష్టాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రజలు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో త్రాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు ఎమ్మెల్యేకు వివరించారు. దీనిపై సత్య ప్రభ వెంటనే అధికారులను ఆదేశించి, విద్యుత్ మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని సూచించారు. విద్యుత్తు పునరుద్ధరణ వరకు గ్రామాల్లో త్రాగునీటి కోసం తాత్కాలికంగా జనరేటర్లు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. ప్రస్తుతం త్రాగునీరు అందించేందుకు వివిధ గ్రామాల్లో జనరేటర్ సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.తుఫాన్ ప్రభావం వల్ల ఎవరూ ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నష్టాలను అంచనా వేసి తగిన సహాయాన్ని అందిస్తాం, అని ఆమె తెలిపారు.పర్యటనలో మండల అధికారులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేతో ఉన్నారు.

## కిర్లంపూడి- రాజుపాలెం రోడ్డులో నేలకొరిగిన తాడి చెట్లను తొలగించిన పోలీసులు

**జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్**

ప్రజా భూమి కిర్లంపూడి



మొంథా తుఫాన్ ప్రభావం వల్ల వీచిన గాలులకు బుధవారం ఉదయం కిర్లంపూడి నుండి రాజుపాలెం వెళ్లే దారి మధ్యలో భారీ వృక్షాలు కుప్ప కూలింది.అదే సమయంలో జగపతినగరం నుండి ప్రతిపాడు వెళ్లే రహదారిలో విద్యుత్ వైర్లపై తాటి చెట్టు పడిపోయింది.దీంతో ఆయా మార్గాలలో భారీగా రాకపోకలు స్తంభించి పోయాయి. విషయం తెలుసుకున్న జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్,ట్రైనీ ఎస్సై ఎం రాజా,పలువురు సిబ్బంది స్వయంగా చెట్లను తొలగించే కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు.దీంతో ట్రాఫిక్ సమస్యకు మార్గం సుమగం అవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.మొంథా తుఫానుకు కూలిన భారీ వృక్షాలను తొలగించేందుకు పోలీసులు చూపించిన చొరవకు పలువురు ప్రజలు అభినందించారు.



## తుఫాన్ ప్రభావంతో ఏలేరు జలాశయాన్ని వరద నీటి ని పరిశీలించిన రాజ్యసభ ఎంపీ సానా సతీష్ ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

మొంథా తుఫాను ప్రభావంతో ఏలేరు జలాశయం లో వచ్చిన వరద నీరుని ప్రాజెక్టు పరిస్థితిని అప్పన్నపాలెం బ్రిడ్జిని రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు తో పాటు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్,ఏలేరు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబు,మాజీ జడ్పీ ప్రతిపక్ష నేత తోట నవీన్,సంబంధిత అధికారులతో కలిసిబుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన ఎంపీ సానా సతీష్ మీడియాతో మాట్లాడుతూ ఏలేరు జలాశయం దిగువన ఉన్న ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తామని అన్నారు.తుఫాన్ సందర్భంగా సహాయక చర్యలు చేపట్టి సమర్ధవంతంగా పని చేసిన అధికారులని,సిబ్బందిని ఎంపీ సానా సతీష్ అభినందించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్ళి ఏలేరు ఆధునీకరణ పరిష్కారం దిశగా పనిచేస్తామని అన్నారు.అలాగే అప్పన్నపాలెం బ్రిడ్జి కూలిపోవటం వల్ల అప్పనపాలెం,జగ్గంపేట,ఇర్రిపాక,మామిడాడ తదితర గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయని స్థానికులు తెలియజేయడంతో పంచాయతీ రాజ్ శాఖ రూ. 14 కోట్ల అంచనా వ్యయంతో వంతెన పునరుద్ధరణ ప్రతిపాదనలను సిద్ధం చేసిందని,ప్రభుత్వం నుండి త్వరితగతిన అనుమతులు రప్పించి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ,మండల పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు,నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య, సీనియర్ నాయకుడు పర్వత సురేష్, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి,కౌన్సిలర్లు బొద్దిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి,కోణాల వెంకటరమణ,ఎండగుడి నాగబాబు,కూటమి నాయకులు భూపాలపట్నం ప్రసాద్,అంబటి బుజ్జి,వెలుగుల నాని,చిక్కాల లక్ష్మణరావు,కరణం సుబ్రహ్మణ్యం, జిగటాపు సూరిబాబు నూకతాటి ఈశ్వరుడు,పలివెల శ్రీనివాస్,సూతి ప్రభాకర్,రుచి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఒమ్మంగి-శరభవరం రోడ్డు తాత్కాలికంగా బ్లాక్ చేసిన అధికారులు

**వాతావరణం అనుకూలిస్తే గురువారం యధావిధిగా రాకపోకలు**

**ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మి కాంతం**



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

మొంథా తుఫాను వల్ల కురుస్తున్న భారీ వర్షాలకు చేరుకున్న వరద నీటితో కొండ కాల్వ ఒమ్మంగి-శరభవరం రోడ్డు మధ్యలో అధికంగా నీరు పొంగి పొర్లి ప్రవహిస్తున్నందున బుధవారం తాత్కాలింగా బ్లాక్ చేసినట్లు ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మికాంతం,ఎమ్మార్వో సూర్యప్రభ,ఎంపీడీవో ఎంవిఆర్ కుమార్ బాబు, సంబంధిత అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ రోడ్డు మార్గం గుండా ప్రయాణించేవారు అత్యవసరమైనచో వేరే మార్గం ద్వారా వెళ్లాలని వారు సూచించారు.వాతావరణం అనుకూలించి వరద ఉధృతి తగ్గి రోడ్డుపై అధికంగా నీరు పారకపోతే గురువారం నుండి రాకపోకలు జరుపుకోవాలని ఈ సందర్భంగా ఎస్సై ఎస్ లక్ష్మికాంతం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## "మొంథా" తుఫాన్ వల్ల వ్యవసాయ నష్టం ప్రాథమిక అంచనా అగ్రికల్చర్ ఆఫీసర్ ఎన్ వివి సత్యనారాయణ



మామిడికుదురు,ప్రజాభూమి ప్రతినిధి.

మామిడికుదురు మండలం గెద్దాడ గ్రామంలో "మొంథా" తుఫాన్ కారణంగా నీట మునిగిన వరి చేలను మండల అగ్రికల్చర్ అధికారి ఎన్ వి వి సత్యనారాయణ బుధవారం పరిశీలించారు. రైతులు తుఫాన్ వల్ల తమ తమ పడిపోయిన పంటలను మండల ఏవో కు చూపించి తమకు న్యాయం చేయాలని కోరారు. . మామిడికుదురు మండలంలో సుమారు 1000 ఎకరాలు పంట నీట మునిగినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఈ పర్యటనలో అగ్రికల్చర్ అసిస్టెంట్ ఏ బాలాజీ,ఏఈఓ శివరామకృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

## కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మొంథా తుఫాన్ ప్రభావిత పంట పొలాల పరిశీలన

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి



ఆత్రేయపురం – మొంథా తుఫాన్ కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ఉదయం నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మధ్యాహ్నం నుండి ఆత్రేయపురం మండలం కట్టుంగ, నార్కెడిమిల్లి, వసంతవాడ, పులిదిండి, వద్దుపర్రు, వెలిచేరు గ్రామాలను కొత్తపేట ఆర్డీవో శ్రీకర్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా తుఫాన్ వల్ల జరిగిన పంట నష్టాన్ని స్వయంగా పరిశీలించి, రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందు చూపుతో ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నామని, అయితే పంట నష్టం మాత్రం విస్తారంగా జరిగిందని దీనికి ప్రభుత్వం ఇప్పటికే నష్ట పరిహారాన్ని ప్రకటించిందన్నారు. వరి పంటకు ఎకరాకు ?8,000/-, అరటి పంటకు ఎకరాకు ?14,000/- , కూరగాయల పంటలకు ఎకరాకు ?10,000/- ప్రభుత్వం ఈ నష్టపరిహారం త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, ఆత్రేయపురం మండల ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో బాధితులకు అండగా శృంగరాయుని పాలెం టిడిపి నాయకులు

ప్రజా భూమి కిర్లంపూడి



కిర్లంపూడి మండలం శృంగరాయుని పాలెం గ్రామంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆదేశాలతో గ్రామ సర్పంచ్ పట్టు చంటిబాబు,ఎంపీటీసీ గరగ గోవింద్,సీనియర్ తెలుగుదేశం నాయకుడు గోడె బాల,మాజీ సర్పంచ్ తిరుమల్ల సత్యానందం,ఉప సర్పంచ్ బొజ్జపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొంథా తుఫాను ప్రభావం తో వరద ముంపు పొంచి ఉండవచ్చునేమోనని సమాచారంతో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి రెండు రోజులు సుమారు 400 మందికి భోజన ఏర్పాట్లు బుధవారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాన్ తీవ్రత తగ్గుముఖం పట్టిన ఏలేరు జలాశయం నుండి వరద ముంపు గ్రామానికి పొంచి ఉందని,అధికారుల ఆదేశాలు పాటిస్తూ గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొజ్జపు నాగేశ్వరావు,గోడే బాసు,మాజీ ఎంపిటిసి అల్లుమల్ల వెంకటేశ్వర్లు,జనసేన నాయకులు,కిర్లంపూడి రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యదేవి,పంచాయతీ కార్యదర్శి కిడారి జ్యోతి మరియు రెవెన్యూ సిబ్బంది,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ

**వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరావు జలగణిత దంపతులు**





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం లోని యర్రవరం వివేకానంద సేవాసమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు, జలగణిత దంపతుల కుమార్తె శివ చక్రవేణి పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు భోజనం ప్యాకెట్లను బుధవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మైరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ తన కుమార్తె శివ చక్రవేణి పుట్టినరోజు సందర్భంగా కొంతమంది వృద్ధులకు భోజనం ప్యాకెట్లను పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని పదిమందికి అన్నదానం చేయడంలో ఉన్నంత సంతోషం మరిదేనిలోనే ఉండదని అన్నదానం చాలా పవిత్రమైనదని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల రాజు,సారా శ్రీను,శివ,బాబి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల అభివృద్ధికి కిష్టప్ప సేవల అభినందనీయం -బదిలీ టిపిఆర్ఓకు ఘన సన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో మహిళా సంఘాల అభివృద్ధికి టౌన్ ప్రాజెక్టు అధికారిగా కిష్టప్ప అందించిన సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. హిందూపురం మున్సిపల్ కార్యాలయం నందు మెప్మా విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ కిష్టప్ప పదోన్నతిలో భాగంగా గ్రేడ్1 టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ గా చిత్తూర్ కార్పొరేషన్ కి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కిష్టప్పకు సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందూపురం పురపాలక సంఘం మెప్మా విభాగంలో దాదాపుగా 3 సంవత్సరాల 6 నెలల టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ గా క్రిష్టప్ప విధులు నిర్వహించి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. అదేవిధంగా గ్రేడ్1 టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ గా చిత్తూర్ కార్పొరేషన్ కి వెళ్ళిన తర్వాత అక్కడ కూడా ఎటువంటి పక్షపాతం లేకుండా ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అనంతరం కిష్టప్ప ను పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిటీ మిషన్ మేనేజర్ గంగులయ్య, మున్సిపల్ ఉద్యోగులు రంగనాథ్, సీఓ లు తౌసిప్, నాగేంద్ర, వరలక్ష్మి, గంగరత్నమ్మ, సదానంద. నరసింహులు, ఇబ్రహీం, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కొత్త బ్రాడ్ గేజ్ రైల్వే మార్గంపై నిర్లక్ష్యం ఎందుకు?

- సిఎం చంద్రబాబుకు సూటి ప్రశ్న
- గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరు



ప్రజాభూమి, వేముల

రాయలసీమ సమగ్రాభివృద్ధికి తోడ్పడే కడప, రాయచోటి, మదనపల్లి, బెంగళూరు నూతన రైల్వే బ్రాడ్ గేజ్ మార్గంపై నిర్లక్ష్యం ఎందుకు? అని మాజీ రాజ్యసభ సభ్యుడు డా.ఎన్.తులసి రెడ్డి, సిఎం చంద్రబాబు ని సూటిగా ప్రశ్నించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెండింగ్ రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై సిఎం చంద్రబాబు సమీక్షించారన్నారు. నడికుడి, కాళహస్తి, గుంటూరు, గుంతకల్లు, రాయదుర్గం, తుంకూర్, గుణదల, ముస్తాబాద్ బైపాస్ తదితర రైల్వే ప్రాజెక్టులపై సమీక్షా చేశారని, వీటికి సంబంధించి రాష్ట్ర వాటా కింద నిధులకు ఇబ్బంది లేదన్నారన్నారు. అలాగే శ్రీకాళహస్తి రైల్వేలైన్ కీ రూ. 27 కోట్లు విడుదల చేయాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించిన విషయాన్ని తెలియజేశారు. అయితే కడప, రాయచోటి, మదనపల్లి, బెంగళూరు రైల్వే మార్గంపై సమీక్ష జరగకపోవడం శోచనీయం అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం 2008-09లో రూ. 3038 కోట్ల అంచనాతో 225 కి.మీ. పొడవుతో నూతన బ్రాడ్ గేజ్ రైల్వే మార్గాన్ని మంజూరు చేసిందన్నారు. దీనికి సంబంధించి 50 శాతం కేంద్రం, 50 శాతం రాష్ట్రం భరించేలా మంజూరు కావడం జరిగిందన్నారు. అప్పటి రైల్వే మంత్రి మునియప్ప నిర్మాణ పనులకీ శంకుస్థాపన చేశారన్నారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం నాలుగు దశల్లో పూర్తి కావాలని, మొదటి దశ కింద కడప-పెండ్లిమర్రి వరకు పూర్తైందని, రూ.351 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర వాటా కింద రూ.132.39 కోట్లు విడుదల చేశారన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర వాటా ఇవ్వని కారణంగా ఆ పనులు ఆగిపోయినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా ఆ పనులు ప్రారంభం కాకపోవడం శోచనీయం అన్నారు. ఈ ప్రాజెక్ట్ పై సిఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించి, రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ఎమ్మెల్సీ నాగబాబు జన్మదిన వేడుకలు

### జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమిప్రతినిధి,వేంపల్లె



ప్రజలకోసం ఆలోచించే నాయకుడు, విలువల కోసం నిలిచే వ్యక్తి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోదరుడు ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు జన్మదినం సందర్భంగా ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో పీఠాపురం సమన్వయకర్త డా. దాసరి రవిశంకర్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం స్థానిక పట్టణంలోని తన కార్యాల యంలో ఘనంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లా డుతూ ఎమ్మెల్సీ నాగబాబు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొంది, ప్రజలకు కార్యకర్తలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రవిశంకర్ ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో దశరథ, టి. నాగ మల్లికార్జున, నారాయణ, రామచంద్ర, మత్తయ్య తదిరులు పాల్గొన్నారు.

## కేవలం సంతకాలు కాదు..కోటి గుండెల నిరసన చప్పుడు

### ఊపందుకున్న కోటి సంతకాల సేకరణ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం



ప్రజాభూమి,వేముల

మండలంలో చింతల జూటూరు, కుప్పగుట్టపల్లి గ్రామాలలో వైకాపా నాయకుల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని బుధ వారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగావేల్పుల రామలింగారెడ్డి (రాము) నాగేళ్ల సాంబశివరెడ్డి, భయ పరెడ్డి, హేమాద్రి రెడ్డి లు హాజరై ప్రజలతో సంతకాలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం ప్రజల సంతకాలు కాదని, కోటి గుండెల నిరసన చప్పుడు అని,ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ చేపట్టిన ప్రజా ఉద్యమం ఊపందుకుంది అన్నారు. కోటి సంతకాల సేకరణ శరవేగంగా సాగుతోంది అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, స్వామి, లాయర్ నరసింహారెడ్డి, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ నాగబాబు జన్మదిన వేడుకలు

### - జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి

ప్రజాభూమి, వేంపల్లె



ప్రజల కోసం ఆలోచించే నాయ కుడు, విలువల కోసం నిలిచే వ్యక్తి ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు అని ఇడుపులపాయ జనసేన పార్టీ నాయ కులు పోతిరెడ్డి చలపతి కొని యాడారు. బుధవారం కొణిదెల నాగబాబు జన్మదినం సందర్భంగా చలపతి ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలో ఆయన అభిమానుల మధ్య కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. అనంతరం పెద్ద ఎత్తున అభిమానులు ఎమ్మెల్సీ నాగబాబు కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోతిరెడ్డి చలపతి మాట్లాడుతూ ఎమ్మెల్సీ నాగబాబు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవు లు పొంది, ప్రజలకు కార్యకర్తలకు ఆదర్శంగా నిలవాలని కోరా రు. జన సేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పోతిరెడ్డి చలపతి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్య నారాయణ, మారుతి, ఈశ్వరయ్య, శంకర్, రెడ్డయ్య, వంశీ, శ్రీరాములు తతదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

### - జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి - మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తే ప్రజలకు తీవ్రమైన నష్టాలు కలుగుతాయని జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, వైసీపీ మండల కన్వీ నర్ చంద్రఓబుల్ రెడ్డి లు పేర్కొన్నా రు. ఈ మేరకు వారు బుధవారం వైసీపీ మం డల నాయకులతో కలిసి స్థానిక క్రిస్టి యన్ కాలనీలో ప్రభుత్వ మెడికల్ కాలే జీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంత కాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే ఎటు వంటి నష్టాలు కలుగుతాయో ప్రజలకు వివరిస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. అనంతరం వారు మా ట్లాడుతూ మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ వల్ల పేద మరియు మధ్య తరగతి విద్యార్థులు వైద్య విద్యను పొందే అవకాశం కోల్పోతారని అన్నారు. ఆసుపత్రుల్లో చికిత్స ఖరీదుగా మారి సాధారణ ప్రజలకు వైద్యం అందదన్నారు. పల్లెల ప్రజలకు ఆరోగ్య సేవలు దూరమవుతాయని అన్నారు. అంతేకాక ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వ నియంత్రణ తగ్గిపోవడం వల్ల సమాజం మొత్తానికి నష్టం జరుగుతుందనీ, అందుకే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకుండా కాపాడుకోవడం బాధ్యత అని జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రామచంద్రారెడ్డి, మణిగోపాల్ రెడ్డి, మునీర్, రవిశంకర్ గౌడ్, నిస్సార్ భాష, కటిక చంద్ర, హబీబుల్లా, రాజా, నాగన్న, బాబయ్య, గణేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థిని

ప్రజాభూమి, హిందూపురం టౌన్

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలకు లేపాక్షి మండలం పులమితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని మేఘన ఎంపికయింది. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని ఎంజీఎం పాఠశాలలో విద్యార్థినిని ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ, క్విజ్ పోటీలలో విద్యార్థిని మేఘన ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్టుగా ఎంఈఓ లు గంగప్ప, ప్రసన్నలక్ష్మిలు తెలిపారు. అనంతరం విద్యార్థినిని అభినందించి రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. పోటీలకు జడ్జిలుగా రమణ, పెన్నోబులం, సుదర్శన్ రెడ్డిలు వ్యవహరించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు రంగనాయకులు, సుబ్బారావు, ఉపాధ్యాయులు అశ్వత్ నారాయణ, బాబా, అనిత తదితరులు పాల్గొని అభినందించారు.



## ప్రజా వైద్య వ్యవస్థను ప్రైవేట్ చేతుల్లోకి వెళ్ళనివ్వం

### వైఎస్సార్సీపీ కోటి సంతకాల కార్యక్రమం

ప్రజాభూమి, ముదిగుబ్బ



ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరించాలనే కూటమి కుట్రలకు చెక్ పెట్టేందుకు వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "కోటి సంతకాల సేకరణ" కార్యక్రమం బుధవారం ముదిగుబ్బ 9వ వార్డులోను నిర్వహించారు. ఈ కార్యక్రమం వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ధర్మవరం నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిసూచనలతో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు చెప్పారు. సీనియర్ నాయకుడు ఇందుకూరు నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు కదిరిసాని జయమ్మ, సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రరాయుడు, వైస్ ప్రెసిడెంట్ చవ్వ లోకేశ్వర్ రెడ్డి, ముదిగుబ్బ మండల యూత్ నాయకుడు గోగుల మనోహర్, మహిళా విభాగం నాయకురాలు లక్ష్మీదేవి, బీసీ సెల్ శ్రీనివాసులు, ఎల్ఐసీ రామాంజనేయులు, పాతూరు ఆనంద్, సోషల్ మీడియా వింగ్ గంగాధర్, భాష, పార్వతి, మస్తానమ్మ, సికిందర్, నల్లమ్మ తదితరులు పాల్గొన్నారు. ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని, ప్రజా వైద్య సేవలను ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లనివ్వమని వారు పేర్కొన్నారు.

## గండిపడిన అక్కల్ రెడ్డిపల్లి చెరువు పరిశీలన

### చెరువును అధికారుల కూటమి నాయకులతో కలిసి పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

### అనుకోకుండా చేరిన భారీ వరద నీరుతో తెగిన చెరువు కట్ట

### చెరువుకొచ్చే వరద నీరును ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మళ్ళించి చెరువు గండిని పూడ్చమని అధికారులను ఆదేశించిన విజయమ్మ



ప్రజాభూమి పోరుమామిళ్ల:



రాష్ట్రంలో మొంథా తుఫాన్ సృష్టించిన బీభత్సంతో వాగులు, వంకలు పొంగి పొరలి బీభత్సం సృష్టించాయి. బద్వేల్ నియోజకవర్గంలో మంగళవారం నాడు కురిసిన వర్షం దాటికి పోరుమామిళ్ల మండలంలోని అక్కల్ రెడ్డిపల్లి చెరువుకు భారీ వరద నీరు చేరడంతో చెరువు కట్టకు గండి పడింది. గండి పడిన చెరువు కట్టను బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులతో కలిసి బుధవారం నాడు పరిశీలించారు. అక్కడికి వచ్చిన స్థానికులతో మాట్లాడగా వారు అనుకోకుండా భారీ వరద నీరు చేరడంతో చెరువుకు గండి పడిందని గండిని పూడ్చి పంటలను కాపాడాలని రైతులు ఆమెను కోరారు. వెంటనే విజయమ్మ ఇరిగేషన్ అధికారులను, ఇతర అధికారులను ఆదేశించి వరద నీటికి ప్రత్యామ్నాయ కాలువలు ఏర్పాటు చేసి జెసిపి తో చెరువుకు పడిన గండిని పుడ్చాలని అధికారులను ఆదేశించారు. వెంటనే అధికారులు జెసిబి తో వరద నీటిని ప్రత్యామ్నాయ మార్గం ద్వారా మళ్లించి జెసిబి తో గండిని పుడ్చారు.

## మొంథ తుఫాన్ వలన నీట మునిగిన పంటలు

### పరిశీలించిన సిపిఐ బృందం

### మొంథ తుపాను వలన వర్రీ , అరటి, టమోటా, బొప్పాయి పంట నష్టపోయిన రైతులకు , నష్టపరిహారం అందించాలి



ప్రజాభూమి పోరుమామిళ్ల :తుఫాను వలన దెబ్బతిన్న, పంటలకు , ప్రతి ఎకరాకు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్, పంట పొలాలు తోడ లోతు నీళ్లలో మునిగిపోయిన వరి పంట పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలంలోని వర్రీ రైతులు పూర్తిగా, వర్షపు నీళ్లకు మునిగిపోయి మొలకెత్తడం, అర కొర్ర వర్రీ పంట కోసుకున్న రైతులు , మగ్గిపోవడం, కుళ్లిపోవడం, పంట కొనుగోలు చేసే వారు కరువైనారు. అలాగే రైతులకు పంట నమోదు సచివాలయం సిబ్బంది చేయకపోవడం, మాకు చదువు రాని వాళ్ళం ,తెలియక చేయకపోవడం జరిగినది , రైతులు లబోదిబోమని ఆవేదన చెందుతున్నారు వెంటనే రైతులు ఇబ్బందులను కూటమి ప్రభుత్వం గుర్తించి నష్టపోయిన ప్రతి ఎకరాకు నష్టపరిహారంగా నలభై వేల రూపాయలు అందించాలని వారు అన్నారు.అదేవిధంగా కాశి నాయన మండలం లోని, వడ్డమాను ,చిన్నాయ పల్లె,, గ్రామాలలో ఉల్లి రైతులు తీవ్ర ఇబ్బంది పడ్డారు,, అలాగే సావిశెట్టిపల్లె గ్రామంలో ఎస్సీ కాలనీలకు చెందిన 42 కుటుంబాలు ఇల్లు కూలిపోవడం జరిగింది వారికి పక్కా గృహాలు కట్టించాలని ,, అరటి రైతులు,ను, ఆదుకోవాలని,, కలసపాడు మండలంలో టమోటా ,వరి పంటలు, మొక్కజొన్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నడం,బి కోడూరు మండలంలో ఇల్లు కూలిపోవడం, పంటలు దెబ్బ తినడం జరిగింది వెంటనే అధికారులు అప్రమత్తమై నియోజకవర్గం లోని నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 40,000, దెబ్బతిన్న ఇండ్లు, యజమానులకు నష్టపరిహారం అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ ఏరియా సమితిగా అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కేశవ, సనమాల చెన్నయ్య, పిరయ్య,, రైతులు గాలి ప్రసాద్, బాలాజీ, శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య, హాసన్ వల్లీ తదితరులు పాల్గొన్నారు.





## చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఆర్పీఎస్ నాయకులు

భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై జరిగిన దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యం లో నవంబర్ 1న హైదరాబాద్ లో తలపెట్టిన నిరసన ర్యాలీని జయప్రదం చేయడానికి మాదిగలందరూ తరలి రావాలని రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రుద్రపోగు సురేష్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో తాలూకా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సతీష్ కుమార్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పైబడినప్పటికీ ఇప్పటికీ కుల వివక్షత, దళితులపై దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని, అందులో భాగంగానే భారత దేశంలోనే అత్యున్నత పదవిలో ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడి చేయడం హేయమైన చర్య అని ఖండించారు. దళిత ప్రధాన న్యాయమూర్తి పై దాడి జరిగితే సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తూ నవంబర్ 1న హైదరాబాద్ లో నిరసన ర్యాలీ తలపెట్టడం జరిగిందని తెలిపారు. భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని దేశ ప్రజలందరూ ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నియోజకవర్గంలోనే ప్రతి దళిత బిడ్డ నవంబర్ 1న హైదరాబాద్ కు తరలి రావాలని కోరారు. సమావేశంలో జిల్లా తాలూకా అధ్యక్షుడు పలక ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంజనేయులు, రామకృష్ణ, శ్రీరాములు, నరసింహులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలి

### -బీఎస్పీ నాయకుల డిమాండ్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని బిఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా బిఎస్పీ అధ్యక్షులు కొల్లకుంట నాగరాజు పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బి.ఎస్.పి. కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ, కొన్నేళ్లుగా హిందూపురం టిడిపికి కంచుకోటగా మారిందని, అయితే అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యింది విమర్శించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నప్పటికీ ఎమ్మెల్యేగా బాలకృష్ణ ఏమిచేస్తున్నారో అర్థం కాని పరిస్థితి దాపురించిందన్నారు. జిల్లా అధ్యక్షులు కొల్లకుంట నాగరాజు మాట్లాడుతూ, నందమూరి బాలకృష్ణ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటికీ కనీసం జిల్లా కేంద్రం సాధించుకోలేని అసమర్ధ ఎమ్మెల్యేగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. కూటమి ప్రభుత్వంలో నూతనంగా జిల్లాలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, అందులో హిందూపురం పేరు లేకపోవడం దురదృష్టకరమన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో హిందూపురం జిల్లా కేంద్రం కావాలని డిమాండ్ చేసి అప్పటి ప్రతిపక్షంలో ఉన్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఉన్న ఆయన హిందూపురం జిల్లా కేంద్రం సాధించడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడం అంతర్యం ఏమిటని ప్రశ్నించారు.

నియోజకవర్గ ప్రజల ఓట్లతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరి బాలకృష్ణ కనీసం జిల్లా కేంద్రం కూడా తీసుకు రాలేదంటే ఆయనకు హిందూపురం ప్రాంతం ప్రజల పట్ల ఎంత అభిమానం ఉందో చెప్పనక్కర్లేదన్నారు. ఓట్ల కోసం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఓ మాట అధికారంలో ఉన్నప్పుడు మరో మాట మాట్లాడే ఎమ్మెల్యే బాలకృష్ణకు అలవాటైపోయిందని పేర్కొన్నారు.అయితేహిందూపురం ప్రాంత ప్రజల గుణపాఠం చెప్పే సమయం అసన్నమైందని హెచ్చరించారు. సత్య సాయి జిల్లా పేరుతోనే హిందూపురం జిల్లా కేంద్రంగా ప్రకటించే వరకు బిఎస్పీ పోరాటం చేస్తుందని తెలిపారు. సమావేశంలో నియోజకవర్గం బిఎస్పీ అధ్యక్షులు రామాంజినప్ప, జి.లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి ఆదినారాయణప్ప, సుబ్బరాయప్ప, నాజిం, పెన్నయ్య గంగాధర్, నరసింహులు, క్రిష్టప్ప విజయబాబు, తిమ్మయ్య గంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ .. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పోరుమామిళ్ల పెద్ద చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్



ప్రజాభూమి పోరుమామిళ్ల :

రాష్ట్రంలో మొంథా తుఫాన్ సృష్టించిన భీభత్సవాలతో వాగులు వంకలు పొంగి పొరలి బీభత్సం సృష్టించాయి. ఈ సందర్భంగా కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ బుధవారం సాయంత్రం పోరుమామిళ్ల పెద్ద చెరువుని పరిశీలించారు. 1996లో పోరుమామిళ్ల చెరువు ఆయకట్టు తెగడంతో చాలా నష్టం వాటిందన్న విషయాన్ని ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పుడు కూడా అదే ప్రదేశంలో మళ్లీ చెరువు కట్ట కుంగడంపై రైతులు ప్రజలు భయాందోళన కు గురవుతున్నారన్నారు. వాటిని వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందన్నారు. తూములు క్లీన్ చేయడం, కంప ను తొలగించడం, దారులు ఏర్పాటు చేయడం త్వరగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను ప్రజలు కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి తూములు క్లీన్ చేయడానికి ఇరిగేషన్ అధికా రులు వెంటనే ఎస్టిమేషన్ ఇస్తే దానికి సరిపడా నిధులు మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే దమ్మనపల్లె గ్రామంలో దారి లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని అలాగే ఎస్సీ కాలనీలో నీటి ప్రభావంతో ఇబ్బందులు పడుతున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి మీ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డ్రామా పీడీ స్పెషల్ ఆఫీసర్ ఆదిశేషారెడ్డి, ఇరిగేషన్ ఈఈ, డిఈ, బద్వేల్ ఆర్టీవో చంద్రమౌళి, పోరుమామిళ్ల తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ఐ సుధాకర్ రెడ్డి, సంబంధిత అధికారులు నీటి సంఘం చైర్మన్ వెంకటయ్య గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.



## ప్రజా ఆగ్రహం ఉప్పొంగుతోంది!

### –వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై విస్తృతంగా కోటి సంతకాల సేకరణ

### సైదాపురం గ్రామంలో ప్రజల ఆవేదన వెల్లువ



### –"జగనన్న పాలనలో అందుబాటు లోకి వచ్చిన వైద్య విద్యను ఎందుకు ప్రైవేటు చేతుల్లోకి?"

ప్రజాభూమి తొండూరు:

కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజా వ్యతిరేకత ఉధృతమవుతోంది. ఈ నేపథ్యంలో వైకాపా కడప జిల్లా ఉపాధ్యక్షులు డి వి శశికాంత్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ మాజీ వేరు హౌ సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకిరెడ్డి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని సైదాపు రం గ్రామంలో బుధవారం "కోటి సంత కాల సేకరణ" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ, "జగనన్న పాలనలో ప్రతి సామాన్యుడికి అందుబాటు లోకి వచ్చిన వైద్య విద్యను ప్రస్తుత ప్రభుత్వం కక్షతో ప్రైవేటీకరించడం ప్రజాహితానికి విరుద్ధం" అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమాన్ని దెబ్బతీసే ఇలాంటి నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు నాగేశ్వర్ రెడ్డి,అమరేశ్వర్ రెడ్డి,మండలం లోని సీనియర్ నాయకులు,యువనాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

